పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక
www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR)
మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 162 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) ఆదివారం 13-9-2026 పేజీలు 12 వేల 5/-

# ప్రపంచ పాలన మారాలి!

## భద్రతామండలి, డబ్ల్యూటీవో, ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకులను పునర్వ్యవస్థీకరించాలి




- అభివృద్ధి చెందుతున్న దేశాలకు మరింత ప్రాతినిధ్యం కావాలి
- ఏకపక్ష సుంకాలు, ఆంక్షలు అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధం
- అవి ప్రపంచ వాణిజ్యానికి విఘాతం
- 'బ్రిక్స్ పేమెంట్ టాస్క్‌ఫోర్స్' పని వేగవంతం
- స్థానిక కరెన్సీలలో పరస్పర చెల్లింపులు
- బ్రిక్స్ ఎన్‌డీబీ బ్యాంకు మరింత బలోపేతం
- పశ్చిమాసియాలో పరిస్థితి ఆందోళనకరం
- బలప్రయోగంతో కాదు.. దౌత్యంతో పరిష్కారం
- పహల్గాం ఉగ్రదాడికి ఖండన..ఉగ్రవాదాన్ని సహించొద్దు
- 45 పేజీల్లో 140 అంశాలతో బ్రిక్స్ 'న్యూఢిల్లీ డిక్లరేషన్'

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12: మీడియా టుడే**
ప్రపంచ పాలన మారాలని బ్రిక్స్ దేశాలు పిలుపునిచ్చాయి. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి, ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్, డబ్ల్యూటీవో సహా అంతర్జాతీయ సంస్థలను పునర్వ్యవస్థీకరించి.. అభివృద్ధి చెందుతున్న దేశాలకు మరింత ప్రాతినిధ్యం కల్పించాలని కోరాయి. అదే సమయంలో ఏకపక్ష సుంకాలు, ఆర్థిక ఆంక్షలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. ప్రపంచ వాణిజ్యానికి విఘాతం కలిగించే ఆంక్షలను తొలగించాలని డిమాండ్ చేశాయి. అంతేగాకుండా డాలర్‌పై ఆధారపడటాన్ని తగ్గించుకునే దిశగా అడుగులు వేయాలని నిర్ణయానికి వచ్చాయి. బ్రిక్స్ దేశాల మధ్య చెల్లింపులన్నీ స్థానిక కరెన్సీల్లో జరిగేలా చూడాలని తీర్మానించాయి. ఈ మేరకు బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో 'న్యూఢిల్లీ డిక్లరేషన్'కు ఆమోదం తెలిపాయి. రష్యా, చైనా అధ్యక్షులు పుతిన్, జిన్‌పింగ్, ఇతర దేశాల నేతల సమక్షంలో ప్రధాని మోదీ ఈ డిక్లరేషన్‌పై ప్రకటన చేశారు. డిక్లరేషన్‌లో సుంకాలు, ఆంక్షలు, అంతర్జాతీయ సంస్థలపై పెత్తనం అంశంలో అమెరికా తీరునే తప్పుబట్టినా.. ఎక్కడ అమెరికా పేరును ప్రస్తావించలేదు. ఢిల్లీలోని భారత మండపంలో "న్యాయమైన పోటీ దిశగా సహకారాన్ని బలోపేతం చేయడం, పునరుత్పాదక ఇంధన మార్కెట్లలోనూ సహకారం" నేపథ్యంతో 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు నిర్వహిస్తున్నారు. ఏకపక్ష వాణిజ్య విధానాలపై నిరసన, బహుళధ్రువ ప్రపంచాన్ని బలోపేతం చేయడం, పరస్పర సహకారం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. . అనంతరం మొత్తం 45 పేజీల్లో 140 అంశాలతో కూడిన 'న్యూఢిల్లీ డిక్లరేషన్-2026'ను బ్రిక్స్ దేశాలు ఏకగ్రీవంగా ఆమోదించాయి. ఇరాన్, సౌదీ అరేబియా, యూఏఈ మధ్య పలు అంశాల్లో పేచీలు తలెత్తినా.. సుదీర్ఘ చర్చలు, భారత్ జోక్యంతో అన్ని దేశాలూ ఏకగ్రీవంగా ఆమోదించేందుకు అంగీకరించాయని అధికార వర్గాలు వెల్లడించాయి

**ప్రపంచ పాలన వ్యవస్థల్లో మార్పులు..**
ఇప్పుడున్న అంతర్జాతీయ సంస్థలు ప్రస్తుత ప్రపంచ ఆర్థిక, జనాభా వాస్తవాలకు అనుగుణంగా లేవని.. ప్రపంచ పాలన వ్యవస్థలో మార్పులు అవసరమని బ్రిక్స్ దేశాలు స్పష్టం చేశాయి. ఐక్యరాజ్యసమితి, భద్రతా మండలి సహా అంతర్జాతీయ సంస్థల్లో అభివృద్ధి చెందుతున్న దేశాలకు మరింత ప్రాతినిధ్యం కల్పించాలని పేర్కొన్నాయి. భద్రతా మండలిలో సంస్కరణలు అవసరమని.. భారత్, బ్రెజిల్ సహా కీలక దేశాలకు మరింత ప్రాతినిధ్యం అవసరమని తెలిపాయి. డబ్ల్యూటీవో, ప్రపంచ బ్యాంకు, ఐఎంఎ?ఫలను పునర్వ్యవస్థీకరించాలని.. అభివృద్ధి చెందుతున్న దేశాలకు మరింత ప్రాతినిధ్యం కల్పించాలని కోరాయి. సభ్య దేశాల మధ్య పరస్పర గౌరవం, సమానత్వం, ఐక్యత, ఏకాభిప్రాయం వంటి సూత్రాలపై నిబద్ధతతో ఉంటామని బ్రిక్స్ డిక్లరేషన్ పేర్కొంది. బ్రిక్స్ ఆధ్వర్యంలోని 'న్యూ డెవల్‌పమెంట్ బ్యాంకు (ఎన్‌డీబీ)' మరింత బలోపేతం చేయాలని సభ్య దేశాలు తీర్మానించాయి. కృత్రిమ మేధ, డిజిటల్ టెక్నాలజీలు, ఔషధాలు, ఆరోగ్య సాంకేతికతలు, ఆహార భద్రత అంశాల్లో మరింతగా సహకరించుకోవాలని.. బ్రిక్స్ దేశాల మధ్య ఈ అంశాల్లో అంతరాలను తగ్గించుకునే దిశగా చర్యలు చేపట్టాలని నిర్ణయించాయి. దేశాల మధ్య ఘర్షణలను నివారిం చాలని.. సైన్యంతో, బలప్రయోగంతో కాకుండా దౌత్యం, సంప్రదింపుల ద్వారా పరిష్కారాలను అన్వేషించాలని బ్రిక్స్ దేశాలు స్పష్టం చేశాయి. గాజాలో కాల్పుల విరమణకు అన్నిప క్షాలు కట్టుబడి ఉండాలని, ఎలాంటి ఆటంకాలు లేకుండా మానవతా సాయం అందేలా చూడాలని కోరాయి. 1967లో గుర్తించిన సరిహద్దుల మేరకు స్వతంత్ర పాలస్తీనాతో కూడిన రెండు దేశాల విధానానికి మద్దతును మరోసారి పునరుద్ఘాటించాయి.

# 22ఏలో దొరల దోపిడీ

**గంటల్లో జాబితా నుంచి తీసి పెట్టారు..**
**ధరణిలో సీక్రెట్ లాక్స్.. అర్ధరాత్రి రిజిస్ట్రేషన్లు**
**దొరవారి ధరణికి బలైన వందలాదిమంది**
**ఎన్నికల ఖర్చు కోసం మెదక్ జిల్లాలో 372 ఎకరాలు ఆంధ్రా బడా కంపెనీకి కట్టబెట్టారు**
**మాకు వారసత్వంగా వచ్చిన సమస్యల్లో ఇదొకటి**
**జాబితాలో మేం కొత్తగా ఎకరా కూడా చేర్చలేదు**
**47,440 ఎకరాలను పరిష్కరించి తగ్గించాం**
**రూపాయి జీతంతో చేస్తున్న నేను రాజీనామా చేయాలా!?**
**21 కోట్లు తీసుకుని అసెంబ్లీకి రాని కేసీఆర్ రాజీనామా చేయాలా?: పొంగులేటి**



**హైదరాబాద్, సెప్టెంబరు 12: మీడియా టుడే**
సిద్దిపేట జిల్లా కొండపాక మండలం వెలికట్ట గ్రామ సర్వే నెం.271లోని 4-32 ఎకరాల అసైన్డ్ భూమిని హరీశ్ రావు పరపతిని ఉపయోగించుకుని ఆయన మామ 1.8.2023న 22ఎ నుంచి తొలగించి పట్టా భూమిగా మార్పు చేసుకున్నారు. మెదక్ జిల్లా శివంపేట మండలం సికింద్లాపూర్‌లో 569-05 ఎకరాల ఇనాం భూ కుంభకోణం చేశారు. 2023 ఎన్నికలకు ముందు అక్టోబరు 5న 372 ఎకరాలను ఆంధ్ర బడా కంపెనీకి కట్టబెట్టారు. వాళ్లిచ్చిన డబ్బును ఎన్నికల్లో ఖర్చు పెట్టారు. మా ప్రభుత్వం వచ్చాక ఆ అక్రమ ఉత్తర్వులను రద్దు చేశాం.... గత ప్రభుత్వ హయాంలో కొల్లగొట్టిన భూముల వివరాల్లో కొన్ని సభ ముందు ఉంచుతున్నానంటూ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించిన వివరాలివి! ధరణితో నాటి దొరలు భూములను దోచేశారని, 22ఏ నిషేధిత జాబితాను ఇష్టారాజ్యంగా వాడుకున్నారని, ఇప్పుడు భూ భారతిపై నిందలు వేస్తున్నారని మండిపడ్డారు. గంటల వ్యవధిలో అనేక భూములను ఆ జాబితా నుంచి తీసేసి.. రిజిస్ట్రేషన్లు అయ్యాక తిరిగి ఆ జాబితాలో పెట్టేశారని తెలిపారు. 22ఏపై శాసనసభలో జరిగిన స్వల్పకాల చర్చకు శనివారం అసెంబ్లీలో ఆయన సమాధానం ఇచ్చారు. ప్రతిపక్ష నేతలు హరీశ్ రావు, ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు గతంలో చేసిన వ్యాఖ్యలు, ఆరోపణలను వీడియో క్లిప్పింగ్ ద్వారా చూపిస్తూ సమాధానం ఇచ్చారు. 2023 ఎన్నికల నోటిఫికేషన్‌కు రెండు రోజుల ముందు, నోటిఫికేషన్ వచ్చిన తర్వాత కూడా అనేక భూ ఆక్రమణలకు పాల్పడ్డారని వెల్లడించారు.

# సురేఖకు అధిష్ఠానం పిలుపు!

**క్యాబినెట్ హోదాతో కూడిన పదవి ఇచ్చే అవకాశం**
**ఇటీవలే మీనాక్షి నటరాజన్‌తో సురేఖ చర్చలు**



**హనుమకొండ, సెప్టెంబరు 12**
మాజీ మంత్రి కొండా సురేఖకు కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి పిలుపు వచ్చింది. ఇటీవలే మంత్రిపదవి నుంచి బర్తరఫ్ అయిన సురేఖకు క్యాబినెట్ స్థాయి పదవి ఇచ్చే ఆలోచనలో అధిష్ఠానం ఉన్నట్టు సమాచారం. ఇటీవల కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌తో కొండా సురేఖ మాట్లాడారని, బర్తరఫ్ తర్వాతి పరిణామాలపై వారు చర్చించారని తెలిసింది. అసెంబ్లీ సమావేశాలకు వెళ్లాలని, పార్టీలో క్రియాశీలకంగా ఉండాలని సురేఖకు మీనాక్షి సూచించారని సమాచారం.

# పొంగులేటివన్నీ అబద్ధాలే

**వచ్చే 30 ఏళ్ల అవసరాల కోసమే క్యూర్**
**వీల్‌చైర్ హ్యాండ్‌బాల్ సారథిగా కోటేశ్వర్**
**బీఆర్ఎస్ నేత హరీశ్**



**హైదరాబాద్, సెప్టెంబరు 12: మీడియా టుడే**
"రాష్ట్రంలో 22-ఏ నిషేధిత భూముల జాబితాలోని బాధితులకు ఎలాంటి ఉపశమనం కలగలేదు. అసెంబ్లీ సాక్షిగా ఆ జాబితా నుంచి తమ పేర్లను తొలగిస్తారని ఆశించిన బాధితులకు నిరాశే మిగిలింది. ఉద్దేశపూర్వకంగానే శాసనసభ నుంచి మమ్మల్ని సస్పెండ్ చేశారు. 22 ఏ భూములపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అబద్ధాల ప్రవాహాన్ని పారించారు" అని మాజీ మంత్రి టి.హరీశ్ రావు మండిపడ్డారు. శనివారం తెలంగాణ భవన్‌లో 22ఏ పై విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్ని ఎకరాలు నిషేధిత జాబితాలో పెట్టారో చెప్పాలని డిమాండ్ చేశారు. మొత్తానికి తప్పు జరిగిందని మంత్రి ఒప్పుకున్నారని, సమస్యను ఎప్పటిలోగా పరిష్కరిస్తారో ఎందుకు చెప్పడం లేదని నిలదీశారు.ఎంత బుకాయించినా చేసిన తప్పు నుంచి తప్పించుకోలేరని మంత్రి పొంగులేటిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ హయాంలోనే నిషేధిత జాబితాలో భూములను పెట్టారని చెబుతున్న మంత్రి.. ఈ అంశంపై ఎందుకు క్షమాపణలు చెప్పారని, అధికారుల మీద నెట్టే ప్రయత్నం ఎందుకు చేశారని నిలదీశారు. బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యే చీర లాగారని, ఈ ఘటనపై క్షమాపణ చెప్పాలని, ఈ అంశంపై సభలో మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని కోరితే.. బీఆర్ఎస్ సభ్యులను సస్పెండ్ చేశారని ఆరోపించారు."మా మామ.. ఓ భూమిని కబ్జా చేశారని ఆరోపించారు. మా మామ రిటైర్డ్ బ్యాంకు అధికారి. 1995లో అప్పటి ప్రభుత్వం మాజీ సైనికుడు సత్యనారాయణకు భూమిని కేటాయించింది. ఆ తర్వాత ఆ భూమికి 2010లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్‌వోసీ ఇచ్చింది. దాని ఆధారంగా మా మామ చెక్ ఇచ్చి ఆ భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ భూమి విలువ 15 కోట్లు అంటున్నారు. 50 లక్షలు ఇస్తే ఆ భూమికి రిజిస్ట్రేషన్ చేసిస్తాం" అని హరీశ్ చెప్పారు.

**పొంగులేటివి అహంకారపు మాటలు: పల్లా**
మంత్రి పొంగులేటి చాలా అహంకారంతో మాట్లాడారని, కేసీఆర్, హరీశ్ రావు మీద ఆయన మాట్లాడటం అహంకారానికి పరాకాష్ట అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. హరీశ్ రావును జనగామ తీసుకువెళ్లి ఆయన (పొంగులేటి) అక్రమాలు బయట పెట్టామని, దానివల్లే తన మీద కోపం పెంచుకున్నారని ఆరోపించారు. "వట్టినాగులపల్లిలో నేను కొనుగోలు చేసింది ఎకరం 10 గుంటలే. అక్కడ నా పేరు మీద 29 ఎకరాల భూమి ఉందని.. అది భూదాన్ భూమి అని ప్రచారం చేస్తున్నారు. ఆ భూమి నాది అని రుజువు చెయ్యాలి" అని సవాల్ విసిరారు. ఆ మొత్తం భూమి తనదేనని నిరూపిస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానన్నారు. లేదం మంత్రి పొంగులేటి రాజీనామా చేస్తారా అని ప్రశ్నించారు.

# 'సంజీవని' గేమ్‌చేంజర్

## జనవరి 1 నుంచి డిజిటల్ హెల్త్ రికార్డులు

**వైద్యారోగ్య రంగంలో సాంకేతికత వినియోగం**
**ప్రజలకు మెరుగైన వైద్యసేవలే ప్రభుత్వ లక్ష్యం**
**ఫార్మా రంగానికి చిరునామాగా రాష్ట్రం**
**మెడ్‌టెక్‌లో వైద్య పరికరాల ఉత్పత్తికి ప్రోత్సాహం**
**డబుల్ ఇంజిన్ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యం**
**ప్రజల భాగస్వామ్యంతో నం.1గా ఏపీ: చంద్రబాబు**
**ఏపీ సురక్షితమైన చేతుల్లో ఉంది: నడ్డా**
**బయోవ్యాలీకి కమిటీని పంపిస్తామని హామీ**
**249 కోట్లతో 10 క్రిటికల్ కేర్ బ్లాక్‌లు, 12 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబ్‌లు ప్రారంభం**



**అమరావతి, సెప్టెంబరు 12: మీడియా టుడే**
రాష్ట్ర వైద్యరంగంలో సంజీవని పథకం గేమ్‌చేంజర్‌గా మారనుందని సీఎం చంద్రబాబు అన్నారు. వచ్చే జనవరి 1 నుంచి ప్రజల ఆరోగ్య రికార్డులను డిజిటలైజ్ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.249 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన 10 క్రిటికల్ కేర్ బ్లాక్‌లు, 12 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబ్‌లను కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డాతో కలిసి శనివారం ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. తొలుత విజయవాడ పాత ప్రభుత్వాస్పత్రిలో క్రిటికల్ కేర్ బ్లాక్, ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబొరేటరీలను వారిద్దరూ సందర్శించి, ప్రారంభించారు. అనంతరం విజయవాడలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళా వేదికలో ఏర్పాటు చేసిన సభా వేదిక వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ఫార్మా రంగానికి ఏపీ చిరునామాగా ఉందని, మెడ్‌టెక్ పార్క్ ద్వారా వైద్య పరికరాల ఉత్పత్తిని ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. వైద్యారోగ్య రంగంలో సాంకేతికతను విస్తృతంగా వినియోగించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం గత 12ఏళ్లలో వైద్యరంగంలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందని అన్నారు. దేశంలో మెడికల్ సీట్లను 51వేల నుంచి రెండింతలకు పైగా పెంచిందని తెలిపారు.

ప్రపంచానికి కొవిడ్ వ్యాక్సిన్ అందించిన ఘనత భారతదేశానికి, ప్రధాని మోదీకి దక్కుతుందని పేర్కొన్నారు. మంగళగిరి ఎయిమ్స్‌ను అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నారని, జన ఔషధ కేంద్రాల ద్వారా పేదలకు మందులు అందుతున్నాయని చెప్పారు. అభా కార్డుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. వంటశాలను ఫార్మసీగా, ఆహారాన్నే ఔషధంగా భావించాలని, ఆ దిశగా ఆరోగ్య పద్ధతులను మార్చుకోవాలని సూచించారు. ధ్యానం, ప్రాణాయామం, యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని చెప్పారు. సంప్రదాయ పద్ధతులను పాటిస్తూనే సాంకేతికతను అందిపుచ్చుకుంటే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చనని పేర్కొన్నారు. కేంద్ర సహకారం, రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం, ప్రజల భాగస్వామ్యంతో ఏపీని దేశంలోనే నం.1 స్థానంలో నిలుపుతామని చంద్రబాబు స్పష్టం చేశారు.

# రేవంత్ పాపాల చిట్టా బయటపెడతా

**కమీషన్లు ఎందుకంటూ సీఎం ఏకపాత్రాభినయం**
**అధికారం ఉంటేనే బీఆర్ఎస్ నేతలు సభకు వస్తారా?**
**ప్రజలెందుకు ఓటేశారో ఆత్మపరిశీలన చేసుకోవాలి: కవిత**

**హైదరాబాద్, సెప్టెంబరు 12 మీడియా టుడే**
అధికారంలోకి రాక ముందు ఆర్టీఐని ఉపయోగించి, రియల్టర్లను బెదిరించిన రేవంత్‌రెడ్డి... సీఎం అయ్యాక తన కుటుంబ సభ్యులు, మంత్రివర్గ సహచరులతో కలిసి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. మూసీ సుందరీకరణ నుంచి ఇసుక విక్రయాల వరకు ప్రతి అంశంలో అవినీతికి పాల్పడుతున్నారని విమర్శించారు. ఈనెల 20న కొడంగల్‌లో నిర్వహించనున్న పాంచజన్య సంకల్ప సభ ద్వారా రేవంత్ పాపాల చిట్టాను బయట పెడతానన్నారు. ఈ మేరకు శనివా రం ఆమె ఓ వీడియో సందేశాన్ని విడుదల చేశారు. 22 ఏ జాబితాను పొంగులేటికి,



ఇరిగేషన్ ప్రాజెక్టులను ఉత్తమ్‌కు, ఇసుకను సీతక్కకు రాసిచ్చి, వారి ద్వారా సీఎం కమీషన్లు పొందుతున్నారని ఆరోపించారు. అలాంటి వ్యక్తి అసెంబ్లీలో తనకు కమీషన్లు ఎందుకంటూ ఏకపాత్రాభినయం చేస్తుంటే రాష్ట్రప్రజలు నవ్వుకుంటున్నారన్నారు."అధికారం ఉంటేనే బీఆర్ఎస్ నాయకులు అసెంబ్లీకి వస్తారా? అసెంబ్లీలో బీఆర్ఎస్ నేతలను సస్పెండ్ చేస్తే... కౌన్సిల్‌లో ఎందుకు మాట్లాడలేదు.. మండలిలో వాకౌట్ చేయాల్సిన అవసరం ఏమొచ్చింది? ప్రజలు బీఆర్ఎ?సకు ఎందుకు ఓటు వేశారో ఆత్మ పరిశీలన చేసుకోవాలి" అని సూచించారు. అసెంబ్లీలో సీఎం రేవంత్ గొప్పలు చెప్పుకుంటుంటే.. ఆ వ్యాఖ్యలను కౌంటర్ చేసే వాళ్లే సభలో లేకుండా పోయారని ఆవేదన వ్యక్తంచేశారు. అధికార, ప్రతిపక్షాలు కలిసి పది నిమిషాలు పని చేస్తే లక్షలాది మంది సమస్యలు తీరతాయని, ఆ సోయి లేకుండా ప్రజాధనం దుర్వినియోగం చేశాయని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు సిద్దిపేటలో నిషేధిత జాబితాలో ఉన్న వంద ఎకరాల భూమిని హరీశ్‌రావు తన తండ్రి, కుటుంబ సభ్యుల పేరిట రిజిస్ట్రేషన్ చేయించారని, సీఎం రేవంత్‌కు దమ్ముంటే ఈ అంశంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మీడియా టుడే
ఆదివారం, సెప్టెంబర్ 13, 2026

## ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన

# మార్గదర్శకాల మేరకు విద్యార్థుల ఖాతాల్లోకి డైరెక్టుగా ట్రాన్స్‌ఫర్ అవుతుంది

**పాలిలిటెక్నిక్ విద్య ప్రైవేటీకరణ జరుగుతుందనే ప్రచారంపై స్పష్టత ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి**

**పాలిటెక్నిక్‌లను ప్రైవేటు పరం చేసే ప్రసక్తే లేదని తేల్చిచెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 12:** విద్యా రంగంలో చేపట్టిన సంస్కరణలు, పాలిటెక్నిక్ విద్యలో తీసుకొచ్చిన మార్పులు, వాటిపై విద్యార్థుల్లో నెలకొన్న ఆందోళనలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులు.. వంటి కీలక అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభ వేదికగా స్పష్టమైన వివరణ ఇచ్చారు. రాష్ట్ర విద్యా విధానంపై శాసనసభలో జరిగిన స్వల్పకాలిక చర్చకు ముఖ్యమంత్రి గారు సుదీర్ఘమైన సమాధానమిచ్చి ఆయా వర్గాల్లో నెలకొన్న అనుమానాలు, అపోహలను నివృతి చేశారు. పాలిలిటెక్నిక్ విద్య ప్రైవేటీకరణ జరుగుతుందనే ప్రచారంపై స్పష్టత ఇచ్చారు. పాలిటెక్నిక్‌లను ప్రైవేటు పరం చేసే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. విద్యార్థులు ఎవరి చేతుల్లోనో పావులుగా, కీలుబొమ్మలుగా మారొద్దని కోరారు. ముందు యుగం దూతలుగా మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపుల విషయంలో కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తున్నామని, నిజాయితీగా వివరాలందించిన కాలేజీల రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడతల వారిగా చెల్లిస్తామని చెప్పారు.ప్రజాప్రభుత్వం విద్యా రంగానికి ఎందుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందో సభలో వివరించిన ముఖ్యమంత్రి సభ్యులు లేవనెత్తిన అంశాలకు సూటిగా సమాధానమిచ్చారు. ముఖ్యంగా పాలిటెక్నిక్ కళాశాలలను విద్యాశాఖ పరిధి నుంచి స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావడం వెనుక ఉన్న ఉద్దేశాన్ని వివరించారు. ఈ నిర్ణయం విద్యార్థుల భవిష్యత్‌ను దెబ్బతీయడానికి కాదని, వారిని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అనుసంధానించి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకేనని తెలిపారు.ఈ విషయంలో ఇప్పటికీ అనుమానాలుంటే సభ్యులు, నిపుణులు ఇచ్చే సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకుని అవసరమైన మార్పులు, చర్యలు చేపట్టి సరిదిద్దుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు."విద్య ఒక్కటే మన జీవితాల్లో వెలుగును తీసుకొస్తుంది" అనే సంపూర్ణ విశ్వాసంతో తమ ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు.సామాజిక వెనుకబాటుతనానికి ఆస్తులు, అంతస్తులు కాకుండా విద్య లేకపోవడమే ప్రధాన కారణమని ప్రభుత్వం నిర్వహించిన సీపెక్ సర్వేలో తేలిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు."తెలంగాణకు నూతన విద్యా విధానాన్ని రూపొందించేందుకు విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేశాం. కమిషన్ సమర్పించిన నివేదికను పరిశీలించేందుకు కే కేశవరావు గారి నేతృత్వంలో కమిటీని నియమించాం. సభ్యులు, విద్యా రంగ నిపుణులు ఎవరైనా తమ సూచనలు, సలహాలను కమిటీకి అందిస్తే వాటిని స్వీకరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.విద్యాశాఖను ముఖ్యమంత్రి స్వయంగా నిర్వహించడం ఆ శాఖకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనం. తాను విద్యాశాఖపై ఒక తపనతో పనిచేస్తున్నా. ముఖ్యమంత్రి హోదాలో విద్యాశాఖను సమీక్షిస్తే మొత్తం వ్యవస్థపై సమగ్ర సమీక్ష జరుగుతుంది.2023-24లో గత ప్రభుత్వం విద్యాశాఖకు రూ.19,093 కోట్లు కేటాయించగా, తమ ప్రభుత్వం 2024-25లో రూ.21,292 కోట్లు కేటాయించాం. 2025-26లో రూ.23,108 కోట్లకు, 2026-27లో రూ.26,647 కోట్లకు పెంచాం. కేవలం మూడేళ్లలోనే విద్యాశాఖ బడ్జెట్‌ను రూ.7,554 కోట్ల మేర పెంచాం" అని ముఖ్యమంత్రి గారు సభ ముందు వివరించారు."తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే కేవలం 55 రోజుల్లో 10,006 మంది ఉపాధ్యాయుల ఉద్యోగాలను భర్తీ చేశాం.ఎలాంటి ఆరోపణలకు తావులేకుండా ఈ నియామక ప్రక్రియను పూర్తి చేశాం. గత ప్రభుత్వం పదేళ్లలో కేవలం 7,857 మంది ఉపాధ్యాయులను మాత్రమే నియమించింది" అని పేర్కొన్నారు."జెన్ జీ ఒక్కటే కాదు. రానున్న జెన్ ఆల్ఫా, జెన్ బీటా తరాలను దృష్టిలో ఉంచుకుని నూతన విద్యా విధానాన్ని రూపొందిస్తున్నాం. "దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉంది.. తలరాతలను మార్చేది విద్య" అనే నమ్మకంతోనే విద్యాశాఖను తన వద్ద ఉంచుకున్నా. ప్రపంచంలోని అత్యుత్తమ విద్యా విధానాలను, బెస్ట్ ప్రాక్టీసెస్‌ను తెలంగాణకు తీసుకొచ్చేందుకు, దేశానికి తెలంగాణను ఒక రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నాం" అని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలపై పెరుగుతున్న ఆదరణ"విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 86 వేల మేర పెరిగిందని సీఎం తెలిపారు. ఇది తన పనితీరుకు నిదర్శనమన్నారు.ప్రైవేటు పాఠశాలల్లో రెండున్నరేళ్లకే పిల్లలను చేర్చుకుంటుండగా, ప్రభుత్వ విద్యా వ్యవస్థలో ఐదేళ్ల వయసు వరకు వేచి చూడాల్సిన పరిస్థితి ఉంది. నర్సరీ, ఎల్‌కేజీతో పాటు ఇంగ్లిష్ మీడియం కోసం తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల వైపు వెళ్తున్నారు.అందుకే ప్రభుత్వ పాఠశాలల్లో తొలిసారిగా ప్రీ-ప్రైమరీ విధానాన్ని ప్రారంభించాం. ఈ ఏడాది 64 వేల మంది విద్యార్థులకు ప్రీ-ప్రైమరీ విద్య అందిస్తున్నాం. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులకు కూడా మధ్యాహ్న భోజనం అందిస్తున్నాం. సెంట్రలైజ్డ్ కిచెన్ల ద్వారా నాణ్యమైన, పరిశుభ్రమైన బ్రేక్‌ఫాస్ట్, భోజనం అందిస్తున్నాం. విద్యార్థులకు పోషకాహారం అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాం" అని వివరించారు.

**పాలిటెక్నిక్‌లపై అపోహలు వద్దు**

"పాలిటెక్నిక్ కళాశాలలకు సంబంధించిన జీఓ ఎంఎస్ నెం.97పై కొన్ని వివాదాలు తలెత్తాయని ముఖ్యమంత్రి ప్రస్తావించారు. పాలిటెక్నిక్ కళాశాలలను ప్రైవేటు పరం చేస్తారనే ప్రచారాన్ని తోసిపుచ్చారు. "పాలిటెక్నిక్ కళాశాలల ప్రైవేటీకరణ అనే ప్రసక్తే లేదు" అని సభలో స్పష్టం చేశారు.ప్రస్తుతం ప్రభుత్వ ఆధీనంలో ఉన్న పాలిటెక్నిక్ కళాశాలలు ఇకపై కూడా ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగుతాయి. కేవలం సాంకేతిక విద్యా వ్యవస్థను స్కిల్స్ యూనివర్సిటీ పరిధితో అనుసంధానం చేస్తున్నాం.ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చి టాటా సంస్థ సహకారంతో నైపుణ్య శిక్షణ అందిస్తున్నాం. అంతమాత్రాన ఐటీఐలను ప్రైవేటు పరం చేసినట్లు కాదు. ఏటీసీల్లో చదివే విద్యార్థులకు నెలకు రూ.2 వేల స్కాలర్‌షిప్ అందించాలని నిర్ణయించాం" అని చెప్పారు. పాలిటెక్నిక్‌ల విషయంలో భూములు అమ్ముకుంటారని, ఉద్యోగాలు పోతాయని కొందరు విద్యార్థుల్లో అపోహలు కలిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవానికి ప్రభుత్వం అదనంగా 282 ఎకరాల ప్రభుత్వ భూమిని ఏటీసీలకు బదలాయించిందని, ఒక్కో ఏటీసీపై సుమారు రూ.46 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు.

**పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా..**

సాంకేతిక విద్యను పరిశ్రమల అవసరాలకు అనుసంధానించడమే పాలిటెక్నిక్‌లను స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావడం వెనుక ప్రధాన ఉద్దేశమని ముఖ్యమంత్రి గారు వివరించారు. రాష్ట్రంలోని 59 పాలిటెక్నిక్ లను టాటా టెక్నాలజీ సంస్థ సహకారంతో రూ. 4 వేల కోట్లతో ఆధునీకరిస్తున్నట్టు తెలిపారు.విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు, అప్రెంటిస్‌షిప్‌లు, ప్రాక్టికల్ ట్రైనింగ్ అవకాశాలను పెంచడమే లక్ష్యమన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, సెమీకండక్టర్లు, ఎలక్ట్రిక్ వాహనాలు, అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాలకు అనుగుణంగా టాటా టెక్నాలజీస్ సంస్థ సహకారంతో కోర్సులను ఆధునీకరిస్తామని చెప్పారు.సాంకేతిక విద్య--నైపుణ్యాభివృద్ధి విభాగాల అనుసంధానంతో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో మౌలిక వసతులు, ల్యాబ్‌లు, అధ్యాపకుల నైపుణ్యాభివృద్ధిని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. విద్యార్థుల్లో నెలకొన్న అపోహలను తొలగిస్తామని, జీఓలో సవరణలు అవసరమైతే వాటిని కూడా చేస్తామని హామీ ఇచ్చారు. స్కిల్స్ యూనివర్సిటీకి ఏఐసీటీఈ అనుమతి తీసుకొస్తామని స్పష్టం చేశారు.పేద విద్యార్థులకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగనివ్వబోమని అన్నారు. వారి భవిష్యత్తును మెరుగుపరచాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. రాజకీయ ప్రయోజనాల కోసం విద్యార్థుల్లో అపోహలు సృష్టించే ప్రయత్నాలను అడ్డుకోవాలని సభ్యులను కోరారు.

**ఫీజు రీయింబర్స్‌మెంట్ లెక్కలు.**

ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశంపైనా ముఖ్యమంత్రి సభలో స్పష్టత ఇచ్చారు. గత ప్రభుత్వం దిగిపోయే నాటికి రూ.5,435 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వదిలివెళ్లిందని తెలిపారు. అందులో గత ప్రభుత్వం పెట్టిన బకాయిల నుంచి రూ.1,410 కోట్లు తమ ప్రభుత్వం ఇప్పటికే చెల్లించిందన్నారు. అదేవిధంగా ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మరో రూ.1,465 కోట్లను చెల్లించామని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం చెల్లించిన వాటితో కలిపి మొత్తంగా 32 నెలల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం రూ.3,488 కోట్లు చెల్లించినట్లు సభలో వెల్లడించారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాల మేరకు విద్యార్థుల ఖాతాల్లోకి డైరెక్ట్ ట్రాన్స్‌ఫర్ విధానం అమలు చేస్తున్నామన్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి విద్యార్థుల కోసం అడ్వాన్స్‌గా గ్రీన్ చానెల్‌లో డబ్బు చెల్లిస్తున్నామని చెప్పారు. బకాయిల విషయంలో విజిలెన్స్ నివేదికను పరిశీలించిన తర్వాత నిజాయితీగా ఉన్న వాటన్నింటినీ బకాయిలు చెల్లిస్తామని స్పష్టం చేశారు.విద్యను కేవలం ఒక శాఖగా కాకుండా రాష్ట్ర భవిష్యత్తును నిర్మించే సాధనంగా భావిస్తున్నామని స్పష్టం చేసిన ముఖ్యమంత్రి విద్య, నైపుణ్యం, ఉద్యోగం, ఉపాధిని అనుసంధానించేలా సంస్కరణలు చేపట్టామని తెలిపారు

# సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగిస్తాం

**సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు శంకర్ నాయక్**

**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 12):** సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతామని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు శంకర్ నాయక్ అన్నారు.సీతారాం ఏచూరి రెండో వర్ధంతిని పురస్కరించుకొని శనివారం సీపీఎం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండల కమిటీ ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణంలో వర్ధం సైదులు అధ్యక్షతన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాం ఏచూరి చిత్రపటానికి సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు శంకర్ నాయక్, ఎస్. మల్లేష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ సీతారాం ఏచూరి గారు భారత కమ్యూనిస్టు ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం, పేదలు, కార్మికులు, రైతుల హక్కుల కోసం ఆయన జీవితాంతం పోరాడారని తెలిపారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను ఐక్యం చేసి పోరాటాలను మరింత ఉధృతం చేయడమే సీతారాం ఏచూరి కి నిజమైన నివాళి అని అన్నారు. ఆయన చూపిన మార్గంలో సీపీఎం కార్యకర్తలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఎం అచ్చంపేట కార్యదర్శి వర్ధం



శీ సైదులు, సిపిఎం సీనియర్ నాయకులు శివ రాములు, రాములు, అడ్డకూలి సంఘం అధ్యక్షులు రాము, కార్యదర్శి వెంకటయ్య, నాయకురాలు లక్ష్మి, జెమినీ నాయకులు వినోద్, పర్వతాలు ,గోపాల్ ,లక్ష్మణ్, గోపి ,పర్వతాలు, సేవ్య తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియతో అర్హులైన వారందరికీఓటుహక్కుకల్పించాలి

**పారదర్శకంగాపూర్తయ్యేలా చర్యలు చేపట్టాలి**

**బిజెపి ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యుడుకోటిహనుమంతరావు**

**నేలకొండపల్లి సెప్టెంబర్ 11 మీడియా టుడే ప్రతినిధి**



ఎస్ ఐ ఆర్ ప్రక్రియతో అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని. ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పారదర్శకంగా పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని బీజేపీ ఖమ్మంజిల్లా కార్యవర్గ సభ్యుడు కోటిహనుమంతరావుఎస్ ఐ ఆర్ అధికారులను ఆయనకోరారు. శనివారం నేలకొండ ˇపల్లిలో ఆయన మీడియా టుడే ప్రతినిధితో మాట్లాడుతూ .నోటీసులు వచ్చిన వారికి సమాచారం తెలిసేలా వారి జాబితాని ప్రతిగ్రామంలో ప్రదర్శిం చాలని ఆయన కోరారు.వచ్చిన నోటీసులకి ఎలాంటి పత్రాలు అందించాలో ప్రజలకు అవగాహన కల్పిం చాలన్నారు. డబల్ఓట్లు, చనిపోయిన వారిఓట్లు,అక్రమ ఓటర్ల తొలగింపు కోసం ఎలక్షన్ కమిషన్ తీసుకోచ్చిన సర్ ప్రక్రియని రాష్ట్ర ప్రభుత్వ అపోహలుకల్పించడమానుకొని పారదర్శకంగా పూర్తయ్యేలా చూసి నిజమైన ఓటర్లను గుర్తించి వారికి ఓటు హక్కు కల్పించాలని ఆయన కోరారు.అక్రమ ఓట్లని తొలగించేందుకు కృషి చేయాలని కోరారు. హెల్ప్ లైన్ సెంటర్ లో కొత్త ఓటర్ల నమోదుకి ఫామ్ 6 పత్రాలు, పేరు,చిరునామా లో మార్పులు చేర్పులకి ఫామ్ 8 పత్రాలు అందించి వాటి పై ప్రజలకి అవగాహన కల్పించాలని కోటి కోరారు.

# దళితుల ఇల్లు కూల్చివేసిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి







**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 12:**

12 సెప్టెంబర్ 2026, శనివారం నాడు డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ ఆధ్వర్యంలో మానవ హక్కుల వేదిక కార్యకర్త సంజీవ్, అంబేద్కర్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి , హైకోర్టు న్యాయవాది ఎద్దు దివాకర్, సామాజిక కార్యకర్త భాస్కర్ లతో కలిసి గద్వాల జిల్లా, గద్వాల మండలం,రేపల్లె గ్రామాన్ని సందర్శించి దళితుల కూల్చివేత ను పరిశీలించారు. బాధిత కుటుంబంతో గ్రామస్తులతో మాట్లాడి సంఘటన సంబంధించిన వివరాలను సేకరించారు.మాదిగ కులానికి చెందిన అబ్బాయి బోయ కులానికి చెందిన అమ్మాయి చిన్నప్పటి నుంచి ఒకళ్ళను ఒకళ్ళు ఇష్టపడ్డారు. 9 సెప్టెంబర్ 2026 న హైదరాబాద్ ఆర్యసమాజ్ లో పెళ్లి చేసుకున్నారు. హైదరాబాదులో మాసబ్ ట్యాంకు పోలీసులను కలిసి తాము పెళ్లి చేసు కొన్నామని రక్షణ కల్పించాలని కోరారు. ఇరు కుటుంబాలను పోలీసులు పిలిసి కౌన్సిలింగ్ ఇచ్చారు. కులాంతర వివాహం పై ఆగ్రహించిన కుటుంబ సభ్యులు దాదాపు 15 మంది 10 సెప్టెంబర్ 2026 మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో దళితుడైన రంగముని ఇంటిని గడ్డపారలు, ట్రాక్టర్ తదితర వస్తువులతో కాయకష్టం చేసి దళితులు కట్టుకున్న ఇల్లును నేలమట్టం చేశారు. 10వ తారీఖునే ఖీ×= నమోదు చేశారు. 6 మందిని అరెస్ట్ చేశారు. అక్కడ పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారు. 12 వ తారీఖున డీఎస్పీ మోగులయ్య రేపల్లె గ్రామాన్ని సందర్శించారు. నిజనిర్ధారణ బృందం డీఎస్పీ మొగులయ్యని, గద్వాల రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ని కలిసి, దాడిలో పాల్గొన్న అందర్నీ, దాడికి ప్రోత్సహించిన వారందర్నీ గుర్తించి అరెస్ట్ చేయవలసిందిగా కోరింది. ఖీ×= లో నమోదు చేసిన సెక్షన్లతో పాటు, ఆస్తి నష్టానికి సంబంధించిన సెక్షన్లు కూడా నమోదు చేయమని కోరింది.ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం ప్రకారం ఇల్లు కూల్చివేసిన వేసిన నిందితుల నుండి నష్టపరిహారాన్ని జరిమాన రూపంలో వసూలు చేసి తిరిగి దళితుల ఇల్లు నిర్మించాలని నిజ నిర్ధారణ బృందం డిమాండ్ చేస్తోంది. అదేవిధంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం నిందితులను గ్రామానికి దూరంగా ఉంచాలని డిమాండ్ చేశారు. సంఘటన కేవలం బోయలు చేసింది మాత్రమే కాదని దీని వెనుక ఆధిపత్య రెడ్డి వర్గం ప్రోత్సహించినట్లు వివరించారు. వారిని సైతం గుర్తించి చర్యలు తీసుకోవాలని వెంటనే జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ గ్రామాన్ని సందర్శించాలని డిమాండ్ చేసింది.

# యువత భవిష్యత్తుకు ఉద్యోగ బాటలు

**కోదాడలో కొలువుల జాతర**

**200--250 కంపెనీలు.. వేలాది ఉద్యోగ అవకాశాలు.. ఈ నెల 19న మెగా జాబ్‌మేళా..**

**యువత చేతికి కొలువు.. కోదాడ గడ్డపై మెగా ఉద్యోగ మేళా.**

**నిరుద్యోగ యువతకు నయా దారి.. కోదాడలో ఈ నెల 19న ఉద్యోగాల పండుగ.... కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణా రావు**



**కోదాడ, సెప్టెంబర్ 12 (మీడియా టుడే)-:** కోదాడ నియోజకవర్గ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనే లక్ష్యంగా ఈ నెల 19న కోదాడ పట్టణంలో మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు రావెళ్ల కృష్ణారావు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో భారీ స్థాయిలో జాబ్‌మేళా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. సుమారు 200 నుంచి 250 ప్రముఖ కంపెనీలను జాబ్‌మేళాకు ఆహ్వానిస్తున్నామని, ఇంజినీరింగ్, పాలిటెక్నిక్, డిగ్రీ, ఐటీఐ విద్యార్హతలు కలిగిన వారితో పాటు అర్హత ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కంపెనీల ప్రతినిధులతో నేరుగా ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న యువతకు ఇది మంచి అవకాశమని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా జాబ్‌మేళాకు హాజరై తమ ప్రతిభను నిరూపించుకోవాలని సూచించారు. కోదాడ పట్టణ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తమ పరిధిలోని నిరుద్యోగ యువతకు జాబ్‌మేళా వివరాలను విస్తృతంగా చేరవేసి, అధిక సంఖ్యలో యువత పాల్గొనేలా చొరవ తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ, ప్రజాప్రతినిధుల సహకారంతో అందుతున్న ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకుని ఉద్యోగం సాధించి తమ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని రావెళ్ల కృష్ణారావు పిలుపునిచ్చారు. కోదాడ పట్టణంలోని సీసీ రెడ్డి స్కూల్‌లో మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

# ధర్మో రక్షతి రక్షితః - ఖైరతాబాద్ ధర్మరక్షణ సభ

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 12:**



ఖైరతాబాద్ ధర్మరక్షణ సభ అత్యంత విజయవంతంగా ముగిసింది. ఈ సమావేశంలో సంఘ పెద్దలు, ఉత్సవ సమితి పదాధికారులు, కన్వీనర్లు, కేంద్ర కమిటీ సభ్యులు మరియు కో-కన్వీనర్లు పాల్గొన్నారు.సమావేశంలోని ముఖ్యాంశాలు: ఉత్సవాల ప్రణాళిక: రాబోయే 47వ సామూహిక గణేష్ ఉత్సవాల నిర్వహణ, ఏర్పాట్లపై చర్చించారు.లిప్రత్యేక సందర్భాలు:లి వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా మరియు హైదరాబాద్ సంస్థాన విమోచన దినోత్సవం ప్రాధాన్యతను సభలో ప్రస్తావించారు.ఘనంగా ఉత్సవాలు: రాబోయే వినాయక నవరాత్రులను భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహించాలని ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులు పిలుపునిచ్చారు.

# విశ్రాంత ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యం

### జిల్లా విశ్రాంత ఉద్యోగుల జాయింట్ సెక్రెటరీ :గుండు అనంతరాములు



**నడిగూడెం, సెప్టెంబర్ 12(మీడియా టుడే)–:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నడిగూడెం మండల శాఖ ఆధ్వర్యంలో ఈరోజు మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ గెజిటెడ్ హెడ్మాస్టర్, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మండవ వెంకటేశ్వరరావు గారి జన్మదినం సందర్భంగా వారి గృహాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యుల సమక్షంలో శాలువాతో సన్మానించి, స్వీట్లు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడమైనది. ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న నడిగూడెం మండల పెన్షనర్లు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని మా ఆకాంక్ష. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా జాయింట్ సెక్రెటరీ గుండు అనంతరాములు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా తమ సంఘం పనిచేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నడిగూడెం మండల శాఖ కార్యదర్శి లావూరి బాలాజీ నాయక్, ఆర్థిక కార్యదర్శి ఎండి ఇబ్రహీం, మరియు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# ఘనంగా అమ్రాబాద్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ జన్మదిన వేడుకలు



**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 12):**
నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గంఅమ్రాబాద్ మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ జన్మదిన వేడుకల సందర్భంగా శనివారం బాణాసంచాతో కాంగ్రెస్ నాయకులు ఆనందోత్సవాలతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కి ఒకరికొకరు జన్మ దిన శుభాకాంక్షలు తెలుపుకొని ఎమ్మెల్యే నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో జీవించి రాజకీయాలలో అత్యున్నత పదవులు అనుభవించి ప్రజలకు సేవ చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరుకున్నారు.అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, పండ్లు మరియు బ్రెడ్లు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు, మహిళా నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, నాయకులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల ఎన్ ఎస్ యు ఐ నాయకులు, పాల్గొన్నారు.

# రోడ్డుపై నిలిచిన వర్షపు నీటిని తొలగించిన మున్సిపల్ సిబ్బంది



**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు12:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలో శనివారం కురిసిన వర్షానికి ప్రధాన రోడ్డుకు ఇరువైపులా వర్షపు నీరు నిలిచిపోయింది. దీంతో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడే పరిస్థితి నెలకొంది. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్ వెంటనే స్పందించి, వర్షపు నీరు నిలిచిన ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం నీటిని మురుగు కాలువల్లోకి మళ్లించాలని మున్సిపల్ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు.చైర్మన్ ఆదేశాలతో మున్సిపల్ సిబ్బంది వెంటనే రంగంలోకి దిగి డోజర్ సహాయంతో రోడ్లపై నిలిచిన వర్షపు నీటిని డ్రైనేజీలోకి మళ్లించారు. ముఖ్యంగా బస్టాండ్ ముందు, రైల్వే గేట్ మూసికోల్ మోరి వద్ద రోడ్డుకు ఇరువైపులా నిలిచిన నీటిని తొలగించి, ప్రజలకు రాకపోకల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు.మున్సిపల్ చైర్మన్ వెంటనే స్పందించి అధికారులకు, సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడంతో నీటిని తొలగించడంపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ 9వ వార్డు పస్తం ఆంజనేయులు, రెండో వార్డ్ కౌన్సిలర్ వానరాశి మరియమ్మ మార్క్,మున్సిపల్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# బాబు మోహన్‌తో కానుగంటి శ్రీశైలం



**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు12:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మరియు గుండాల మండలం కు చెందిన స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు కానుగంటి శ్రీశైలం మరియు కూనగళ్ల మల్లేశం రవీంద్ర భారతి హైదరాబాద్ అవార్డు ఫంక్షన్లో సినిమా నటుడు బాబు మోహన్ ను కలువడం జరిగింది అని కానుగంటి శ్రీశైలం,కూనగళ్ల మల్లేశం మాట్లాడుతూ తెలిపారు

# కుక్కకి అరుదైన నూతన శస్త్ర చికిత్స

### - విరిగిన కాలుకి రాడ్లు యం. సీల్ తో కట్టు



**కోదాడ, సెప్టెంబర్ 12 (మీడియా టుడే)–:**
కోదాడ పట్టణం ప్రాంతీయ పశువైద్యశాలలో మరో నూతన శస్త్రచికిత్స చేసిన అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య. కోదాడ పట్టణానికి చెందిన ఒక యజమాని పెంపుడు కుక్క డాబా పైనుండి పడి కాలు విరగడంతో నెలరోజులక్రితం ఆపరేషన్ చేసి రాడ్ మరియు ప్లేట్ తో అతికించడం జరిగింది. కుక్కని సరిగా కట్టివేయకపోవడం తో రెండురోజుల తరువాత ఆపరేషన్ ప్రాంతం లో నోటితో కొరికి గాయాన్ని పెద్దది చేసుకోవడంతో ప్లేట్ బైటకు తేలింది. అప్పటినుండి చేపచర్మం గ్రాఫ్టింగ్ తో వైద్యం చేయగా గాయం మానడానికి వచ్చింది . కుక్క మరలా ఎగరడం దూకడం మెట్లపైనుండి పడడంతో విరిగిన ఎముక తిరిగి బైటకు వచ్చి సెప్టిక్ అయ్యి ఇబ్బందిగా మారడంతో ఈరోజు అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య ఈ మధ్య శిక్షణలో తెలుసుకున్న నూతన విధానం లో కుక్క గాయాన్ని అలాగే వదిలి విరిగిన ఎముకలు కు రెండు వరుసల్లో నాలుగు చొప్పున రాడ్లు వేసి వాటిని ఒకదానికి బంధించి ఎముకలు కదలకుండా రాడ్లను యం సీల్ తో కప్పివేసి విజయవంతంగా. శస్త్ర చికిత్స ముగించారు. అసిస్టెంట్ డైరెక్టర్ మాట్లాడుతూ ఈ విధానంలో ఎముకల అంచులు కండరాలు సెప్టిక్ అయినప్పటికీ గాయాన్ని మూసివేయకుండా రాడ్లను బిగించి అంచులు కదలకుండా యం సీల్ వేయడం జరిగిందని , ఇది సురక్షితం మరియు నెలరోజుల్లో విరిగిన ఎముకలమధ్య గుజ్జు పెరిగి అతుక్కుపోతాయని, గాయాన్ని మామూలుగా డ్రస్సింగ్ చేస్తే సరిపోతుందని, ఇది వరకు ఇలా విరిగిన ఎముకలు సెప్టిక్ అయి గాయం మానకపోతే అంత వరకు కాలు తొలగించాల్సి వచ్చేదని ఈ నూతన శస్త్ర చికిత్సా విధానంతో ఏ భాగమూ తొలగించాల్సిన అవసరం లేకపోవడం దీని ప్రత్యేకత అన్నారు శస్త్ర చికిత్సలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా సిరిపురపు సురేంద్ర, సిబ్బంది కాంపాటి చంద్రకళ పాల్గొన్నారు.

# ఫిన్లాండ్ విద్యా పర్యటనకు ఆలేరు జెడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయుడు ఆర్. సైదులు ఎంపిక

**మీడియా టుడే,ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు12:**
తెలంగాణ పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న టీచర్స్ ఎక్స్‌పోజర్ విజిట్ అండ్ ఎడ్యుకేషనల్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్ -- ఫిన్లాండ్ (బ్యాచ్--2)కు యాదాద్రి భువనగిరి జిల్లా పిఎంశ్రీ జెడ్పీహెచ్ఎస్ ( బాలురు) ఆలేరు పాఠశాలకు చెందిన ఆర్. సైదులు (స్కూల్ అసిస్టెంట్) ఎంపికయ్యారు. పాఠశాల విద్యలో అంతర్జాతీయ స్థాయి ఉత్తమ విధానాలను అధ్యయనం చేయడం, ఉపాధ్యాయుల వృత్తిపరమైన సామర్థ్యాలను మరింత పెంపొందించడం, ప్రపంచవ్యాప్తంగా అమలవుతున్న ఆధునిక విద్యా పద్ధతులను తెలుసుకోవడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా పాఠశాల విద్యాశాఖ పేర్కొంది. ఫిన్లాండ్‌తో పాటు సింగపూర్, వియత్నాం, జపాన్ దేశాల్లో విద్యా విధానాలను పరిశీలించేలా ఈ ఎక్స్‌పోజర్ విజిట్‌ను రూపొందించారు. ఫిన్లాండ్ బ్యాచ్--2 పర్యటనకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన 33 మందిలో ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లు, సెకండరీ గ్రేడ్ టీచర్ల జాబితాలో ఆర్. సైదులు చోటు దక్కించుకున్నారు. పర్యటనలో భాగంగా సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ 3 వరకు నిర్వహించ నున్నారు. ఎంపికైన ఉపాధ్యాయులు



పర్యటనలో భాగంగా ఫిన్లాండ్‌లోని విద్యా విధానాలు, బోధనా పద్ధతులు, పాఠశాలల నిర్వహణ తదితర అంశాలపై అవగాహన పొందనున్నారు.ఆర్. సైదులు ఫిన్లాండ్ విద్యా పర్యటనకు ఎంపిక కావడం పట్ల జెడ్పీహెచ్ఎస్ ఆలేరు పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల, ఉపాధ్యా యులు, విద్యార్థులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ,స్థానిక విద్యాభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# యువత పోటీ పరీక్షల్లో రాణించి ఉన్నత ఉద్యోగాలు సాధించాలి

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ నేవూరి ధర్మేందర్ రెడ్డి

### మోత్కూరులో ఉచిత పుస్తకాల పంపిణీ కార్యక్రమం

**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు12:**
యువత అన్ని రంగాల్లో ముందుంటూ, పోటీ పరీక్షలకు పట్టుదలతో చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని తెలంగాణ ఉద్యమనేత, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా॥నేవూరి ధర్మేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో తెలంగాణ మాదిగ ప్రైవేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సహకారంతో,ఎస్ఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా॥నేవూరి ధర్మేందర్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులను ఉన్నత స్థాయిలో ఉంచాలనే మంచి సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా కానిస్టేబుల్, సబ్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఉద్యోగాల ఎంపిక ప్రక్రియకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఈ పుస్తకాలు ఎంతగానో ఉపయోగప డతాయని తెలిపారు. విద్యార్థులు, యువత సమయాన్ని వృథా చేయకుండా అన్ని రకాల పోటీ పరీక్షలకు ప్రణాళికాబద్ధంగా చదువుకొని ఉద్యోగాలు సాధించాలని.లక్ష్య సాధన కోసం కృషి చేస్తే విజయం తప్పక లభిస్తుందని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. సామాజిక బాధ్యతతో విద్యార్థులకు చేయూతనం దిస్తున్న ఎస్ఎన్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులను, అసోసియేషన్ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీను, నరేష్,



రాంబాబులతో పాటు తెలంగాణ మాదిగ ప్రైవేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు, మోత్కూరు/ అడ్డగూడూరు మండల అధ్యక్షులు పొన్నబోయిన రమేష్, కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు కొండ సోమల్లు,గజ్జి మల్లేష్,బిఆర్ఎస్వీ మండల అధ్యక్షులు పబ్బు ప్రవీణ్, పొన్నె బోయిన మచ్చ గిరి కొంపెల్లి మల్లేష్ బోడిగె మల్లేష్ పబ్బు హనుమయ్య , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబరు20,21తేదీల్లో జరిగే పాదయాత్రను విజయవంతం చేయాలని కరపత్రం విడుదల చేసిన సిపిఐ



**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు12:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో మండల పరిధిలో ఉన్న లో లెవల్ బ్రిడ్జిలను హై లెవెల్ బ్రిడ్జిలుగా నిర్మించాలని ఈనెల 20 , 21వ తేదీలలో జరిగే పాదయాత్రను విజయవంతం చేయాలని కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి విచ్చేసి మాట్లాడుతూ ఆత్మకూరు(ఎం) మండలంతో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న అనేక ప్రాంతాలలో మండలాల్లో లో లెవెల్ బ్రిడ్జిలు ఉండటం వలన ఏమాత్రం వర్షాలు కురిసిన ప్రజల రాకపోకలకు ఇబ్బందులు జరుగుతున్నాయి. రవాణా సౌకర్యం కుంటు పడుతుంది. వర్షాలు వచ్చినప్పుడు లో లెవల్ బ్రిడ్జిలపై నీరు ప్రవహించి ప్రమాదాలు సంభవిస్తు మరణాలు జరుగుతున్నాయి. కావున వెంటనే లో లెవెల్ బ్రిడ్జిలకు కావలసిన నిధులు కేటాయించి టెండర్లు పిలిచి హై లెవెల్ బ్రిడ్జిలు నిర్మించి ప్రమాదాలు జరగకుండా ప్రజలకు సౌకర్యాలు మెరుగుపరచాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఈ నెల 11 నుంచి 17 వరకు జరిగే తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను, గ్రామ గ్రామాన విజయవంతం చేయాలని కోరారు. అమరవీరుల స్తూపాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించాలని, సభ్యులని సన్మానించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించాలని ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు,సిపిఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు జక్క దయాకర్ రెడ్డి, గుర్రం రాజమణి, యాస బుచ్చిరెడ్డి కసరబోయిన సత్తయ్య, టౌన్ కార్యదర్శి మజ్జిగ నరసయ్య , పంజాల వెంకటేష్,ఎలిమినేటి దామోదర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ గర్ల్స్ హాస్టల్లో చంచల్ మిట్టల్ జయంతి సందర్భంగా విద్యార్థినులకు స్టడీ మెటీరియల్ పంపిణీ


**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు12:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని ఎస్సీ సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్‌లో శనివారం సేవా కార్యక్రమం నిర్వహించారు.సామాజిక వేత్త చంచల్ మిట్టల్ జయంతి సందర్భంగా దీన శరణ్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో హాస్టల్ విద్యార్థినులకు బహుమతులు, స్టడీ మెటీరియల్ అందజేశారు. 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న బాలికలకు పుస్తకాలు,తదితర స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చింతల సాయి బాబా మాట్లాడుతూ బాలికలకు క్రమశిక్షణ పట్టుదల లక్ష్యం ఏర్పాటు చేసుకొని ఉన్నత ఉద్యోగాలు ఐఏఎస్, ఐపీఎస్, ఐఐటి ,నీట్ ఎగ్జామ్స్ పాస్ కావాలంటే లక్ష్యం ఏర్పాటు చేసుకొని సమయపాలన క్రమశిక్షణ దృష్టిలో పెట్టుకొని ఏకాగ్రతతో చదివినట్లయితే ఉన్నత లక్ష్యాలు చేరుకుంటారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు అయితె వెంకటేష్ హాజరయ్యారు. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఆర్. శైలజ, దీన శరణ్య స్వచ్ఛంద సంస్థ చైర్మన్ చింతల సాయిబాబా, హాస్టల్‌సిబ్బంది,



విద్యార్థినులు పాల్గొన్నారు.

# కోడళ్ల కోసం పరితపిస్తున్న పేరెంట్స్


## అర్హత లేకున్నా అందలం ఎక్కుతున్న అమ్మాయిలు



**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు12:** ప్రస్తుత పరిస్థితి కోడళ్ళ కోసం పరితపిస్తున్న పేరెంట్స్...అర్హత లేకున్నా అందలం ఎక్కు తున్న అమ్మా యిలు!! కొడుకుకు ముప్పై ఏళ్ల లోపు పెళ్లి కాకుంటే ఆజన్మ బ్రహ్మ చారిగా ఉంటాడనే బెంగ తల్లి దండ్రులను పట్టి పీడిస్తుంది. ఎక్కడ చూసినా మహిళా జనాభా ఎక్కువైనా కూడా ముప్పై ఏళ్ల వరకు అమ్మాయిలు కూడా పెళ్లి ధ్యాస లేకుండా ఉద్యోగం వెలగ బెడుతుండంతో పురుషాధిక్యత సమాజంలో ఆడవాళ్ళ పెత్తనం పెరిగిపోయి పెళ్లి కాని ప్రసాదులు తాళి బొట్టు పట్టుకొని అమ్మాయి కోసం వెంపర్లాడడంతో ఈ తరం అమ్మాయిలు చెట్టు ఎక్కి మరి పిల్లవాడి రేజ్యూం చూసి పెదవి విరవడంతో ఒక అమ్మాయికి పదిమంది నిష్పత్తి చొప్పున పెళ్లి చూపుల పరంపర కొనసాగుతూనే ఉంది!! అబ్బాయిలు బెండకాయ ముదిరినట్టు ముదిరి పోతున్న పెళ్లి జాడ లేక విలవిల లాడి పోతున్నారు. అమ్మాయిల డిమాండ్ కన్నా ఆమెను కన్న పేరెంట్స్ కోరికలు చాంతాడు అంత ఉండడంతో పెళ్ళి కొడుకులు క్యూ కడుతున్నారు.వాడికి పర్మినెంట్ జాబు ఉండాలి ఒక ఐదెకరాల నుంచి పదెకరాల పొలం ఉండాలి. హైదరాబాద్ లో కోటి రూపాయల అపార్ట్మెంట్ ఉండాలి. అమ్మాయి మెళ్ళో ఇరవై ఐదు తులాల బంగారం వేయాలి. పెద్ద వివాహ వేదికలో వెయ్యి మందికి భోజనం పెట్టాలి అన్న డిమాండ్ ముందు ఉంచడమే కాకుండా అమ్మాయి పెళ్లి అయ్యాకా కూడా జాబ్ చేస్తే ఆ అమ్మాయి సంపాదన తల్లి దండ్రులకు చెందాలన్న ప్రధాన డిమాండ్లను తలవోగ్గి పెళ్లి పీటల మీదకు అమ్మాయి వచ్చే వరకు వణుకుతూ పెళ్లి పనులు చేసే మగ పెళ్లి వారి బాధలు ఏ పగ వాడికి కూడా వద్దు! ఒక్క తెలుగు రాష్ట్రాలలోనే కాదు దేశం మొత్తం మీద అమ్మాయిల కోరికలు గుర్రాలు అయి పరిగెడుతుంటే భవిష్యత్ భారతంలో వివాహ వ్యవస్థ ఉంటుందా లేక సహజీవన వ్యవస్థగా మారిపోతుందా అనే భయం విద్యాధికులు, సంప్రదాయ వాదులకు పట్టుకుంది. ఎందుకంటే కాలేజీ దాటగానే ఉద్యోగం ఆఫర్ రావడంతో ఇరవై ఐదేళ్ళకే అమ్మాయిలకు ముప్పై వేల ఉద్యోగం దొరకడం.మూడేళ్లలో అది రెట్టింపు కావడంతో సొంత కారు...కావాల్సిన కాస్మెటిక్స్... మాడ్రన్ దుస్తులతో కార్పోరేట్టు కల్చర్ లోకి వెల్లి పోతున్న అమ్మాయిలు.. .పెళ్లి ధ్యాస మరిచి రంగుల ప్రపంచంలో విహరిస్తూ ఆడింది ఆట పాడింది పాట జీవితం కొనసాగుతుంటే, పెళ్లి మీద ధ్యాస ఎందుకుంటుంది?!.. దానికి తోడు అమ్మాయిల కొలీగ్స్ లలో ఇద్దరో ముగ్గురో డైవర్స్ కేసులు ఉంటే వాళ్ళ ప్రభావం వీళ్ళ మీద పడి, “పెళ్లి చేసుకొని వాడు చెప్పిన మాట వినే కన్నా సోలో లైఫ్ బెటర్” అనే అమ్మాయిల సైకాలజీ వల్ల పెళ్ళిళ్ళు అటు మొగవారికి ఇటు ఆడవారికి సరియైన వయసులో జరగపోవడం, దానికి తోడు అబ్బాయి మంచి వాడా చెడ్డవాడ అని తెలుసుకోవడానికి ఆర్నెళ్ళు సహజీవన యాత్రలు చేసి రావడంతో మోజు తీరి మరో ఎర్నర్ కోసం వెతుకుతున్న ఈ తరం యువతుల వల్ల వివాహ వ్యవస్థ పెద్ద కుదుపునకు లోనవుతుంది.కులం చెడ్డ సుఖం దక్కాలనే పెద్దల మాట పెడచెవిన పెట్టీ, రంగు రూపు చూసి వాడి బుట్టలో పడి రిజిస్టర్ మ్యారేజ్ చేసుకొని వాడు సకల కళా వల్లభుడు అని తెలుసుకొని అమ్మ గారి ఇంటికి చేరుకుని లబోదిబోమంటే పోయిన మృదుత్వం వస్తుందా?! ఇలా ముప్పై ఏళ్లు గడిచాకా డబ్బున్న ఏజ్ బార్ వాడు దొరికితే వాడితో నైనా సరిగా సంసారం చేస్తుందా అంటే అదీ లేదు! పిల్లలు పుడితే అందం ఎక్కడ మసి బారుతుందో అని ముప్పై ఐదేళ్ల వరకు పిల్లలు కనకుండా టాబ్లెట్లు మింగే అమ్మాయిల అతి ప్రవర్తన వల్ల మనవలు - మనవరాళ్లు కావాలనుకునే పేరెంట్స్ ఆశలు అడియాశలు అయి పోతున్నాయి. 2024 లో యువతుల పెళ్లి సందడి ముప్పై ఏళ్ళు దాటుతుంది అంటే అమ్మాయిల్లో పెళ్లి ధ్యాస కన్నా సంపాదన ధ్యాస ఎక్కువగా ఉందనే విషయం తేట తెల్లమవుతుంది.! ఏ వయసులో ఆ వయసు ముచ్చట తీరాలని పెద్దలు ఊరికే అనలేదు. అది లేకే నేటి పిల్లల పెళ్ళిళ్ళు ఆలస్యం అవుతున్నాయి. ఎంత మంచి ముహూర్తం పెట్టినా కూడా పెళ్ళిళ్ళు మూడు నాళ్ళ ముచ్చటగా కావడానికి ఆడపిల్లల తల్లితండ్రులు మొదటి కారణం కాగా పిల్లవాడు సెటిల్ కాలేదు...అని అబ్బాయి ఆదాయంపై ఆశలు పెంచుకున్న తల్లిదండ్రులు రెండో కారణం! ముప్పై ఏళ్ల వరకు మహా అయితే అదా చేసుకుంటే యాభై లక్షలు ఉంటాయి కాబోలు కోటి ఆశలు తల్లి దండ్రులకు ఉంటే ఆ కోటి వచ్చేసరికి నెత్తి మీద జుట్టు ఊడి పోతూ లేక...చిక్కి శల్యమైన పోరన్ని ఏ పిల్ల పెళ్లి చేసుకోవడానికి ముందుకు వస్తుంది?.ఆడపిల్లలు అందరూ మహేష్ బాబు లాంటి అబ్బాయి ఆయనలా ఆడి కారు ఉండాలని కోరుకోవడంలో తప్పులేదు. కానీ అలాంటి వరుడు వేటలో ఉన్న ఎంపిక అయ్యే సరికి ఈడు పోయి అనాకారి దొరికితే వాళ్ళ ఆశలు అడి యాశలు అయి పెళ్లయిన ఏడాదికే కోర్టు మెట్లు ఎక్కుతూ డైవర్స్ ఆట మొదలు పెడుతున్నారు!ఇక పవిత్ర భారత దేశంలో ఇప్పుడు అత్తలా ఆరళ్ళ కన్నా కోడళ్ళ ఆరాళ్ళు ఎక్కువవుతున్నాయి. పెళ్లయిన ఆర్నేళ్ళకే వేరు కాపురం పెట్టీ, అత్త మామలు రాకుండా సూటి పోటి మాటలు అంటూ దూరం పెడుతున్న వనితల అతి ప్రవర్తన వల్ల కుటుంబ వ్యవస్థ బీటలు వారిపోయింది.వృద్ధాప్యంలో కొడుకు కన్నా ఇంటి ముందు శునకం పెంచుకోవడం బెటర్ అనే మైండ్ సెట్ లో ఓల్డ్ ఏజ్ పేరంట్స్ ఉంటున్నారు. పొరపాటున ఆడపిల్లల కన్నా తల్లి దండ్రులు కూడా అటు అల్లున్ని పంచన చేరలేక చేరినా కూడా అక్కడ అడ్జెస్ట్ కాలేక మానసిక వేదనతో కుమిలి పోతున్నారు.ఇక ఇద్దరు కొడుకులు ఇద్దరు కూతుళ్లు ఉన్న ఇంట్లో పేరెంట్స్ బాధ వర్ణనాతీతం ఆస్తుల పంచాయతీలు ఒక వైపు ఆదరణ లేక వృద్ధ పక్షులు ఒకరికి ఒకరై ఓదార్చు కుంటు దేవుడు ఎప్పుడు తీసుకు వెళ్తాడా? అని ఎదిరి చూస్తున్నారు! పదేళ్లు ఎత్తుకొని కాలికి ముల్లు అంటకుండా పెంచిన పిల్లలు సంపాదన పరులు అయ్యాకా తల్లి దండ్రులకు మంచి చెప్పులు కూడా కొనివ్వని దౌర్భాగ్య పరిస్థితి నేడు కనబడుతుంది.! నాలుగు రోజులు పెద్ద కొడుకు. .నాలుగు రోజులు బిడ్డ దగ్గర ఉంటే వాళ్లకేం తోడి పెడుతున్నారని కొడుకు - కోడళ్ళ వేధింపులతో ఒంటరి జీవనంలో ఇమడలేక....అటు పిల్లలు ఆదరణ కోల్పోయి కళ్ళ వెంట ధారగా కన్నీళ్లు కారుస్తూ ఎవరూ ముందు పోయినా మరొకరికి కష్టం అని భార్యభర్తలు ఒకరికొకరం ఉన్నామని ధైర్యం చెప్పుకుంటూ జీవనం వెళ్ళ బోస్తున్నారు.! చాలా మంది అత్తమామలు కొడుకు కోడలు నుండి ఆదరణ - ఆప్యాయతతో కోరుకుంటారు. చాలా సందర్భాలు వాళ్లకు అది దూరం అవుతుంది. మన ‘ఆధునిక సమా జంలో అత్త మామలు అడ్జెస్ట్ కాలేక పోతున్నారు.ఇదీ చాదస్తం అనే కన్నా ప్రేమ ఎక్కువ వడం అంటే కరెక్ట్! భారతదేశంలోని కొంతమంది కోడళ్లు ఎదుర్కొంటున్న మానసిక, ఆర్థిక సమస్యలు దీని వల్లే తలెత్తుతున్నాయి.అత్త పెత్తనం కోడలు సహించదు.తన కోడలు తన చెప్పు చేతల్లో ఉండాలని కోరుకుంటున్న తల్లి తన కూతురు మాత్రం స్వేచ్ఛ లేదు అని ఆరాట పడుతుంది. మహిళల్లో ఈ ద్వంద వైఖరి వల్లే కోడళు ్ళ శాడిస్ట్ లుగా తయారవుతున్నారు .అత్తమామలతో జీవించడం వాళ్లకు పెద్ద సవాళ్లుగా అనిపి స్తుంది. ఈ తప్పుడు భావాలు అనాదిగా ఉంటూనే ఉన్నాయి. కోడలు బిడ్డ కాదు..అల్లుడు కొడుకు కాదు. అనే మైండ్ సెట్ ఇంకా వందేళ్లు అయినా మారేట్టు లేదు! అత్తగారి - కోడలు మధ్య సంబంధం నిజానికి అందంగా ఉండాలి... కానీ తరచుగా వారి మధ్య ఘర్షణ వాతావరణం, ఆధిపత్య పోరాటం కొనసాగుతూనే ఉంటుంది.ఈ తప్పుడు భావాలు ఇద్దరి మధ్య మంచితనాన్ని నాశనం చేస్తున్నాయి. బహుశా, అత్తమామల జోక్యం, కొడుకు పై పెత్తనం వల్ల తాను స్వాతంత్ర్యం కోల్పోతున్నాననే అభద్రత భావంలో కోడలు ఉంటుంది. ఆ భయాలను ఆమె తల్లి దండ్రులు ఎక్కువ చేయడం వల్ల ఇంట్లో అశాంతి ఎక్కువవుతుంది. తన కుమార్తె తన అత్తమామలతో సుఖంగా జీవించాలని కోరుకునే తల్లి దండ్రులు ఉంటే ఇలాంటి అపశృతులు రావు.కూతురికి ఒక న్యాయం కోడలికి ఒక న్యాయం ఉండాలని కోరుకోవడం వల్లే ఈ అశాంతి!!ఒక కోడలు మరియు ఆమె అత్తగారి మధ్య ఏర్పడే సమస్యలు ‘పోటీ’ పడుతుంటాయి! ఇది వివాహ వ్యవస్థలో చాలా సమస్యలను కలిగిస్తుంది! తల్లి మరియు భార్య ఇద్దరి మధ్య కొడుకు నలిగి పోతాడు.తల్లి కన్నా పెళ్ళమే బెల్లం అనుకున్న మరుక్షణం కొడుకు ఇంటి వైపు తల్లి చూడదు!! అటు తల్లి ఇటు పెళ్ళాం మధ్య మానసిక వేదనకు గురయ్యే పుత్ర రత్నాలు కూడా కోకొల్లలు!!ఈ ఇంటికి నేను మొదటి కోడలును అనే ఇగో తల్లిలో బలంగా ఉంటుంది. 35 సంవత్సరాలకు క్రితం ఈ ఇంటి పరువును నిలబెట్టాను.అలా నువ్వు అణిగి మణిగి ఉండాలని అత్తా కోరుకోవడంలో తప్పు లేదు కానీ ఆనాటి అత్తలు వేరు ఈ నాటి కోడళ్ళు వేరు! ఆనాటి అత్తలకు కావాల్సిన అస్తి ఉండేది.దానికి చూసుకోవడానికి కోడలుకు ఇంటి బాధ్యత అప్పగించేది. అయిన ఆనాటి అత్త కోడళ్ళు మధ్య కూడా అభిప్రాయ బేధాలు ఉండేవి.ఇంటి నిండా పనిమనుషులు ఉన్నారు. కాబట్టి ఇంటి గుట్టు బయట పడలేదు. ఇప్పుడు అలా కాదు కోడళ్ళు సంపాదన పరులు అయ్యారు. అత్త కొంగు పట్టుకు తిరగాలి అంటే ఏ కోడలు ముందుకు రాదు! ఇప్పుడు కట్నా కానుకల కన్నా స్వేచ్ఛ జీవితం,కోరుకుంటున్న ఈ తరం జంటల వల్ల మానవ సంబంధాలు ఆప్యాయతలు గంగలో కలిసి పోయాయి. మనవలతో అడుకొనివ్వని కోడళ్ళు. ఆతి గారాబం చేయవద్దని చెప్పే కొడుకుల వల్ల తాత మనవలు ఆత్మీయత మసి బారి పోయింది! కొత్తగా పెళ్లయిన వధువులు తమకు ఇష్టమైన దుస్తులను ధరించడానికి, లేదా వారి తల్లిదండ్రులను ఎప్పుడు తన దగ్గరకు వచ్చి పోతుండాలి అని కోరుకుంటుంది తప్పా అత్తా మామలను ఆదరించాలని అనుకోక పోవడం వల్లే అత్త కోడళ్ళ మధ్య బాగా గ్యాప్ పెరిగిపోతుంది! ఒక వేళ కొడుకు ఇంటికి వెళితే ఆలస్యంగా నిద్ర లేచిన కోడలు. చెప్పులు వేసుకొని ఇంట్లో తిరిగే కోడలు.పూజలు పునస్కారాలు లేకుండా, స్నానం ఆచరించకుండానే వంటింట్లో దోసెలు వేసే కోడళ్ళ పనితీరు వంట బట్టలేక ఏదైనా మాట అత్త గారు అంటే తాను స్వేచ్ఛలేని పంజరంలో చిలుకను అయ్యాయని ఏడుస్తూ బెడ్ రూంలో అలక పాన్పు ఎక్కుతున్న సుందరాంగి మాటలు విని తల్లి పై కోపగిస్తున్న కొడుకుల ప్రవర్తన వల్ల కూడా ఉమ్మడి కుటుంబ వ్యవస్థ బీటలు వారిపోతుంది!! అత్తమామలు కొడుకు ఇంటికి వస్తె హై-సెక్యూరిటీ జైలులో బంధించి నట్టు కోడలు ఫీలు అవుతుంది. అత్త ‘నియమాలు’ కొడలుకు నచ్చవు.కోడలు తీరు అత్తకు నచ్చదు.పిల్లల యొక్క ఏకైక బాధ్యత ఎలా కోడలు తీసుకుంటుందో అత్తమామలతో కలిసి జీవించడం కూడా బాధ్యత అనుకునే కోడళ్ళు ఈ కాలంలో చాలా తక్కువ! వృద్ధ అత్తమామలతో కలిసి జీవించడం ప్రతి కోడలికి ఎంతో విజ్ఞాన దాయకం., ఎందుకంటే వారి ప్రతి చిన్న విషయం పట్ల శ్రద్ధ వహించడం వాళ్ళు చేస్తారు.తెలివైన కోడలు అయితే అత్తా మామలతో ప్రేమగా ఉంటే సగం పనిభారం తగ్గినట్టే! అత్త గారే వంట చేస్తుంది.మామ గారే పిల్లలను బడికి పంపే బాధ్యత తీసుకుంటారు.కానీ వంటింట్లో ఏదో దోచుకుపోతుంది అని భయపడి కిచెన్లోకి రానివ్వని కోడళ్ళు. కోడలు ఇంట్లో సమకూర్చిన ప్రతి వస్తువు తన కూతురు ఇంట్లో ఉండాలని అనుకునే అత్తల వల్ల ఈ గ్యాప్ ఎక్కువవుతూనే ఉంది! భారతదేశంలో పవిత్రమైన కర్తవ్యంగా అత్త కోడళ్ళు ఉండాలి. కానీ ఈ తరం కోడళ్ళ లో మార్పు వస్తేనే కుటుంబ వ్యవస్థ మళ్ళీ చిగురిస్తుంది. అంటున్న గోదల శ్రీనివాస రెడ్డి.

# తల్లి మరణం తట్టుకోలేక కొడుకు ఆత్మహత్య





**నారాయణఖేడ్** .మెదక్ జిల్లా పెద్ద శంకరం పేట విషాదం చోటు చేసుకుంది.వలస వెళ్లిన కుటుంబం లో కుటుంబ కలహాలతో తల్లి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సమాచారం విని కొడుకు తల్లి శవాన్ని చూడకుండానే కొడుకు తన స్వగ్రామం కు వచ్చి గ్రామ శివారులో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మెదక్ జిల్లాలో చోటుచేసు కుంది.పెద్ద శంకరంపేట మండలం మక్తలక్ష్మా పూర్‌కు చెందిన దంప తుల మధ్య వివాదం చెలరేగగా భర్తతో గొడవపడి హైదరాబాద్‌లో ఉరివేసుకుని భార్య బేతమ్మ (45) ఆత్మహత్య చేసుకుంది.తల్లి మృతి తట్టుకోలేక కుమారుడు ప్రవీణ్ పెద్ద శంకరంపేట్ మండల్ కోలపల్లి వద్ద చెట్టుకు ఉరివేసుకుని ప్రాణాలు తీసుకున్నాడు. బేతమ్మ బతుకుదెరువు కోసం కొన్నేళ్ల క్రితం భర్తతో కలిసి హైదరాబాద్ కు వలస వెళ్లినట్లు సమాచారం.కుటుంబ కలహాలతో భార్య భర్తల మధ్య గొడవ జరుగగా హైద్రాబాద్ లోని బొరంపేట్ లో బేతమ్మ (45)ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య కు పాల్పడింది.ఇట్టి సమాచారం విన్న కుమారుడు తల్లి శవాన్ని చూడకు ండానే ప్రవీణ్ తన స్వగ్రామాము మక్త లక్ష్మపూర్ కు వచ్చి కొలపల్లి వద్ద చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్య కు గల కారణాలపై పోలీసులు విచారణ చేపట్టి కేస్ నమోదు చేసుకొని దర్యాప్తు నిర్వహిస్తున్నారు.తల్లి శవం గాంధీ ఆసుపత్రిలో ఉండగా కొడుకు శవం జోగిపేట్ లో పోస్ట్ మార్టం నిమిత్తం ఉన్నాయి.తల్లి కొడుకు మృతి తో బంధువుల రోదనలు మిన్నంటాయి.

# సీతారాం ఏచూరికి ఆశయాల ఘన నివాళులు

## సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం




**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు12:** సిపిఎం పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ సీతారాం ఏచూరి రెండవ వర్ధంతిని ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ల గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించినారు.ఈ సందర్భంగా వేముల బిక్షం మాట్లాడుతూ భారత రాజకీయాల్లో తనదైన ముద్ర వేసి 2024 పార్లమెంట్ ఎన్నికలకు ముందు చెల్లాచెదురుగా ఉన్న బిజెపి యేతర పార్టీలన్నింటినీ ఐక్యం చేయడంలో ఇండియా కూటమికి శ్రీకారం చుట్టడంలో కీలకపాత్ర పోషించిన బహుముఖ ప్రజ్ఞాశాలి,గొప్ప రాజకీయ ఆర్థికవేత్త, మార్క్సిస్టు,లెనినిస్ట్,ఒక సిద్ధాంత వేత్త సీతారాం ఏచూరిని కోల్పోవడం భారత రాజకీయాలకు తీరని నష్టం. గత 12 సంవత్సరాలుగా దేశాన్ని,దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న మతోన్మాద ఎజెండాకు ఎదురు నిలిచి పోరాడుతూనే దేశంలో కమ్యూనిస్టు పార్టీలను ఐక్యం చేసే కృషిచేసిన కమ్యూనిస్టు మేధావి సీతారాం ఏచూరి.1970 దశకంలో విద్యార్థి రాజకీయాల్లో ప్రవేశించి. క్రమక్రమంగా విద్యార్థి యువజన సంఘాలకు జాతీయస్థాయిలో నాయకత్వం వహించి నాటి భారత ప్రధాని ఇందిరాగాంధీని అతి చిన్న వయస్సులో 1983లో ఎదురెల్లి వారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన దిశాలి. సిపిఎం కేంద్ర కమిటీ లోకి చిన్న వయస్సులో ఎదిగిన వారి పోరాట పటిమ నేటి తరానికి స్ఫూర్తి.సనాతన ధర్మాన్ని ఆచార సాంప్రదాయాలను పాటించే నేపథ్యం గల బ్రాహ్మణీయ కుటుంబం నుండి వచ్చిన వాటిని పటాపంచలు చేసి పేదలు వ్యవసాయ కార్మికులు కష్టజీవులు కార్మికుల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసి 50 ఏళ్ల పాటు వెనుదిరగకుండా దేశ రాజకీయాల్లో కీలక నేతగా ఎదిగిన వారి జీవితం నేటి యువతకు ఒక గొప్ప ఆదర్శం. తెలుగు,ఇంగ్లీషు,మలయాళం, బెంగాలీ లాంటి ఉర్దూ భాషల్లో తనకున్న ప్రావీణ్యం వారిని ప్రపంచ రాజకీయాల్లో కీలక నేతగా మార్చింది. నేపాల్ మావోయిస్టు పార్టీ ఆయుధాలను వదిలి పార్లమెంటరీ రాజకీయాల్లో ప్రవేశించే విషయంలో వారి సలహాలు సూచనలు తీసుకొని ముందుకు సాగిందనేది ప్రపంచానికి తెలిసిన ఒక బహిరంగ వాస్తవం.భారత పార్లమెంట్లో రాజ్యసభకు రెండు పర్యాయాలు ఎన్నికైన వారు పోషించిన పాత్ర వారికి గొప్ప పార్లమెంటరీ నాయకుడిగా అవార్డులు ఇచ్చిన సందర్భంలో విపక్ష పార్టీల నేతలు వారి కోసం మాట్లాడిన మాటలు వారి దార్శనికతను పోరాటపటిమను గుర్తు చేస్తున్నాయి ఉత్తమ పార్లమెంటేరియన్గా రాజకీయవేత్తగా కాకుండా పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను ఎండగడుతూ అనేక పుస్తకాలు రచించిన ఒక గొప్ప నాయకుడు కమ్యూనిస్టు ఉద్యమాలకు ఎవరు తీర్చలేని నష్టం వారి ఆశయాలను ఆదర్శాలను ముందుకు తీసుకెళ్లే తరాలను తయారు చేయడమే వారికి ఇచ్చే ఘన నివాళులు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి వార్డ్ నెంబర్ తుమ్మలగూడెం యాదయ్య, ఉప సర్పంచ్ హనుమంతుల రమేష్, వార్డ్ నెంబర్ కన్నబోయిన అంజయ్య, సీనియర్ నాయకులు భాషా బోయిన రాములు, మరి పెల్లి మల్లయ్య, మారుపాక సత్తయ్య, భాష బోయిన ఐలయ్య, బుగ్గయ్య, కే మచ్చగిరి, ఎస్ ఆగయ్య, ఎం వీరయ్య, జి రవి, బి రాకేష్, గణేష్, బి సిద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆకుల లింగయ్య గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి



**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు12:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపాలిటీ బుజిలాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షులు ఆకుల రవి గౌడ్ తండ్రి ఆకుల లింగయ్య గౌడ్ అకస్మాత్తుగా మరణించిన విషయం తెలుసుకున్న యాదాద్రి భువనగిరి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర మాజీ ఆయిల్ ఫెడ్ చైర్మెన్ కంచర్ల రామకృష్ణా రెడ్డి లింగయ్య గౌడ్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు సామ పద్మారెడ్డి, చెడిపెల్లి రఘుపతి,పంజాల మహేందర్,మలిపెద్ది మల్లారెడ్డి, పసునూరి యాదయ్య, చేతరాసి చంద్రయ్య,చెడిపెల్లి మల్లేష్,దయ్యాల బీరయ్య, పంగ యాదగిరి, గణెవేని నర్సయ్య,గుగ్గిళ్ళ వెంకన్న, చుక్క సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# అండర్ 17 జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన భైరి చండీశ్వర్



**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు12:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం విఆర్ జూనియర్ కళాశాల విద్యార్థి భైరి చండీశ్వర్ క్రీడల్లో విశేష ప్రతిభ కనబరిచి అండర్-17 జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కబడ్డీ, వాలీబాల్ విభాగాల్లో జిల్లా స్థాయికి ఎంపిక కావడంతో పాటు, 100 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం, 200 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకువచ్చారు. చండీశ్వర్ సాధించిన విజయాల పట్ల విఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నాళం అయ్యప్ప, వైస్ ప్రిన్సిపాల్ రాజు హర్షం వ్యక్తం చేసి, విద్యార్థిని అభినందించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరచడం అభినందనీ యమని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలోఅధ్యాపకులు పరుశరాములు, లావణ్య, మధుసూదన్, వీరచారి, కమలాకర్, సునంద, కృష్ణ, ఉప్పచారి, రమేష్, ఇందిరా, లావణ్య ,నమీర జాస్మిన్, ఆంజనేయులు, సింధు, నర్మద, తదితరులు పాల్గొని భైరి చండీశ్వర్‌ను అభినందించారు.

## ఎంపీ రఘునందన్ రావు,కలెక్టర్ హైమావతి చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న ఉపాధ్యాయుడు యామ రాజు



లిసిద్దిపేట జిల్లా మీడియా టుడే బ్యూరో ఁ 12.09.2026

సిద్దిపేట జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ భవన్లో జిల్లా విద్యాధికారి రమేష్ గారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందజేత మహోత్సవంలో భాగంగా మెదక్ పార్లమెంట్ సభ్యులు గౌరవ శ్రీ మాధవనేని రఘునందన్ రావు గారు మరియు గౌరవ జిల్లా కలెక్టర్ శ్రీమతి హైమావతి గారుల చేతుల మీదుగా కట్కూరు గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు యామ రాజు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. ప్రస్తుతం ఉపాధ్యాయుడు రాజు నంగునూర్ మండలం పాలమాకుల ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా యంపి రఘునందన్ రావు మాట్లాడుతూ అవార్డు గ్రహీతలను మరియు ఉపాధ్యాయులను ఉద్దేశించి ఇటీవల కేంద్ర ప్రభుత్వం వందేమాతర గీతాన్ని జాతీయ గీతంగా చట్టం చేసినందున జనగణమనతో పాటు పూర్తిస్థాయి వందేమాతరం గీతాన్ని ఆలపించేటట్లు అవగాహన కల్పించాలని, ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువ మంది పేద విద్యార్థులు ఉంటారని వారికి నాణ్యమైన విద్యా బోధన చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనదని రాష్ట్రంలో సిద్దిపేట జిల్లా విద్యారంగంలో ముందుండేటట్లు కృషి చేయాలని,అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు పుష్టికరమైన భోజనం అందేటట్లు చూడాలని అన్నారు. అవార్డు అందుకున్న అనంతరం ఉపాధ్యాయుడు యామ రాజు మాట్లాడుతూ 18 ఏళ్ల ఉపాధ్యాయ సర్వీసులో పాఠశాలల బలోపేతానికి, నిబద్ధతతో విద్యా బోధనకు కృషి చేశామని, జిల్లా ఉత్తమ అవార్డు అందుకోవడం ఉపాధ్యాయ వృత్తిలో మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత కార్పొరేషన్ చైర్మన్ గూడూరి శ్రీనివాస్ గారు,˺ ఎక్టోరియల్ అధికారులు రామస్వామి, నర్సింహులు, ఆయా మండలాల విద్యాధికారులు రాజ ప్రభాకర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి ప్రభుదాస్, మహతిలక్ష్మి లతో పాటు డిఇఓ కార్యాలయ పర్యవేక్షకులు నదిత, రాజేశ్వరి ఆయా ఉపాధ్యాయ సంఘాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులతో పాటు అవార్డు గ్రహీతల కుటుంబ సభ్యులు మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ విమోచన జైత్రయాత్రలో భాగంగా బాలాపూర్ నుంచి చార్మినార్ కు బైక్ ర్యాలీ

బాలాపూర్(మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 12 న్యూస్

తెలంగాణ గడ్డపై స్వేచ్ఛా పతాకం ఎగిరిన చారిత్రాత్మక ఘట్టాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న “తెలంగాణ విమోచన జైత్రయాత్ర” కార్యక్రమంలో భాగంగా బాలాపూర్ శివాజీ చౌక్ నుంచి చారిత్రాత్మక చార్మినార్ వరకు బైక్ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా చారిత్రాత్మక వారసత్వాన్ని, తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ ఈ బైక్ ర్యాలీ చేపట్టారు. బాలాపూర్ శివాజీ చౌక్ నుంచి ప్రారంభమైన ర్యాలీ ప్రధాన రహదారుల మీదుగా చార్మినార్ వైపు కొనసాగింది. ర్యాలీలో పలువురు నాయకులు, కార్యకర్తలు, యువత ఉత్సాహంగా పాల్గొని తెలంగాణ విమోచన చరిత్రను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆర్.ఆర్. జిల్లా రూరల్ మాజీ ఉపాధ్యక్షులు గుర్రం మల్లా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ విమోచన చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తెలంగాణ కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. తెలంగాణ విమోచన జైత్రయాత్ర సందర్భంగా నిర్వహించిన బైక్ ర్యాలీ ఉత్సాహ భరిత వాతావరణంలో కొనసాగింది. ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణ చరిత్ర, పోరాట స్ఫూర్తిని ప్రజల్లో మరింతగా చాటిచెప్పే ప్రయత్నం చేశారు. గుర్రం మల్లా రెడ్డిమాజీ ఉపాధ్యక్షులు, ఆర్.ఆర్. జిల్లా రూరల్



## తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ధర్నా




బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 12 న్యూస్

తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు క్యారగారి శ్రీధర్ గారి ఆధ్వర్యంలో ఈ ధర్నా చేపట్టారు. ఇటీవల శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ గారిపై బీఆర్ఎస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమైన శాసనసభ స్పీకర్ పదవిని గౌరవించాల్సిన బాధ్యత ప్రతి రాజకీయ పార్టీపై ఉందన్నారు. స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, ఇలాంటి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బాధ్యులు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు. అలాగే మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, ప్రస్తుత మరియు మాజీ సర్పంచులు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. బీఆర్ఎస్ నాయకుల అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనడంతో తుక్కుగూడలో రాజకీయ వాతావరణం వేడెక్కింది.

## గంగారం గ్రామపంచాయతీ మునవత్తు దేవా KLR ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిక

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 12 న్యూస్,

మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకూ బలం పెరుగుతోంది. గంగారం గ్రామపం చాయతీకి చెందిన మునావత్ దేవా ఈరోజు మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (ఖూ=) సార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మునావత్ దేవాకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తూ, పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజా సమస్యల పరిష్కారానికి చేస్తున్న కృషికి ఆకర్షితులై పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని పార్టీ నాయకులు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కుటుంబంలోకి మునావత్ దేవాను ఆహ్వానిస్తూ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. గంగారం గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.



## రేపు జరగనున్న పత్రిక మరియు ఎలక్ట్రానిక్ మీడియా సమావేశాన్ని జయప్రదం చెయ్యండి



సూర్యాపేట / హుజూర్ నగర్, సెప్టెంబర్ 12. మీడియా టుడే : హుజుర్ నగర్‌లో వర్తక సంఘం కార్యాలయం వద్ద రేపు జరగనున్న పత్రిక మరియు ఎలక్ట్రానిక్ మీడియా సమావేశాన్ని జయప్రదం చేయాలని హుజూర్ నగర్ ఎలక్ట్రానిక్ మీడియా తెలిపింది. శనివారం ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం శక్తి న్యూస్ కార్యాల యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా అన్ని న్యూస్ చానల్స్ ప్రతినిధులు పాల్గొన్నారు. జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ యూనియన్లకు అతీతంగా కలసి పనిచేయాలని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం రేపు వర్తక సంఘం కార్యాలయం వద్ద ఉదయం 10 గంటల కు నిర్వహిస్తున్న పత్రిక మరియు ఎలక్ట్రానిక్ మీడియా సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు దొంతగాని రాజా రమేష్, బోజనపల్లి నాగేశ్వర రావు, త్రిపురం రమేష్ రెడ్డి, పొట్ట లక్ష్మణ్, పాలెల్లి నరేష్, తండు వెంకన్న గౌడ్, తండు నరేష్,లింగం మధు, యరబోలు వెంకట్ రెడ్డి, ఆతుకూరి వెంకటేష్, కాంపాటి సందీప్, రుద్రపంగు శ్యామ్, కొమ్ము మహేష్, పలిశెట్టి నరసింహ నాయుడు,నారప రెడ్డి, వెచ్చ సందీప్, అంజన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత మార్గంలో ఉత్సవాలు జరుపుకోవాలి- సబ్ కలెక్టర్




మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 12): గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణ ంలో ఆనందోత్సవాల మధ్య శాంతియు తంగా నిర్వహించుకోవాలని సబ్ కలెక్టర్ సలోని చెబ్రా సూచించారు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో శుక్రవారం సాయంత్రం హాల్లో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ ఉత్సవాల సందర్భంగా అన్ని వర్గాల ప్రజల పరస్పర సహకారంతో వ్యవహరించాలని సూచించారు. సమావేశంలో ముస్లిం మత పెద్దలు, హిందూ సంఘాల నాయకులు, పోలీసు అధికారులు, గణేష్ మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.


## ఆలేరు పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ చింతకింది మురహరికి ఘన సన్మానం



మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు12:

పారంపర్య వైద్య మహా సంఘం ఆధ్వర్యంలో నిరంతర వైద్య విజ్ఞాన సదస్సు ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా డాక్టర్ చింతకింది మురహరికి వారి సేవలను గుర్తించి అవార్డు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆలేరు పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించడం జరిగింది.

## శ్రీ రామకృష్ణపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న గణేష్ నేతకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 12 న్యూస్

శ్రీ రామకృష్ణపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న గణేష్ నేత అన్న గారి జన్మదినం సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్స్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ గారు, మాజీ వార్డ్ మెంబర్ జంగారెడ్డి గారు కలిసి పున్న గణేష్ నేత అన్నను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పున్న గణేష్ నేత చేస్తున్న కృషిని నాయకులు ఈ సందర్భంగా అభినందించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ, పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తూ ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు. ఈ జన్మదినం ఆయన జీవితంలో మరిన్ని విజయాలకు నాంది కావాలని, భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో ప్రజలకు సేవ చేయాలని శుభాకాంక్షలు తెలిపారు.

## సంతోష్ రెడ్డి జ్ఞాపకార్థం మట్టి వినాయకుల ఉచిత పంపిణీ



మీడియా టుడే సెప్టెంబర్ 12

కౌడిపల్లి: మాజీ సర్పంచ్ చిలుముల వెంకటేశ్వర రెడ్డి తన కుమారుడు కీర్తిశేషులు సంతోష్ రెడ్డి జ్ఞాపకార్థం మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. కౌడిపల్లిలోని సంగమేశ్వర టిఫిన్ సెంటర్ వద్ద మట్టి వినాయకులను ఉచితంగా అందుబాటులో ఉంచారు. భక్తులు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మట్టి వినాయక విగ్రహాలను తీసుకెళ్లాలని కోరారు. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎలాంటి సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నానని ఈ విధంగా తెలియజేశారు

## ఓటర్ల నిర్ధారణ ప్రక్రియలో తీవ్ర జాప్యం

**గంటల తరబడి ఓటర్ల నిరీక్షణ**

**- అధికారుల అలసత్వంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహిళలు, ఓటర్లు**

**- స్పందించాలని వరంగల్ జిల్లా ప్రచార కార్యదర్శి బాల్నే జగన్ డిమాండ్**



నర్సంపేట, సెప్టెంబర్ 12: (మీడియా టుడే)

నర్సంపేట పట్టణ మున్సిపాలిటీ పరిధిలో ఓటర్ల సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ అధికారుల నిర్లక్ష్యం కారణంగా తీవ్ర జాప్యంతో సాగుతోందని వరంగల్ జిల్లా ప్రచార కార్యదర్శి బాల్నే జగన్ ఆరోపించారు. గత కొన్ని నెలలుగా ఓటు నమోదు కార్యక్రమంలో భాగంగా నమోదైన వివరాల్లో తప్పులు దొర్లడంతో, సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీ చేయడం జరిగింది. ఓటు నిర్ధారణ కోసం స్థానిక వాసవి కళ్యాణ మండపంలో గత కొన్ని రోజులుగా సర్టిఫికెట్ వెరిఫికేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఈరోజు బి.ఎల్.ఓల సూచన మేరకు ఉదయం 10 గంటలకే నోటీసులు అందిన ఓటర్లు వాసవి కళ్యాణ మండపానికి చేరుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం 4 గంటలు దాటుతున్నప్పటికీ సంబంధిత ఎమ్మార్వో రాకపోవడంతో, సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన ఓటర్లు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. చిన్న పిల్లలతో వచ్చిన మహిళలు రోజంతా గంటల తరబడి వేచి చూడాల్సి రావడంతో తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాల్నే జగన్ మాట్లాడుతూ.. వార్డుల వారీగా బి.ఎల్.ఓలు ఓటర్లకు ఒక నిర్దిష్టమైన సమయాన్ని కేటాయించి, ఆ సమయానికే వచ్చేలా ప్రణాళిక రూపొందిస్తే ప్రజలకు ఈ ఇబ్బందులు తప్పుతాయని సూచించారు. ఇకనైనా సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, ఓటర్లకు ఇబ్బంది కలగకుండా వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

# మట్టి గణపతి విగ్రహాలనే ప్రతిష్ఠించండి

## - నల్లకుంట ఇన్స్పెక్టర్ ూనూ మారుతి ప్రసాద్




**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 12:**
వినాయక చవితి పండుగను, భక్తి శ్రద్దలతో, సంప్రదాయాలతో, పర్యావరణాన్ని కాపాడుకుంటూ జరుపుకుందామని నల్లకుంట ఇన్స్పెక్టర్ మారుతి ప్రసాద్ పిలుపునిచ్చారు. నల్లకుంట సిటిజన్స్ అసోసియేషన్ చీజూ, హైదరాబాద్ సిటిజన్స్ ఫోరం ఎజఖీ ఆధ్వర్యంలో ఈరోజు నల్లకుంటలో జరిగిన మట్టి గణపతుల ఉచిత పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మారుతి ప్రసాద్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను ప్రతిష్ఠించడం వలన నగరంలో హుస్సేన్ సాగర్ మరియు చెరువులు, కుంటలు కాలుష్యానికి గురవుతున్నాయని, పర్యావరణానికి హానికరం కాని మట్టి గణపతి విగ్రహాలనే ప్రతిష్ఠించాలని పిలుపు నిచ్చారు. నగరంలో వైభవంగా నిర్వహించుకొనే "వినాయక చవితి" పండుగ సందర్భంగా అందరూ ఇండ్లలోనూ, అపార్ట్‌మెంట్స్, కాలనీ, బస్తీలలో సామూహికంగాను మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించాలని అన్నారు. కార్యక్రమంలోచీజూ అధ్యక్షులు వి మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి మోహన్ నాయుడు, పి శ్రీనివాసరావు, ఎజఖీ ప్రధాన కార్యదర్శి కె.వీరయ్య, రామకృష్ణారావు, రాజీవ్ కుమార్, డాక్టర్ అమర్నాథ్, సత్యనారాయణ, కృష్ణ బాబు, కిరణ్, గోపాల్, శివకుమార్, వినోద్, సుకుమార్, నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కులగణన చేపట్టకపోతే బిజెపిని గద్దె దించేందుకు బీసీలు ఐక్యం కావాలి

**బీసీ నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి.**



**సూర్యాపేట / హుజూర్ నగర్, సెప్టెంబర్ 12. మీడియా టుడే :**
దేశంలో చేపడుతున్న జనగణలలో ఎస్సీ ఎస్టీలతోపాటు బీసీ కుల గణన కూడా తప్పనిసరిగా చేర్చాలని అందుకు బిజెపి సిద్ధపడకపోతే బిజెపిని గద్దె దించేందుకు రాజకీయాలకతీతంగా బీసీలు ఐక్యమైవాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు బీసీలకు విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన హుజూర్ నగర్ లోని బీసీ భవన్ లో బీసీ ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ.. ఖచ్చితమైన జనాభా లెక్కలు తేలితేనే బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో దామాషా ప్రకారం న్యాయం జరుగుతుందని, కులగణన లో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని, రాష్ట్ర జనాభాలో బీసీలు 56% ఉన్నారని తేలిందని, అసెంబ్లీలో తీర్మానం చేసిన విధంగా బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు కేంద్రం సహకరించాలని, షెడ్యూల్ 9 లో బీసీ రిజర్వేషన్ బిల్లు చేర్చి బీసీలకు న్యాయం చేయాలని, ఎస్సీ ఎస్టీల మాదిరిగానే ఓబీసీలకు ప్రత్యేక రాజ్యాంగ రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దేశంలోని 80 కోట్ల మంది బీసీల జీవితాలతో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఆడుకుంటుందని తక్షణమే బీసీ కుల గణన చేపట్టి ప్రశ్నవళి లో ఓబీసీ కాలం చేర్చకపోతే బిజెపి పార్టీ చావు దెబ్బ తినడం ఖాయమని ఇప్పటికే దేశవ్యాప్తంగా బిజెపి పట్ల విద్యార్థుల్లో యువకులలో వారి తల్లిదండ్రుల్లో ముఖ్యంగా రైతాంగంలో కార్మిక చట్టాలను రద్దు చేసినందుకు కార్మిక వర్గంలో ఉపాధి హామీ ఎత్తివేసేందుకు ప్రయత్నం చేస్తున్నందున వ్యవసాయ కార్మికుల్లో బిజెపి పట్ల తీవ్ర అసహనంతో అసంతృప్తితో ఉన్నారని, ఇటీవల కేంద్రం విడుదల చేసిన 40 ప్రశ్నల గెజిట్ రద్దుచేసి జాతీయస్థాయిలో అఖిలపక్ష పార్టీలు బీసీ సంఘాల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి ఆ తర్వాత జన గణన ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జక్కుల రమేష్ మరియు జక్కుల రమణ ఉన్నారు.

# కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయాలు ముందుకు తీసుకెళ్దాం




**నడిగూడెం, సెప్టెంబర్ 12(మీడియా టుడే)-:**
సూర్యాపేట జిల్లా నడిగూడెం మండల కేంద్రం లో ఈరోజు జరిగిన సిపిఎం పార్టీ పూర్వ జాతీయ కార్యదర్శి, కామ్రేడ్ సీతారాం ఏచూరి 2వ.వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సిపిఎం మండల కార్యదర్శి బెల్లకొండ సత్యనారాయణ, సింగిల్ విండో డైరెక్టర్ బీరవల్లి సుధాకర్ రెడ్డి , లతీఫ్ బాబు, పిచ్చయ్య, శాఖ కార్యదర్శి రేశీటాల శ్రీను, బొడ్డు బాలకృష్ణ, కందుల సంజీవరావు, మీట్టకడుపుల శ్రీను, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# ఎర్రవల్లిలో దళితులపై బీఆర్ఎస్ వివక్ష

**పసుపు నీళ్లతో శుద్ధిపై దళిత కాంగ్రెస్ నాయకులు ఫైర్**

**దళితులు నడిచిన దారిలో పసుపు నీళ్లు, పాలతో శుద్ధి - అవమానకరమన్న దళిత సంఘాలు**

**లక్ష డప్పులతో ఫామ్ హౌస్ ను ముట్టడిస్తామని హెచ్చరిక**

**గజ్వేల్ సెప్టెంబర్ 12 మీడియా టూ డే**
ఎర్రవల్లి ఫామ్ హౌస్ వద్ద దళితులు డప్పులతో ముట్టడించిన అనంతరం వారు నడిచిన దారిలో బీఆర్ఎస్ నాయకులు పసుపు నీళ్లు పాలతో శుద్ధి చేయడంపై దళిత కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. గజ్వేల్ లో శనివారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల ఓట్లు కావాలి కానీ దళితులంటే కేసీఆర్ కు, బీఆర్ఎస్ పార్టీకి నచ్చదని విమర్శించారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని నమ్మించి మోసం చేసిన ఘనత కేసీఆర్ దేనని అన్నారు. కేసీఆర్ మూడు సార్లు గజ్వేల్ ఎమ్మెల్యేగా గెలిచినా ప్రజా సమస్యలు పట్టించుకోలేదని, ఓట్లప్పుడే వచ్చి మీటింగ్ పెట్టి వెళ్తున్నారని ఆరోపించారు. ఫామ్ హౌస్ దగ్గర పసుపు నీళ్లు చల్లిన బీఆర్ఎస్ నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళితులకు మేలు చేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, దళిత నాయకుడికి స్పీకర్ పదవి ఇస్తే బీఆర్ఎస్ నేతలు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. 10 ఏళ్ల పాలనలో దళితులకు ఏ మేలు చేయలేదని విమర్శించారు. ఇకపై దళితులను చిన్నచూపు చూస్తే సహించేది లేదని, మొన్నఎ 1000 డప్పులతో వచ్చామని, రానున్న రోజుల్లో లక్ష డప్పులతో కేసీఆర్ ఫామ్ హౌస్ ను ముట్టడిస్తామని, బీఆర్ఎస్ పార్టీని బొందపెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ దళిత నాయకులు రిమ్మనాగూడ సర్పంచ్



మల్కగళ్ల కరుణాకర్, వైస్ ప్రెసిడెంట్ పోతగల రవి, జిల్లా కార్యదర్శి సొక్కం సురేష్, వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ మోహన్,కుకునూర్ పల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షులుకర్రోల ప్రవీణ్,వీరేష్,గడ్డం నవీన్, అశోక్, మల్లేష్,సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య రక్షణే 'పోషణ మాసంలక్ష్యం

**గానుగబండలో ఘనంగా ఇంటింటి అవగాహన ప్రచారం**

**అంగన్వాడీ టీచర్ పోకల వెంకమ్మ**



**గరిడేపల్లి:సెప్టెంబర్ 12: మీడియా టుడే:**
దైనందిన జీవితంలో ఆహార అలవాట్ల పట్ల సరైన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఆయుష్షు పొడిగించుకోవడంతో పాటు జీవితాంతం సంపూర్ణ ఆరోగ్యంతో ఉండవచ్చని అంగన్వాడీ టీచర్ పోకల వెంకమ్మ తెలిపారు. 'పోషణ మాసం' కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గానుగబండ గ్రామంలో శనివారం విస్తృత అవగాహన సదస్సు, ఇంటింటి ప్రచార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.?ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గర్భవతులు, బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టికాహార ప్రాధాన్యతను వివరించారు. స్థూలకాయ నివారణకు జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని, వంటకాల్లో ఉప్పు, నూనె, చక్కెర వినియోగాన్ని వీలైనంత వరకు తగ్గించాలని సూచించారు. ఇంట్లోనే తక్కువ ఖర్చుతో తయారుచేసుకునే మునగాకు పకోడీ, పాలకూర పకోడీ, పల్లిపట్టీ, నువ్వుల ఉండలు వంటి సాంప్రదాయ వంటకాల ద్వారా అత్యధిక పోషకాలు లభిస్తాయని పేర్కొన్నారు.?ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు జంగము అనిత, సత్యవతి, గోవిందమ్మ, ఈద మమత, రెబ్బా మల్లీశ్వరి, జానపటి కామేశ్వరి, సురభి త్రివేణి, షేక్ ఇమాంబి, ఈద అక్కమ్మ, షేక్ సైదాబీ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీపై దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి

**కుక్కడపు వెంకటేశ్వర్లు**

**గరిడేపల్లి: సెప్టెంబర్ 12: మీడియా టుడే:**



బీజేపీపై ఇతర రాజకీయ పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్నిసమర్థవంతంగా తిప్పికొట్టాలని, రాబోయే ఎన్నికల నాటికి పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని బీజేపీ గరిడేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు కుక్కడపు వెంకటేశ్వర్లు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం ఆయన ఆధ్వర్యంలో గరిడేపల్లి మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించడంతో పాటు పార్టీని బలోపేతం చేసేందుకు అనుసరించాల్సిన కార్యాచరణపై చర్చించారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ, కిసాన్, మైనార్టీ, మహిళా మోర్చా, బీజేవైఎం తదితర మోర్చాల అధ్యక్షులను ఎన్నుకున్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని ప్రతి గ్రామంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. రాయినిగూడెంలో బీజేపీ జెండా ధ్వంసం చేసిన ఘటనపై ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్‌తో చర్చించి కేసు పురోగతిని అడిగి తెలుసుకున్నారు. రెండు, మూడు రోజుల్లో పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఎస్ఐ తెలిపినట్లు నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎడవల్లి చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు జనిగల శ్రీనివాస్‌గౌడ్, జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ అనంతు గురువయ్యగౌడ్, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సోమయ్యగౌడ్, సుందరి రమేష్, కాంపాటి రాజు, షేక్ మీరా, నర్సింగ్ నాగసైదులు, రావుల ఆంజనేయులుగౌడ్, నర్సింగ్ వినయ్, బొల్లేపల్లి శ్రీనివాస్‌గౌడ్, గుగులోతు రాజు, అశోక్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇష్ట రాజ్యాంగ బస్సు చార్జీల పెంపు

**లబోదిబోమంటున్న ప్రయాణికులు**


**వరంగల్, సెప్టెంబర్ 12 (మీడియా టుడే):**




తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులు బస్ చార్జీలను ఇష్టరాజ్యంగా పెంచడంతో ప్రయాణికులు లబోదిబోమంటున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. నర్సంపేట నుంచి ఉప్పల్‌కు శుక్రవారం ఉదయం సూపర్ లగ్జరీ బస్సులో రూ.390 టికెట్ తీసుకున్నానని ఓ ప్రయాణికుడు తెలిపారు. అదే రోజు తిరుగు ప్రయాణంలో ఉప్పల్ నుంచి నర్సంపేటకు రూ.560 వసూలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. చార్జీలు పెంచామని సిబ్బంది చెప్పారని తెలిపారు. కనీస సమాచారం లేకుండా 12 గంటల వ్యవధిలోనే రూ.170 అదనంగా వసూలు చేయడమేంటని ప్రశ్నించారు. సామాన్య ప్రయాణికులపై భారం మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఆచరణాత్మక అభ్యాసానికి గీతం పెద్దపీట

**అధునాతన మైక్రోకంట్రోలర్లు, మెషిన్ లెర్నింగ్ పై రెండు రోజుల కార్యశాల**




**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 12 :**
అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల డిమాండ్లనుతీర్చడానికి ఇంజనీరింగ్ విద్యార్థులను సిద్ధం చేయడంలోఆచరణాత్మక, పరిశ్రమ- ఆధారిత అభ్యాసం యొక్క ప్రాముఖ్యతకు హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ప్రాధాన్యం ఇస్తోంది. అందులో భాగంగా, స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ కు చెందిన ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈఈసీఈ) విభాగం అధునాతన మైక్రోకంట్రోలర్లపై మెషిన్ లెర్నింగ్ అనే అంశంపై రెండు రోజుల వృత్తి నైపుణ్యాభివృద్ధి ఆచరణాత్మక కార్యశాలను విజయవంతంగా నిర్వహించింది. సన్సీ రఫ్ , కమ్యూనికేషన్ సిస్టమ్స్ సహకారంతో దీనిని ఏర్పాటు చేశారు. ఈ కార్యశాలలో 80 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇది వారికి అభివృద్ధి చెందుతున్న టైనీ మెషిన్ లెర్నింగ్ రంగంలో లీనమయ్యే, ఆచరణాత్మక అభ్యాస అనుభవాన్ని అందించింది. అనుభవపూర్వక అభ్యాసానికి అధిక ప్రాధాన్యతనిస్తూ రూపొందించిన ఈ కార్యక్రమంలో మెషిన్ లెర్నింగ్ ప్రాథమిక అంశాలు, సెన్సార్ ఇంటర్ ఫేసింగ్, డేటా సేకరణ, డేటాసెట్ సృష్టి, మోడల్ శిక్షణ, మైక్రోకంట్రోలర్లపై మోడల్ అమలు, రియల్-టైమ్ ఇన్ఫరెన్స్, హార్డ్ వేర్ ఇంటిగ్రేషన్ వంటి కీలక భావనలను వివరించారు. ఆచరణాత్మక శిక్షణలో భాగంగా, ఇందులో పాల్గొన్నవారు ఐదు ప్రాక్టికల్ ప్రాజెక్టులను విజయవంతంగా అభివృద్ధి చేసి, అమలు చేశారు. తద్వారా మైక్రోకంట్రోలర్ ప్లాట్ ఫారమ్ లపై మెషిన్-లెర్నింగ్ ఆధారిత అప్లికేషన్లను రూపొందించి, అమలు చేయడంలో విలువైన అనుభవాన్ని పొందారు. ప్రాజెక్టు-ఆధారిత విధానం, సెన్సార్ డేటా సేకరణ, డేటా సెట్ తయారీ నుంచి మోడల్ శిక్షణ, అమలు, హార్డ్ వేర్ అనుసంధానం, రియల్-టైమ్ ఇన్ఫరెన్స్ వరకు గల పూర్తి మెషిన్ లెర్నింగ్ వర్క్ ఫ్లోను విద్యార్థులు అర్థం చేసుకోవడానికి వీలు కల్పించింది. ఈ కార్యశాల, సైద్ధాంతిక భావనలను వాస్తవ ప్రపంచ అనువర్తనాలతో అనుసంధానించడానికి, వేగంగా అభివృద్ధి చెందుతున్న ఎంబెడెడ్ సిస్టమ్స్, కృత్రిమ మేధస్సు (ఏఐ), ఎడ్జ్ కంప్యూటింగ్ రంగాలకు సంబంధించిన ఆచరణాత్మక నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి విద్యార్థులకు ఒక అవకాశాన్ని అందించింది. స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్ వడ్డి, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ ప్రశాంత ఆర్. ముడిమేల ఈ చొరవను ప్రశంసించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్, కార్యక్రమ నిర్వాహకుడు ఎం.నరేష్ కుమార్, సహ నిర్వాహకుడు డాక్టర్ ఎస్.కె. జానీ భాషా ఈ కార్యశాలను సమన్వయం చేశారు.

# ప్రకృతి హితమే పండుగల పరమార్థం

**మట్టి గణపతులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి**



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 12 :**
ప్రకృతి హితమే పండుగల పరమార్థమని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. శనివారం పటాన్ చెరు పట్టణంలోని గాంధీ థీమ్ పార్క్ సర్కిల్‌లో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి పండుగ వెనుక ఓ మహోన్నత లక్ష్యం దాగి ఉంటుందని అన్నారు. ప్రకృతితో మమేకమవుతూ నేల, నీరు, చెట్టు, పుట్ట తదితర ప్రకృతి శక్తులను ఆరాధించడం భారతీయ సంస్కృతిలో భాగమని తెలిపారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని సూచించారు. ప్రతి ఏటా బల్దియా ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా ఈ ఏడాది సుమారు 600 మట్టి వినాయక ప్రతిమలను ప్రజలకు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సహకరించాలని, వినాయక చవితి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో పాటు ప్రకృతి పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ జరుపుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, ఈఈ సురేష్, డిఈ కృష్ణవేణి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, నర్రా బిక్షపతి, పృథ్వీరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అభివృద్ధికి కృషి : ఏపూరి

**కోదాడ, సెప్టెంబర్ 12 (మీడియా టుడే)–:** కోదాడ పట్టణంలో భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఏపూరి సత్య రాజుమాదిగ పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్ లోని బిజెపి కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు నారపరాజు రామచంద్రరావు సమక్షంలో బిజెపిలో చేరారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ నాయకత్వంలో దేశంలోని బడుగు బలహీన వర్గాల వారి సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని కొనియాడారు.. మాదిగల ఆత్మగౌరవం కోసం ఏబిసి వర్గీకరణ చేసిన మహనీయుడు అన్నారు. స్థానిక నాయకులు సహకారంతోపార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.



# రైతుల సమస్యలను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

**మల్లంపల్లి, సెప్టెంబర్ 12 మీడియా టుడే)**



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని జెడీ మల్లంపల్లి టౌన్ అధ్యక్షులు చిదర సంతోష్ విమర్శించారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలతో వ్యవసాయానికి భరోసా కల్పించారని, ప్రస్తుతం రైతులకు సకాలంలో నాణ్యమైన విద్యుత్ అందకపోవడంతో పాటు పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడం, రైతుభరోసా నిధులు ఆలస్యం కావడం, పంట నష్టపరిహారం అందకపోవడం, రుణమాఫీపై అయోమయం, సాగునీరు, విత్తనాలు, ఎరువుల కొరత వంటి సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు. పంటలు కాపాడుకునేందుకు కరెంట్ కోసం రైతులు అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకునే పరిస్థితి లేదని, గతంలో 24 గంటల విద్యుత్ అందించగా ప్రస్తుతం కేవలం 6 గంటల కరెంట్‌తో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి రైతులకు పూర్తి భరోసా కల్పించాలని, నిరంతర విద్యుత్ అందించి పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని, రైతుల సమస్యలపై ప్రశ్నిస్తూ వారి హక్కుల కోసం పోరాడుతామని చిదర సంతోష్ స్పష్టం

# కాంట్రాక్టర్లపై కనికరం కలగదా

**పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి -- శాసనమండలి**

**చైర్మన్‌కు కాంట్రాక్టర్ చందా కుమార్ వినతి**

**ములుగు జిల్లా, సెప్టెంబర్ 12:( మీడియా టుడే)**

అభివృద్ధి పనులు పూర్తి చేసిన కాంట్రాక్టర్లకు రావాల్సిన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించి వారి కుటుంబాలను ఆదుకునేలా చర్యలు



తీసుకోవాలని శాసనమండలి చైర్మన్‌కు ములుగు జిల్లా కాంట్రాక్టర్ చందా కుమార్ వినతిపత్రం అందజేశారు. రహదారులు, తాగునీటి పథకాలు, పాఠశాలలు, భవనాలు, సాగునీటి పనులు తదితర అభివృద్ధి కార్యక్రమాలను అప్పులు చేసి పూర్తి చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు నెలల తరబడి పెండింగ్‌లో ఉండటంతో అధిక వడ్డీల భారం పడుతోందన్నారు. మిషన్ భగీరథ, మన ఊరు--మన బడి, ఎస్‌డీఎఫ్ తదితర పనులు పూర్తి చేసిన కాంట్రాక్టర్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. బిల్లులు ఆలస్యం కావడంతో బ్యాంకు రుణాలు, ప్రైవేట్ అప్పులు, కార్మికులు, సరఫరాదారుల బకాయిలు చెల్లించలేక కాంట్రాక్టర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పూర్తయిన పనుల నాణ్యతను పరిశీలించి, అర్హత ఉన్న బిల్లులను రాజకీయాలకు అతీతంగా వెంటనే చెల్లించేలా ప్రభుత్వంపై దృష్టి సారించాలని శాసనమండలి చైర్మన్‌ను కోరారు. కాంట్రాక్టర్లను అభివృద్ధి భాగస్వాములుగా గుర్తించి వారి కుటుంబాలను ఆదుకునేందుకు తగిన చర్యలు తీసుకోవాలని చందా కుమార్ విజ్ఞప్తి చేశారు.

# జాతీయ లోక్‌అదాలత్‌లో 391 కేసులకు పరిష్కారం

**పరస్పర అంగీకారంతో రాజీ మార్గంలో వివాదాలకు ముగింపు**



**ములుగు, సెప్టెంబర్ 12:( మీడియా టుడే)**

ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు సముదాయ భవనంలో శనివారం జాతీయ లోక్‌అదాలత్‌ను నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న పలు రకాల కేసులను లోక్‌అదాలత్ ద్వారా పరిష్కరించారు.సివిల్, క్రిమినల్, మనీ సూట్, ఇంజక్షన్ సూట్, మ్యాట్రిమోనియల్ వివాదాలు, చెక్ బౌన్స్, మెయింటెనెన్స్, చీటింగ్ తదితర కేసులను కక్షిదారుల పరస్పర అంగీకారంతో రాజీ మార్గంలో పరిష్కరించారు. మొత్తం 391 కేసులకు పరిష్కారం లభించినట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. చందేశ్వరి తెలిపారు.కక్షిదారులు పరస్పర అంగీకారంతో వివాదాలను పరిష్కరించుకోవడం ద్వారా సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు దీర్ఘకాలంగా కొనసాగుతున్న కేసులకు త్వరితగతిన ముగింపు లభిస్తుందని ఆమె పేర్కొన్నారు. లోక్‌అదాలత్ ద్వారా ప్రజలకు సులభమైన, వేగవంతమైన న్యాయ పరిష్కారం అందుతుందని తెలిపారు.

# కెసిఆర్ పరిపాలన స్వర్ణ యుగం

**గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి**

**బీజేపీ కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ లోకి వలసలు గజ్వేల్ లో చేరికల జోరు**



**గజ్వేల్ సెప్టెంబర్ 12మీడియా టూ డే**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలన స్వర్ణయుగమని గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు.గజ్వేల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం వర్గల్ మండలంలోని శేరిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీ టిసి బోయిని కుమార్ బిజెపి వార్డు నెంబర్ లావణ్య నర్సింలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కనుకయ్య తదితరులు గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో అందించిన 24 గంటల ఉచిత కరెంటు రైతు బీమా రైతుబంధు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఆసరా పెన్షన్లు త్రాగునీరు ప్రతి ఎకరానికి సాగునీరు కెసిఆర్ కిట్టు న్యూట్రిషన్ కిట్టు లాంటి ఎన్నో రకాల అభివృద్ధి సంక్షేమ ఫలాలను అవినీతి లేకుండా నేరుగా గడపగడపకు అందించి తెలంగాణ రాష్ట్రాన్ని భారతదేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన మహా నాయకుడు కేసీఆర్ అన్నారు. కేసీఆర్ పరిపాలన కాలం స్వర్ణ యుగమన్నారు.కానీ అబద్ధాల పునాదుల మీద ఏర్పడిన కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలు ప్రజలకు పాలనా అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు.కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలు అబద్ధపు అసత్యపు మాటలు మాట్లాడటం పబ్బం గడుపుతూ అభివృద్ధి సంక్షేమాన్ని గాలికి వదిలేశారని మండిపడ్డారు. యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలు కెసిఆర్ ను గుర్తు చేసుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన అధ్వానంగా మారిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వర్గల్ మండల పార్టీ అధ్యక్షుడు వేలూరు వెంకటరెడ్డి శేరిపల్లి గ్రామ సర్పంచ్ పావని మోహన్ రెడ్డి,జిల్లా యువజన అధ్యక్షుడు నాగరాజు, వర్గల్ గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులున్నారు.

# అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో 170 మంది ఫ్రంట్‌లైన్ సిబ్బందికి రక్షణ సామగ్రి పంపిణీ.




**మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 12):**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ అటవీ, వన్యప్రాణుల సంరక్షణలో ముందుండి విధులు నిర్వహిస్తున్న ఫ్రంట్‌లైన్ సిబ్బంది భద్రత, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. హైదరాబాద్ కి చెందిన యు ఎస్ టి అనే సాఫ్టువేర్ కంపెనీ సి ఎస్ ఆర్లో భాగంగా శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో టైగర్ రిజర్వ్ పరిధిలో పనిచేస్తున్న 170 మంది బేస్‌క్యాంప్ వాచర్లు యానిమల్ ట్రాకర్లు పేపర్ పికర్స్‌కు వివిధ రకాల రక్షణ, విధి నిర్వహణ సామగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా సిబ్బందికి షూస్,బిల్‌హుక్స్, జాకెట్లు, ఇతర అవసరమైన రక్షణ సామగ్రితో కూడిన కిట్లను పంపిణీ చేశారు. అడవుల్లో పెట్రోలింగ్, వన్యప్రాణుల కదలికల పర్యవేక్షణ, అటవీ రక్షణ, అక్రమ కార్యకలాపాల నియంత్రణ, పరిశుభ్రత వంటి విధులను నిర్వహించే సిబ్బందికి ఈ సామగ్రి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి రేవంత్ చంద్ర, ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ శ్రీ యశ్ చంద్ర ప్రకాశ్ సింఘాల్, ఐ ఎస్ ఎఫ్, ఏ సి ఎఫ్ చంద్రశేఖర్, రేంజ్ అధికారులు మరియు ఇతర అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.అలాగే యు ఎస్ టి, సి ఎస్ ఆర్ ప్రతినిధులు మదన్ రెడ్డి, విశాల్ దయాపులే, శ్రీనాథ్ అల్లినేని, శ్రీ సందీప్ కొండపాక,అంకిత్ కుమార్ కార్యక్రమంలో పాల్గొని ఫ్రంట్‌లైన్ సిబ్బందికి రక్షణ కిట్లను అందజేశారు.టైగర్ ఫర్ సేఫర్ అనే సందేశంతో చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా అటవీ ప్రాంతాల్లో ప్రతికూల పరిస్థితుల మధ్య విధులు నిర్వహించే సిబ్బందికి అవసరమైన రక్షణ సామగ్రి అందించారు. అటవీ, వన్యప్రాణుల సంరక్షణలో ఫ్రంట్‌లైన్ సిబ్బంది చేస్తున్న సేవలను అధికారులు అభినందించారు.అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో వన్యప్రాణుల సంరక్షణతో పాటు ఫ్రంట్‌లైన్ సిబ్బంది భద్రత, సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ యు ఎస్ టి, సి ఎస్ ఆర్ అందించిన సహకారం అభినందనీయమని అధికారులు పేర్కొన్నారు. సి ఎస్ ఆర్ సంస్థల సహకారంతో అటవీ సంరక్షణ కార్యక్రమాలకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు.

# వెంచర్ కోసం... బొంతపల్లి కుంట కాలువ కబ్జా!

**బొంతపల్లి రాచకాలువపై సీపీఐ పోరుబాట -పాతకాలువ పూడ్చివేతపై తీవ్ర అభ్యంతరం**

**వెంచర్ పనులపై సమగ్ర విచారణకు డిమాండ్**

**రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారుల సంయుక్త పరిశీలనకు పిలుపు**



**ఇబ్రహీంపట్నం:** బొంతపల్లి కుంట రాచకాలువ పనులు వివాదాస్పదంగా మారుతున్న నేపథ్యంలో సీపీఐ ఆందోళన వ్యక్తం చేసింది. కుంట నుంచి నీటి ప్రవాహానికి కీలకంగా ఉన్న పాతకాలువను పూడ్చివేసి, దాని స్థానంలో కొత్త కాలువ నిర్మిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారని సీపీఐ పేర్కొంది. ఇదే ప్రాంతంలో వెంచర్ పనులు కొనసాగుతుండటం, స్థలాల గుర్తింపునకు కడీలు పాతినట్లు సమాచారం రావడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పాత రాచకాలువను ఎందుకు పూడ్చివేశారు? కొత్త కాలువ నిర్మాణానికి అనుమతులు ఉన్నాయా? వెంచర్‌కు లేఅవుట్ అనుమతులు ఉన్నాయా? రాచకాలువ హద్దులను ఎలా నిర్ణయించారు? అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాలని సీపీఐ ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి కావలి సురేష్ డిమాండ్ చేశారు.రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి రాచకాలువ రికార్డులు, హద్దులు, నీటి ప్రవాహ మార్గం, కొత్త కాలువ నిర్మాణం, వెంచర్ అనుమతులను పూర్తిగా పరిశీలించాలని కోరారు. ఎలాంటి ఆధారాలు లేకుండా ఎవరిపైనా ఆరోపణలు చేయడం తమ ఉద్దేశం కాదని, అధికారుల సమగ్ర పరిశీలనతో వాస్తవాలు వెలుగులోకి రావాలని సురేష్ స్పష్టం చేశారు.నీటి సహజ ప్రవాహానికి భవిష్యత్తులో ఆటంకం కలగకుండా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని సీపీఐ డిమాండ్ చేసింది.

# టీఎస్ఐఐసి భూముల హద్దులు తేల్చాలి

**ఎనిమిదేళ్లుగా పోరాటం చేస్తున్నా పరిష్కారం లేదు: లంబాడీ విద్యార్థి సేన**



**సూర్యాపేట, సెప్టెంబర్ 12 (మీడియా టుడే):** మున్సిపాలిటీ పరిధిలోని కేసారం గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నం.97 భూమిని సర్వే నం.102గా చిత్రీకరించారనే అనుమానాలపై సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలికితీయాలని లంబాడీ విద్యార్థి సేన నాయకులు డిమాండ్ చేశారు.శనివారం కోహెన్స్ ఫార్మా పక్కనే ఉన్న భూమి వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పాత రెవెన్యూ, సర్వే, ల్యాండ్ అక్విజిషన్, పహాణీ, అడంగల్, టీఎస్ఐఐసీ రికార్డులను పరిశీలించి భూమి వాస్తవ పరిస్థితిని నిర్ధారించాలని కోరారు.కేసారం శివారులో సర్వే నం.97కు సంబంధించిన భూమి విషయంలో రికార్డుల్లో ఒక విధంగా, క్షేత్రస్థాయిలో మరో విధంగా పరిస్థితులు కనిపిస్తున్నాయని తెలిపారు. సర్వే నం.97ను ఏ ప్రక్రియలో, ఏ రికార్డు ఆధారంగా సర్వే నం.102గా చూపించారనే అంశాన్ని అధికారులు స్పష్టం చేయాలని కోరారు.స్థానికుడు ధరావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ.. ఈ సమస్యపై గత ఎనిమిదేళ్లుగా అధికారులను కలిసి పలువురు కలెక్టర్లు, రెవెన్యూ అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా పరిష్కారం లభించలేదన్నారు. పాత రికార్డులు, ప్రస్తుత భౌతిక పరిస్థితులను పోల్చి చూసి అసలు వాస్తవాలను వెల్లడించాలని కోరారు.పూర్వీకుల భూములను పరిశ్రమల అభివృద్ధి, ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుతో పాటు స్థానిక గిరిజన యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో టీఎస్ఐఐసీకి ఇచ్చినట్లు స్థానిక గిరిజన రైతులు తెలిపారు. తమ వద్ద ఉన్న పహాణీలు, అడంగళ్లు, ఇతర రికార్డుల్లో సర్వే నం.97 భూమికి సంబంధించిన వివరాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆ భూమిలో కొంత భాగం ఇతరుల ఆధీనంలో ఉన్నట్లు కనిపిస్తోందని, దీనిపై పూర్తి స్థాయి విచారణ చేయాలని డిమాండ్ చేశారు.సర్వే నం.97కు ఆనుకుని ఉన్న సహజ నీటి ప్రవాహ మార్గంపై కూడా విచారణ చేపట్టాలని కోరారు. స్థానికుల ప్రకారం అక్కడ సుమారు 30 నుంచి 33 అడుగుల వెడల్పు ఉన్న నీటి ప్రవాహ మార్గం ఉండగా, ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లో అది సుమారు 5 అడుగులకు కుదించబడుతున్నట్లు కనిపిస్తోందన్నారు. జాతీయ రహదారి--65కు ఆనుకుని జరుగుతున్న కల్వర్టు నిర్మాణాన్ని సంబంధిత శాఖల అధికారులు పరిశీలించాలని కోరారు.సర్వే నం.97పై రెవెన్యూ, సర్వే, టీఎస్ఐఐసీ తదితర శాఖలతో సంయుక్త సర్వే నిర్వహించి టిప్పన్, సెత్వార్, ఎఫ్ఎంబీ, విలేజ్ మ్యాప్, ల్యాండ్ అక్విజిషన్, పహాణీలు, అడంగళ్లు, టీఎస్ఐఐసీ రికార్డులను పరిశీలించాలని నాయకులు డిమాండ్ చేశారు. టీఎస్ఐఐసీ భూమికి శాశ్వత హద్దులు, బోర్డులు ఏర్పాటు చేయాలని, భూమి అన్యాక్రాంతమైనట్లు తేలితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.లంబాడీ విద్యార్థి సేన వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ.. సర్వే నం.97 భూమికి సంబంధించిన రికార్డులు, క్షేత్రస్థాయి పరిస్థితులు ఒకేలా ఉన్నాయా లేదా అనే విషయాన్ని ప్రభుత్వం తేల్చాలని అన్నారు. అధికారులు స్పందించని పక్షంలో ప్రజాస్వామ్య పద్ధతిలో తదుపరి ఉద్యమ కార్యాచరణ చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో లంబాడీ విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు బానోతు హరీష్ నాయక్, సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షుడు బానోత్ నరసింహ నాయక్, ధరావత్ శంకర్ నాయక్, స్థానిక గిరిజన పెద్దలు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మీడియా టుడే
ఆదివారం, సెప్టెంబర్ 13, 2026

## ఎమ్మెల్యే వంశీకృష్ణ జన్మదిన సందర్భంగా శ్రీ ఉమామహేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే గ సతీమణి డాక్టర్ అనురాధ.

మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 12):



నాగర్ కర్నూల్ జిల్లాఅచ్చంపేట మండలం శ్రీశైలం ఉత్తర ద్వారా వెలసిన శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ జన్మదిన సందర్భంగా శనివారం ఎమ్మెల్యే వంశీకృష్ణ సతీమణి సిపిఎం ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్ అనురాధశ్రీ ఉమామహేశ్వర దేవస్థానంలో స్వామి ని దర్శించుకుని స్వామివారికిఅభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా డాక్టర్ అనురాధ మాట్లాడుతూ డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గారి జన్మదిన సందర్భంగా శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆయుధ ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దేవుని మనస్ఫూర్తిగా కోరుకుంటూ రాజకీయంలో అత్యున్నత పదవులు అనుభవించి ప్రజలకు సేవ చేయాలని ఆ దేవున్ని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్,మరియు పాలకవర్గం సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు,భక్తులు, ప్రజలు, తదితరులు,పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

### బిజెపి మండల నాయకులు కొండ శ్రీను



చిలుకూరు సెప్టెంబర్ 12 (మీడియా టుడే-:)

చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరిన బిజెపి నాయకుల్ని మార్గమధ్యంలో పోలీసు అరెస్ట్ చేయడం ప్రభుత్వం పిరికిపంద చర్యగా అభివర్ణించారు, ఎన్ని అరెస్టులు చేసినా పేద ప్రజల పక్షాన బిజెపి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని బీద విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే ప్రభుత్వం చెల్లించాలి లేనియెడల ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కొండ శ్రీను అన్నారు అరెస్ట్ అయిన వారిలో ఉపాధ్యక్షులు సతీష్ దళిత ఉపాధ్యక్షులు మట్టయ్య తదితరులు ఉన్నారు

## రాజకీయ విలువలను దిగజారుస్తున్న అధికార ప్రతిపక్ష పార్టీలు

### సిపిఐ జాతీయ నాయకులు చాడా వెంకటరెడ్డి



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 12):

గత వారం రోజులుగా రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల వైఖరితో రాజకీయ హైడ్రామా నడుస్తుందని ఈ రెండు పార్టీలు ఎంతో హుందాగా ఉండాల్సింది పోయి రాజకీయ సంప్రదాయాలను మంటగలిపే విధంగా ఉన్నాయని సిపిఐ జాతీయ నాయకులు మాజీ శాసనసభ పక్షా నేత చాడ వెంకటరెడ్డి తీవ్రంగా విమర్శించారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్, రాష్ట్ర సిపిఐ నాయకులు హెచ్ ఆనంద్ జీ , కే.కేశవులు గౌడ్, మహబూబ్నగర్ జిల్లా కార్యదర్శి బాలకిషన్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు ఈర్ల చంద్రమౌళి,పి పరమేష్ గౌడ్ ,ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, జిల్లా సమితి సభ్యులు బండి లక్ష్మీపతి ,మారేడు శివశంకర్, తస్లీరు మల్లయ్య, పర్వతాలు, వెంకటస్వామి తదితరులు తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చాడా వెంకటరెడ్డి గారు మాట్లాడుతూ నేటితరం యువతీ యువకులు రాజకీయాల్లోకి రావాలని ఆసక్తి రోజుకి తగ్గుతుందని ప్రస్తుత రాజకీయ వ్యవహారాలు చూస్తే అది మరింత ప్రమాదం ఉందన్నారు.ప్రజాస్వామ్యంలో యువత రాజకీయాల్లోకి రావాలంటే అధికార ప్రతిపక్ష పార్టీలు ఎంతో హుందాగా వ్యవహరించాలని చాడా వెంకటరెడ్డి సూచించారు. ప్రజల డబ్బుతో ప్రజా సమస్యల పరిష్కారం కోసం కొనసాగాల్సిన అసెంబ్లీ సమావేశాలు వ్యక్తిగత దూషణలు పరమ బూతులు ఇవే నేడు మీడియాలో, పత్రికల్లో కనబడుతున్నాయని ఎవరు ఎవరిని ఎంత ఎక్కువ తిడితే అంత గొప్ప వాళ్లు అనేటువంటి భావనకు ఈ రెండు పార్టీలు వచ్చేసాయని ఇది చాలా ప్రమాదకరం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను వెంటనే పూర్తిచేసే అంశంపై చర్చించకుండా, ఎల్ నినో ప్రభావంతో తీవ్రమైన కరువు మేఘాలు కమ్ముకున్నాయని రైతులు ప్రజలు తీవ్ర ఆందోళనలు ఉన్నారని ఎలా ఆదుకోవాలని చర్చ జరగకుండా ఇలా ఇష్టం వచ్చినట్లుగా 90% అసెంబ్లీ స్థానాలు గెలుచుకున్న రెండు పార్టీలు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం బాధాకరమని ఆయన విమర్శించారు. త్వరలో జిల్లాలోని అన్ని పెండింగ్ ప్రాజెక్టుల పనులు ప్రారంభించేలా సిపిఐ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని సెప్టెంబర్ 17వ తేదీ నిజానికి అది తెలంగాణ స్వాతంత్ర దినం అని దాన్ని అధికారికంగా నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వానికి ఏం అడ్డం వస్తుందని ఆయన ప్రశ్నించారు. 4,500 మంది అమరవీరుల ప్రాణ త్యాగం కనపడలేదా అని ఆయన ప్రశ్నించారు పదివేల గ్రామాలను విముక్తి చేసిన పోరాటం 10 లక్షల ఎకరాల భూమి పేదలకు పంచిన ఒక పెద్ద ఘట్టం ప్రభుత్వానికి ఎందుకు కనబడడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మహారాష్ట్ర కర్ణాటక ప్రభుత్వాలు ఆ రాష్ట్రంలో రెండు మూడు జిల్లాలుంటే అధికారికంగా నిర్వహిస్తున్నాయని 33 జిల్లాల కేంద్రబిందువైన తెలంగాణలో మాత్రం ఎందుకు సెప్టెంబర్ 17 విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించలేకపోతున్నారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఇప్పటికైనా ప్రభుత్వం ఈ 17న అధికారికంగా తెలంగాణ విలీన దినోత్సవాన్ని నిర్వహించాలని చాడా వెంకటరెడ్డి డిమాండ్ చేశారు.

# ఏడు కొండల వెంకన్నకు గద్వాల చేనేత కార్మికుల భక్తి కానుక

**ఏరువాడ జోడు పంచలు:- శ్రావణమాసం నుంచే ప్రత్యేక నేతకు శ్రీకారం 400 ఏళ్లకు పైగా కొనసాగుతున్న సంప్రదాయం**

**నియమ నిష్ఠలు, భక్తిశ్రద్ధలతో నామాల మగ్గంపై నేత.. బ్రహ్మోత్సవాల తొలిరోజున శ్రీవారి మూలవిరాట్కు జోడు పంచల అలంకరణ:-**



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు ( సెప్టెంబర్ 12)

కలియుగ దైవం తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు అనగానే దేశవ్యాప్తంగా కోట్లాది మంది భక్తుల దృష్టి తిరుమల వైపు మళ్లుతుంది. ఆ మహోత్సవాలకు గద్వాల చేనేత కళకు ఒక ప్రత్యేకమైన అనుబంధం ఉంది.గద్వాల సంస్థానం నుంచి తరతరాలుగా సంప్రదాయబద్ధంగా శ్రీవారికి సమర్పిస్తున్న ఏరువాడ జోడు పంచలు ఈ అనుబంధానికి ప్రతీకగా నిలుస్తున్నాయి.శతాబ్దాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయం నేటికీ చెక్కుచెదరకుండా కొనసాగుతుండటం గద్వాల చేనేత రంగానికి, సంస్థాన సాంస్కృతిక వారసత్వానికి గర్వకారణంగా భావిస్తున్నారు. పలు ఆధారాల్లో ఈ సంప్రదాయానికి సుమారు 400 సంవత్సరాల చరిత్ర ఉందని ప్రస్తావించబడింది. గద్వాల సంస్థానాధీశులు తమ ఇష్టదైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామివారికి ఈ జోడు పంచలను సమర్పించే ఆచారాన్ని ప్రారంభించగా, సంస్థాన వారసులు ఆ సంప్రదాయాన్ని నేటికీ కొనసాగిస్తూ వస్తున్నట్లు చారిత్రక కథనాలు పేర్కొంటున్నాయి.

**ఏరువాడ జోడు పంచలు అంటే ఏమిటి?:-**

'ఏరువాడ' అనే పేరుకు గద్వాల ప్రాంత భౌగోళిక నేపథ్యంతో సంబంధం ఉందని ప్రచురిత వివరాలు చెబుతున్నాయి. కృష్ణా, తుంగభద్ర నదుల మధ్య ప్రాంతంలో ఉన్న గద్వాలలో చేనేత మగ్గాలపై ప్రత్యేక పద్ధతిలో తయారు చేసే ఈ జోడు పంచలు కాలక్రమంలో గద్వాల ఏరువాడ జోడు పంచలుగా ప్రసిద్ధి పొందాయి.ఇవి సాధారణ వస్త్రాలు కావు. తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా మూలవిరాట్కు అలంకరించే పవిత్ర వస్త్రాలు కావడం వీటి ప్రత్యేకత. టీటీడీ సప్తగిరిలో ప్రచురించిన వివరాల ప్రకారం, బ్రహ్మోత్సవాల తొలి రోజున శ్రీవారి మూలమూర్తికి ఈ పంచలను అలంకరిస్తారు. ఆ తర్వాత అవి ఏడాది పొడవునా శ్రీవారి సేవల్లో ఉంటాయి.

**సంస్థాన కాలం నుంచి కొనసాగుతున్న సంప్రదాయం:-**

గద్వాల సంస్థానం కళలకు, కళాకారులకు ఆదరణ ఇచ్చిన కేంద్రంగా ప్రసిద్ధి చెందింది. ముఖ్యంగా చేనేత కళకు సంస్థాన కాలంలో ప్రోత్సాహం లభించింది.అదే సాంస్కృతిక వారసత్వంలో భాగంగా శ్రీవారికి ప్రత్యేక జోడు పంచలను అందించే సంప్రదాయం ఏర్పడినట్లు అందుబాటులో ఉన్న కథనాలు పేర్కొంటున్నాయి.

ఈ సంప్రదాయాన్ని ప్రారంభించిన సంస్థానాధీశుడి పేరుపై వేర్వేరు ప్రచురణల్లో భిన్నమైన వివరాలు కనిపిస్తున్నందున,నిర్ధారణ లేని పేర్లను ఖచ్చితమైన చారిత్రక వాస్తవాలుగా పేర్కొనడం కంటే 'గద్వాల సంస్థానాధీశుల కాలం నుంచి' అనే రూపంలో పేర్కొనడం సముచితం. అయితే 2025లో ప్రచురితమైన కథనాలు కూడా గద్వాల సంస్థానం నుంచి ఈ జోడు పంచల సమర్పణకు సుమారు 400 ఏళ్ల వారసత్వం ఉందని పేర్కొన్నాయి.సంస్థానాలు కాలగర్భంలో కలిసిపోయినా, ఆ సంస్థాన వారసులు తమ పూర్వీకులు ప్రారంభించిన ఈ ఆధ్యాత్మిక సంప్రదాయాన్ని కొనసాగించడం విశేషం. రాజవంశ సంప్రదాయం, గద్వాల చేనేత నైపుణ్యం, తిరుమల శ్రీవారి భక్తి---ఈ మూడింటి కలయికగా ఏరువాడ జోడు పంచలు నిలిచాయి.

**శ్రావణమాసం నుంచే ప్రత్యేక తయారీ:-**

ప్రతి ఏడాది శ్రావణమాసం ప్రారంభం నుంచే ఈ పవిత్ర వస్త్రాల తయారీకి సిద్ధమవుతారు. సాధారణంగా చేనేత మగ్గంపై ఇద్దరు కలిసి నేత నేయడం సాధారణ పద్ధతి. కానీ శ్రీవారి ఏరువాడ జోడు పంచల తయారీలో ప్రత్యేకమైన నామాల మగ్గాన్ని ఉపయోగించి ముగ్గురు నేత కార్మికులు ఒకేసారి సమన్వయంతో పని చేస్తారు.టీటీడీ సప్తగిరిలో కూడా ముగ్గురు నేతలు నేయగా, మరో ఇద్దరు వారికి సహకరిస్తారని పేర్కొంది.ఈ నేతకు అనుభవం, సమన్వయం, ఓర్పు అత్యంత అవసరం. ముగ్గురిలో ఒక్కరి చేతిలో చిన్న పొరపాటు జరిగినా మొత్తం నేత పనిపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. అందుకే ప్రతి అడుగును ఎంతో జాగ్రత్తగా వేస్తూ వస్త్రాన్ని రూపొందిస్తారు.

**41 రోజుల నిష్ఠతో నేత**

ఈ జోడు పంచల తయారీ సాధారణ చేనేత పనికి భిన్నంగా ఉంటుంది. సుమారు 41 రోజుల పాటు ప్రత్యేక నియమ నిష్ఠలతో నేత కొనసాగించే సంప్రదాయం ఉంది. టీటీడీ అధికారిక ప్రచురణలో కూడా ఈ వస్త్రం తయారీకి 41 రోజుల కాలం పడుతుందని, శ్రావణమాసంలో తయారీ ప్రారంభించడం ఆనవాయితీ అని పేర్కొంది. సాక సత్యనారాయణ,గద్దె మురళి,మేడం రమేష్, షణ్ముఖరావు, నలుగురు నేత కార్మికులు భక్తిశ్రద్ధలతో మగ్గంపై కూర్చొని పని చేస్తారు. గోవింద నామస్మరణ చేస్తూ, శ్రీవారికి సమర్పించబోయే వస్త్రమనే పవిత్ర భక్తి భావనతో నేత కొనసాగిస్తారు. పాత కథనాల్లో నేత కార్మికులు ప్రతిరోజూ ఉపవాస దీక్షతో ఈ వస్త్రాన్ని తయారు చేస్తారని కూడా నమోదైంది.ఇక్కడ ముఖ్యమైనది కేవలం వస్త్రం తయారు చేయడం కాదు---'శ్రీవారికి సమర్పించే వస్త్రం' అనే భక్తి భావంతో దానిని నేయడం.

**11 గజాల పొడవు.. ప్రత్యేక అంచులు**

ప్రచురిత వివరాల ప్రకారం ఏరువాడ జోడు పంచలు సుమారు 11 గజాల పొడవుతో తయారవుతాయి. వెడల్పు, అంచుల కొలతల్లో వివిధ సంవత్సరాల కథనాల్లో స్వల్ప తేడాలు కనిపిస్తున్నప్పటికీ, పంచల ప్రత్యేకత వాటి పొడవు మాత్రమే కాదు---వాటిపై ఉండే సంప్రదాయబద్ధమైన అంచులు, నేత విధానం, నామాల మగ్గంపై ముగ్గురు కలిసి నేసే సాంకేతిక నైపుణ్యం.గద్వాల చేనేతలో ప్రత్యేకంగా కనిపించే కోటకొమ్మ అంచులు ఈ పంచలకు మరింత ప్రత్యేకతను తీసుకువస్తాయి. సంస్థాన వారసత్వాన్ని గుర్తుచేసే ఈ డిజైన్ పంచల కళాత్మక విలువను పెంచుతుంది.నూలు--పట్టు కలయికతో సంప్రదాయ నేతఏరువాడ జోడు పంచల తయారీలో నూలు, పట్టు కలయికతో సంప్రదాయ పద్ధతిని అనుసరిస్తారని గద్వాల చేనేత రంగానికి సంబంధించిన వివరాలు చెబుతున్నాయి. మగ్గంపై ప్రతి దారం ఒక నిర్దిష్ట క్రమంలో సాగాలి. నేత కార్మికుల చేతుల కదలికల మధ్య పూర్తి సమన్వయం ఉండాలి. అందుకే ఈ వస్త్రాన్ని తయారు చేయడం ఒక చేనేత పనిగా మాత్రమే కాకుండా తరతరాలుగా సంక్రమించిన సంస్థాన ప్రత్యేక చేనేత కళగా భావిస్తారు.

**ఎందుకు అంత ప్రత్యేకం?:-**

దేశ నలుమూలల నుంచి శ్రీవారికి అనేక విలువైన కానుకలు, పట్టు వస్త్రాలు సమర్పించబడుతుంటాయి. అయితే గద్వాల ఏరువాడ జోడు పంచలకు ఉన్న ప్రత్యేకత ఏమిటంటే---ఇవి శ్రీవారి మూలవిరాట్ సేవలో ఉపయోగించే సంప్రదాయ వస్త్రాలు. బ్రహ్మోత్సవాల తొలి రోజున శ్రీవారి మూలమూర్తికి ఈ పంచలను అలంకరిస్తారు. అనంతరం వాటిని శ్రీవారి సేవలో కొనసాగిస్తారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా పాత పంచలను తొలగించి గద్వాల ఆలయానికి శేషవస్త్రంగా అందించే సంప్రదాయం కూడా ఉందని ఆ కథనం పేర్కొంటోంది.

ఈ కారణంగానే గద్వాల నేత కార్మికులు తమ చేతులతో నేసిన వస్త్రం శ్రీవారి మూలవిరాట్ను అలంకరించబడటం తమ జీవితంలో దక్కిన గొప్ప అదృష్టంగా భావిస్తారు.

**మగ్గంపై భక్తి.. చేతుల్లో గద్వాల కళ:-**

ఏరువాడ జోడు పంచలను నేసే నేత కార్మికులకు మగ్గం కేవలం ఉపాధి సాధనం కాదు. ఆ సమయంలో అది ఒక పవిత్ర సేవా వేదికగా మారుతుంది.మగ్గంపై కూర్చొని ప్రతి దారాన్ని జాగ్రత్తగా అమర్చుతూ, గోవింద నామస్మరణతో నేత కొనసాగిస్తారు. రోజులు గడిచే కొద్దీ తెల్లని వస్త్రం రూపుదిద్దుకుంటుంది. చివరకు అది గద్వాల చేనేత కళకు ప్రతిరూపంగా, శ్రీవారి పాదసేవకు అంకితమయ్యే పవిత్ర వస్త్రంగా మారుతుంది.ముగ్గురు నేత కార్మికుల చేతులు ఒకేసారి కదలడం, వారి మధ్య ఉండే సమన్వయం, దారాల అమరికలో చూపించే నైపుణ్యం---ఈ మొత్తం ప్రక్రియను చూసినవారికి గద్వాల చేనేత కళాకారుల ప్రతిభ ఎంత గొప్పదో అర్థమవుతుంది.

**గద్వాల చేనేతకు దక్కిన అరుదైన గౌరవం:-**

గద్వాల పట్టుచీరలు దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందడానికి కారణమైన చేనేత నైపుణ్యానికి ఈ ఏరువాడ జోడు పంచలు మరో ప్రతీక. వందల ఏళ్లుగా ఒక సంప్రదాయాన్ని నిలబెట్టుకోవడం అంటే కేవలం రాజవంశం ఆచారాన్ని కొనసాగించడం కాదు; దానికి అవసరమైన చేనేత నైపుణ్యాన్ని తరతరాలకు అందించడం కూడా.సంస్థానాలు లేకపోయినా సంప్రదాయం కొనసాగుతోంది. కాలం మారినా మగ్గం మారలేదు. భక్తి మారలేదు. శ్రీవారికి సమర్పించే ఆ పవిత్ర వస్త్రంపై గద్వాల నేత కార్మికుల గౌరవం కూడా మారలేదు.

**ప్రపంచానికి గద్వాల చేనేత పరిచయం:-**

తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలకు గద్వాల నుంచి వెళ్లే ఈ ఏరువాడ జోడు పంచలు కేవలం తెలంగాణకు చెందిన ఒక చేనేత ఉత్పత్తి కాదు. భారతీయ దేవాలయ సంప్రదాయం, రాజవంశ వారసత్వం, చేనేత కళ, భక్తి---ఈ నాలుగు అంశాలను ఒకే వస్త్రంలో కలిపిన సాంస్కృతిక వారసత్వంగా వీటిని చూడవచ్చు.దేశంలోని ఇతర ప్రాంతాల ప్రజలకే కాకుండా విదేశాల నుంచి భారతీయ సంస్కృతిని తెలుసుకోవాలనుకునే వారికి కూడా ఈ సంప్రదాయం ఒక ప్రత్యేకమైన ఉదాహరణ. ఒక వస్త్రం వెనుక ఇంతటి చరిత్ర, ఆచారం, కళ, భక్తి దాగి ఉంటుందని ఏరువాడ జోడు పంచలు తెలియజేస్తున్నాయి.

**తరాలు మారినా.. సంప్రదాయం కొనసాగాలి:-**

గద్వాల సంస్థానాధీశుల కాలంలో ప్రారంభమైన ఈ సంప్రదాయం నేటికీ కొనసాగడం వెనుక రాజవంశ వారసుల సంకల్పంతో పాటు స్థానిక చేనేత కార్మికుల నైపుణ్యం, భక్తి, అంకితభావం ఉన్నాయి.శ్రావణమాసం మొదలైనప్పటి నుంచి మగ్గం వద్ద మొదలయ్యే ఈ పవిత్ర ప్రయాణం బ్రహ్మోత్సవాల సమయానికి తిరుమలలో శ్రీవారి మూలవిరాట్ అలంకరణ వరకు సాగుతుంది.గద్వాల మగ్గంపై మొదలైన నేత.. తిరుమల శ్రీవారి మూలవిరాట్ సేవలో ముగుస్తుంది. అందుకే ఏరువాడ జోడు పంచలు కేవలం రెండు పంచలు కావు. అవి గద్వాల సంస్థాన చరిత్రకు గుర్తు.. చేనేత కార్మికుల కళానైపుణ్యానికి నిదర్శనం.. తరతరాల భక్తి సంప్రదాయానికి ప్రతీక.. శ్రీవారి సేవకు గద్వాల సమర్పించే అపురూపమైన కానుక.ఈ అరుదైన సంప్రదాయం భవిష్యత్ తరాలకు కూడా అందేలా సంరక్షించడం గద్వాల చేనేత వారసత్వాన్ని కాపాడటమే కాకుండా, భారతీయ సంస్కృతిలోని ఒక విలువైన అధ్యాయాన్ని కాపాడినట్టే అవుతుందనీ భక్తులు, ప్రజలు అంటున్నారు


# తుక్కుగూడలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన

**అసెంబ్లీ స్పీకర్పై అనుచిత వ్యాఖ్యలు, పోలీసులపై అవమానకర వ్యాఖ్యలు,**

**విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై దాడులను ఖండించిన కాంగ్రెస్ నాయకులు**

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 12 న్యూస్

రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు, ఇఖిళఙ చైర్మన్ శ్రీ చల్లా నర్సింహారెడ్డి గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్పై అనుచిత వ్యాఖ్యలు చేయడం, పోలీసులపై అవమానకర వ్యాఖ్యలు చేయడం, విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై జరిగిన దాడులను కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు శ్రీ చల్లా నర్సింహారెడ్డి గారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ దళితుల పట్ల ఏ విధమైన గౌరవం చూపుతుందో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల అసెంబ్లీ ప్రాంగణంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ గారి పట్ల బీఆర్ఎస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో మంత్రివర్గంలో దళితుల పట్ల జరిగిన అవమానకర ఘటనలను ఈ సందర్భంగా చల్లా నర్సింహారెడ్డి గారు గుర్తు చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రజా పాలనలో దాదాపు నలుగురు దళిత నాయకులు మంత్రివర్గంలో కొనసాగుతున్నారని ఆయన పేర్కొ న్నారు. దళితుల గౌరవం, రాజ్యాంగ విలువలు, ప్రజా స్వామ్య వ్యవస్థలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.పోలీసులు ప్రజల రక్షణ కోసం విధులు నిర్వహిస్తున్నారని, విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై దాడులు చేయడం, వారిని అవమానించే విధంగా మాట్లాడటం ఏమాత్రం సమర్థనీ యం కాదని కాంగ్రెస్ నాయకులు పేర్కొ న్నారు. ఇటువంటి ఘటనలను ప్రజాస్వామ్యవాదులు, ప్రజలు తీవ్రంగా ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే శ్రీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (ఖూ=) గారు,



రంగారెడ్డి జిల్లా మాజీ జెడ్పీ చైర్పర్సన్ శ్రీమతి తీగల అనిత రెడ్డి గారు, ౡజ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి, ౡజ జనరల్ సెక్రటరీ ఏనుగు జంగారెడ్డి, రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీధర్, ఐఙజ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డితో పాటు సర్పంచులు, మండల అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, సోషల్ మీడియా నాయకులు, బీఙ× నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఓటు హక్కును కాపాడాలి

### 22ఏ భూవ్యవహారాలపై సమగ్ర విచారణ జరపాలి - కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 12 టుడే (ప్రతినిధి):**
ఓటర్ల జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఉండేలా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు డిమాండ్ చేశారు. ౫×= ప్రక్రియలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ ఆయన ఓటర్ల జాబితా, 22ఏ భూముల వ్యవహారంపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు.ప్రతి ఒక్కరూ కనీసం అరగంట సమయం కేటాయించి ఓటర్ల జాబితాలో తమ పేరు ఉందో లేదో పరిశీలించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. దొంగ ఓట్లు, మరణించిన వ్యక్తుల పేర్లు ఉంటే నిబంధనల ప్రకారం ఆధారాలు పరిశీలించి తొలగించాలన్నారు. అయితే నిజమైన ఓటర్ల పేర్లను మాత్రం తొలగించకూడదని స్పష్టం చేశారు. ప్రజల ఓటు హక్కును కాపాడటం అధికారుల బాధ్యత అని అన్నారు. గత రెండు నెలలుగా ఓటర్ల జాబితా విషయంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అధికారులు కార్యాలయాల్లో కూర్చొని కాకుండా ఇంటింటికీ వెళ్లి క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని డిమాండ్ చేశారు. అధికారుల వైఖరిలో మార్పు రాకపోతే ప్రజల పక్షాన బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అవసరమైతే సంబంధిత మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా భూముల రిజిస్ట్రేషన్, భూవ్యవహారాలపై ప్రజల నుంచి అనేక ఫిర్యాదులు వస్తున్నాయని కృష్ణారావు తెలిపారు. ముఖ్యంగా హైదరాబాద్‌లో విలువైన ప్రైవేట్ భూములను సైతం 22ఏ జాబితాలో చేర్చి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారనే ఆరోపణలపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. రైతులు తమ భూముల హక్కులు, పత్రాలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. భూవ్యవహారాల్లో అక్రమాలు జరిగినట్లు ఫిర్యాదులు వస్తే విజిలెన్స్, సంబంధిత దర్యాప్తు సంస్థలతో పూర్తిస్థాయి విచారణ జరిపించాలని అన్నారు. ప్రైవేట్ భూములను ప్రభుత్వ భూములుగా, ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ ఆస్తులుగా చూపించే ప్రయత్నాలు జరిగాయా అనే అంశాన్ని కూడా అధికారులు పరిశీలించాలని కోరారు. ఏ పత్రాల ఆధారంగా రిజిస్ట్రేషన్లు జరిగాయి, ఈ వ్యవహారాల్లో ఎవరెవరి పాత్ర ఉంది, ఎవరి ప్రయోజనాల కోసం నిర్ణయాలు తీసుకున్నారనే అంశాలను నిగ్గుతేల్చి వాస్తవాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు.విచారణలో అధికారులు తప్పు చేసినట్లు తేలితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, రాజకీయంగా ఎవరైనా బాధ్యత వహించాల్సి వస్తే విచారణ అనంతరం తగిన నిర్ణయం తీసుకోవాలని అన్నారు. ముఖ్యమంత్రి ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి సమగ్ర విచారణకు ఆదేశించాలని కృష్ణారావు కోరారు.ఓటు హక్కు అయినా, భూమి హక్కు అయినా ప్రజలకు అన్యాయం జరగకుండా కాపాడటమే తమ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పష్టం చేశారు.


## బుల్లెట్ ట్రైన్ సాధనలో ప్రజలంతా భాగస్వాములు కావాలి




**సూర్యాపేట, సెప్టెంబర్ 12 (మీడియా టుడే)**
సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ సాధించేందుకు చేపడుతున్న ఉద్యమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని మాజీ మార్కెట్ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, సిటీ టాలెంట్ పాఠశాల ప్రిన్సిపల్ మురళి పిలుపునిచ్చారు.శనివారం సిటీ టాలెంట్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో బుల్లెట్ ట్రైన్ సాధనకు మద్దతుగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద బుల్లెట్ ట్రైన్ సాధన సమితి ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలో పాల్గొని మాట్లాడారు. సూర్యాపేట వాణిజ్యపరంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని, బుల్లెట్ ట్రైన్ వస్తే పట్టణ అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని అన్నారు.శంషాబాద్ నుంచి సూర్యాపేట మీదుగా చెన్నైకి బుల్లెట్ ట్రైన్‌కు తొలుత ప్రతిపాదించిన అలైన్‌మెంట్‌ను రద్దు చేయడం సూర్యాపేట ప్రజలకు అన్యాయమని పేర్కొన్నారు. ప్రజల ఎన్నో ఏళ్ల రైల్వే మార్గం ఆకాంక్షను నెరవేర్చేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిటీ టాలెంట్ పూర్వ విద్యార్థులు అంతటి సాత్విక్, సాయి, సుంకరబోయిన ఉదయ్‌కుమార్, వాస హర్ష, రేవంత్, బుల్లెట్ ట్రైన్ సాధన సమితి సభ్యులు కుంట్ల ధర్మార్జున్, చల్లమల్ల నరసింహ, సటు నాగయ్య, భూపతి రాములు తదితరులు పాల్గొన్నారు.

## భక్తితోపూజిద్దాంపర్యావరణాన్ని కాపాడుదాం

### మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకట రమణా రెడ్డి



**భూపాలపల్లి డెస్క్ మీడియా టుడే సెప్టెంబర్ 12:**
వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్ ఆధ్వర్యంలోతెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగామట్టివినాయక ప్రతిమలను పంపిణీ చేయడం అభినందనీయమని మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు.భూపాలపల్లి పట్టణానికి మట్టి వినాయక ప్రతిమలను పంపించినందుకుమాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.మట్టి గణేశుడి ప్రతిమలను పూజించి నిమజ్జనం చేయడం ద్వారా పర్యావరణానికి హాని కలగకుండా పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవచ్చని అన్నారు.ప్రజలందరూ పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మట్టి వినాయక ప్రతిమలను పూజించాలనిపిలుపునిచ్చారు. ఈనెల 14న వినాయక చవితి పర్వదినం సందర్భంగా ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రత్యేక ప్రచార దినాలను ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలి

### అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

### ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీవో కృష్ణవేణి




**ములుగు జిల్లా సెప్టెంబర్12(మీడియా టుడే)**
ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రచార దినాలను అర్హులైన ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి సూచించారు.శనివారం ములుగు, మల్లంపల్లి, వెంకటాపురం మండలాల్లోని పలు పోలింగ్ కేంద్రాలను ఎన్నికల నమోదు అధికారి తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాల్లో బూత్ స్థాయి అధికారుల అందుబాటు, ఓటర్ల నుంచి స్వీకరిస్తున్న దరఖాస్తులు, క్లెయిమ్స్, అభ్యంతరాల నమోదు ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయడంతోపాటు ఓటర్ల జాబితాలో తప్పులు లేకుండా బూత్ స్థాయి అధికారులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. కొత్తగా ఓటరు నమోదుకు ఫారం--6, పేర్ల తొలగింపునకు ఫారం--7, వివరాల సవరణకు ఫారం--8 దరఖాస్తులను స్వీకరించాలని సూచించారు.ఓటర్ల నుంచి అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని తెలిపారు. ప్రత్యేక ప్రచార దినాల్లో బూత్ స్థాయి అధికారులు సంబంధిత పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉండి ఓటర్లకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ములుగు తహసీల్దార్ ఎన్. విజయభాస్కర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నగేష్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, రాజేందర్, జూనియర్ అసిస్టెంట్ సాత్విక్, బూత్ స్థాయి అధికారులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణాలో ఏబిఏపి బలోపేతానికి సభ్యులు కృషి చేయాలి

**సూర్యాపేట, సెప్టెంబర్ 12. మీడియా టుడే :**
అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ ను తెలంగాణా రాష్ట్రంలో ని అన్ని జిల్లాలో సంస్థ ను విస్తరించి బలోపేతం చేయాలనీ అఖిల భారతీయ అయ్యప్ప ధర్మాప్రచార సభ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చీఫ్ కో ఆర్డినేటర్ రాచర్ల రమేష్ తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు టి వి పుల్లంరాజు జాతీయ కోశాధికారి ఆర్ రవి రాజు లు అన్నారు. శనివారం సూర్యాపేట అయ్యప్ప స్వామి దేవాలయం లో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సమావేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు రంగు ముత్యంరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్బంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ ధర్మ ప్రచార సభ ను అన్ని జిల్లాలో శాఖ ఏర్పాటు చేయాలనీ కోరారు. ఈ సంస్థ ద్వారా జాతీయ అధ్యక్షులు అయ్యప్ప దాస్ ఆధ్వర్యంలో కేరళ రాష్ట్రం లోని శుభరిమల దేవస్థానం బోర్డు తో చర్చలు జరుపుతూ భక్తులకు జరిగే ఇబ్బందులను వారికీ వివరిస్తూ పరిష్కారం అయేలా చూస్తమన్నారు. శబరిమల దగ్గర మండల పూజ, మకరవిళ్క్ సందర్భంలోనే కాకుండా ప్రతినెలా ఐదు రోజులు అన్నదానం నిర్వహిస్తున్నమని తెలిపారు. ఇట్టి కార్యక్రమంనకు భక్తులు అన్ని విధాలా సహకారం అందించాలని కోరారు. శబరిమల వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసేలా ఏ బి ఏ పి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో జాతీయ కమిటీ సభ్యులు గంగాధర్,, రాష్ట్ర కార్యదర్శి దూశెట్టి భాస్కర్ , కోశాధికారి పోతారాజుల రమేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు భూపతి శ్రీనివాస్, పి ఆర్ ఓ సంతోష్ కుమార్, కామాండెంట్ తిరుపతి, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు జేరిపోతుల లక్ష్మణ్, కార్యదర్శి మాశెట్టి నరేష్, పి ఆర్ ఓ చౌదర్ రెడ్డి, కమాండెంట్ పులుసు ఎల్లేష్, సహాయ కార్యదర్శి అక్కల నరేష్, అయ్యప్ప దేవాలయం కమిటీ అధ్యక్షులు బెలీదే శ్రీనివాస్, కార్యదర్శి రాంబాబు, కోశాధికారి బచ్చు శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఇస్లావత్ నగేష్, రాము, గురవయ్య జిల్లాకమిటి సభ్యులు సుంకాని శ్రీనివాస్, యాకుబ్ రెడ్డి సురుగురు శ్రీనివాస్, శ్యామ్, మల్లయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా అయ్యప్ప దీక్ష లో సేవచేస్తూన్న వారిని, వివిధ జిల్లా నుండి వచ్చిన ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా నిర్మల్ జిల్లా నుండి శబరిమల కు వెళ్లే స్వాముల రూట్ మ్యాప్ పోస్టర్, ఆహ్వాన పత్రిక కు సభలో ఆవిష్కరణ చేశారు. భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సూర్యపేట జిల్లా గౌరవ అధ్యక్షులుగా అయ్యప్ప స్వామి దేవాలయం అధ్యక్షులు బెలీదే శ్రీనివాసులు ను నియమించారు. ఈ సందర్బంగా రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర అధ్యక్షులు పుల్లం రాజు ప్రకటించారు. గౌరవ అధ్యక్షులు గా ఎన్నికైన శ్రీనివాస్ లును, గౌరవ సలహా దారులుగా ఎంపికైన ఎలుగురి రాంబాబు గౌడ్, కుంభం రాజేందర్, అన్నెపర్తి రాజేష్ లను నియమించారు.




# కేసీఆర్ వస్తేనే తెలంగాణ సుభిక్షం

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో పలువురు యువకులు పార్టీలో చేరిక



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 12 (మీడియా టుడే ప్రతినిధి):**
శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్‌కు చెందిన పలువురు యువత శనివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో అట్టేపల్లి రామ ప్రభు ఆధ్వర్యంలో యువత బీఆర్ఎస్ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు. ప్రజలు ఆర్థిక ఇబ్బందులతో తీవ్ర అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన పలు సంక్షేమ పథకాలకు ప్రస్తుత ప్రభుత్వం గండికొట్టడంతో ప్రజల జీవన ప్రమాణాలు, సామాజిక పరిస్థితులు అధ్వాన్నంగా మారాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణలో మళ్లీ కేసీఆర్ నాయకత్వం రావాలని, ఆయన తిరిగి అధికారంలోకి వస్తే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించడంతో పాటు ప్రజలు సుభిక్షంగా ఉంటారనే ఆకాంక్షతో బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, సీనియర్ నాయకులు కలిదిండి రోజా, గంగాధర్, అట్టేపల్లి పురుషోత్తం, అట్టేపల్లి శ్రీరాములు, అట్టేపల్లి దయాకర్, బాబ్జీ, కృష్ణ, వీర రమేష్, తంగెళ్ల శ్రీనివాస్, యెడ్ల హరినాథ్, నాగిశెట్టి వినీత్, అట్టేపల్లి ప్రశాంత్, అడప అజయ్, శ్రీనివాస్ గౌడ్, హనీఫ్, ఎం. గంగాధర్, ఎ. దేవేందర్, ఎం. సాయి కుమార్ గౌడ్, కె. శ్రీను, కె. రాజు, టి. ప్రదీప్, సత్తి, చిన్న, నవీన్, తరుణ్, గన్నీ, పండు తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లకు ముందస్తు కౌన్సిలింగ్

### వినాయక చవితి సందర్భంగా అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసుల చర్యలు.



**సూర్యాపేట, సెప్టెంబర్ 12 (మీడియా టుడే):**
వినాయక చవితి పండుగ సందర్భంగా సూర్యాపేట పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు.ఇందులో భాగంగా పట్టణ పోలీస్‌స్టేషన్‌లో రౌడీ షీటర్లు, సమస్యాత్మక వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.పండుగ వేడుకలు, వినాయక మండపాలు, ఊరేగింపులు, నిమజ్జన కార్యక్రమాల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ సీఐ వెంకటయ్య హెచ్చరించారు. పాత నేర చరిత్ర కలిగిన వ్యక్తులను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించినట్లు తెలిపారు.శాంతిభద్రతలకు భంగం కలిగించే అవకాశం ఉన్న 30 మందికి పైగా వ్యక్తులపై బైండోవర్ చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని, అనుమానాస్పద ఘటనలు లేదా గొడవల సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సీఐ కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు అజయ్, సందీప్‌రెడ్డి, కనకరత్నం, పోలీసు సిబ్బంది శ్రీరాములు, రామ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ ఆగడాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ నిరసన



**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 12 న్యూస్**
ఈ రోజు రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న ఆగడాలు, అనైతిక చర్యలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బీఆర్ఎస్ పార్టీ ఈ నిరసన కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి గారు, టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి గారు, తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ కార్యవర్గ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి గారుతో కలిసి తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి చరణ్ రెడ్డి సామిడి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న బీఆర్ఎస్ పార్టీ తీరును తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పార్టీ ఎప్పటికప్పుడు ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమారూర్ గ్రామంలో పోషణ మాసం అవగాహన కార్యక్రమం



చిన్నంబావి, మీడియా టుడే సెప్టెంబర్ 11

చిన్నంబావి మండలం పెద్దమారూర్ గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జీపీఓ శ్రీశైలం, ఉపాధ్యాయురాలు షబానా మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు పోషకాహారం తీసుకోవడంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అంగన్‌వాడీ టీచర్ గోవిందమ్మ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు ప్రతిరోజూ ఆకుకూరలు, పప్పుధాన్యాలు, చిక్కుళ్లు, గుడ్లు, మాంసం తదితర పోషక పదార్థాలను ఆహారంలో భాగం చేసుకోవాలని తెలిపారు. శరీరానికి అవసరమైన శక్తి కోసం గోధుమలు, బియ్యం, రాగులు, జొన్నలు వంటి ధాన్యాలతో పాటు తగిన మోతాదులో కొవ్వు పదార్థాలు తీసుకోవాలన్నారు. సరైనపోషకాహారంతోనే తల్లి, బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు అరుణ, శోభారాణి, సుజాత, మాధవి, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నీటి ఎక్స్‌పైరీ డేట్ ఎంతో తెలుసా

**డాక్టర్. ఎండి డి.సి.తిరుపతిరావు సీనియర్ వైద్యులు ,చైతన్య హాస్పిటల్**

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్

మీడియా టుడే , సెప్టెంబర్ 12 :



కరీంనగర్ చైతన్య హాస్పిటల్ డాక్టర్. ఎండి డి.సి.తిరుపతిరావు సీనియర్ వైద్యులు మాట్లాడుతూ ఒక రోజు పాత నీటిని కొందరు పారబోస్తారుఒక వారం పాత నీటిని మరికొందరు తాగుతారు.కానీ వేల సంవత్సరాల క్రితం భూమిలో నిల్వైన నీటిని మాత్రం మనం అత్యంత స్వచ్ఛమైనదిగా భావిస్తాం!అయితే అసలు నీటి ఎక్స్‌పైరీ డేట్ ఎంత?ఈ ప్రశ్నకు సమాధానం తెలుసుకుంటే:నీటి గురించి మీ ఆలోచనే మారిపోవచ్చుచాలాసార్లు మనం మన సౌకర్యాన్ని బట్టి, మన ఆలోచనా విధానాన్ని బట్టి నీటికి ఒక "ఎక్స్‌పైరీ డేట్" నిర్ణయించేస్తుంటాం. కానీ నిజానికి దీనికి ఎలాంటి శాస్త్రీయ ఆధారమూ లేదు. ఒకసారి మన చుట్టూ జరుగుతున్న ఈ విచిత్రమైన పరిస్థితులను గమనించండి.

**నగరాల్లో:**

ఎక్కడైతే ప్రతిరోజూ మున్సిపల్ పంపుల్లో నీళ్లు వస్తాయో, అక్కడ నిన్నటి నీటిని "పాసిపోయాయి" అనుకుంటూ పారబోసేస్తారు.వీరి లెక్కలో ఎక్స్‌పైరీ డేట్: కేవలం 1 రోజు. నీళ్లు వారానికి ఒకసారే వచ్చే ప్రాంతాల్లోఅదే నీరు రెండు నుండి ఎనిమిది రోజుల పాటు అచ్చం ఫ్రెష్‌గా, తాగడానికి వీలుగానే ఉంటుంది. ఎవరూ పారబోయరు.వీరి లెక్కలో ఎక్స్‌పైరీ డేట్ 2 నుండి 8 రోజులు.

**పెళ్లిళ్లు, శుభకార్యాల్లో:**

టేబుల్ మీద కొత్త బిస్లరీ బాటిల్ ఓపెన్ చేయగానే, పక్కనే ఉన్న పాత బాటిల్‌ను పనికిరానిదిగా చూస్తూ అక్కడే వదిలేస్తారు లేదా పారేస్తారు.వీరి లెక్కలో ఎక్స్‌పైరీ డేట్ కొన్ని నిమిషాలు లేదా గంటలు మాత్రమేకానీ అసలు నిజం ఇంకోలా ఉంది..ఎడారిలోప్రయాణం చేసేటప్పుడు, తదుపరి నీటి వనరు దొరికే వరకు ప్రతి ఒక్క నీటి చుక్కా ఎంతో విలువైనదిగా, ఫ్రెష్‌గానే ఉంటుందిఎక్స్‌పైరీ డేట్ ఇంకో నీటి వనరు దొరికేంత వరకు.

**ప్రకృతిలో:**

డ్యామ్‌లలో, చెరువుల్లో నిల్వ ఉండే నీరు తదుపరి వర్షాకాలం వచ్చే వరకు, కొన్నిసార్లు కరవు కాలంలో 2-3 ఏళ్ల వరకు కూడా వాడుకలోనే ఉంటుంది. ఎక్స్‌పైరీ డేట్ కొన్ని సంవత్సరాలు.

**బోరు బావుల్లో:**

మనం భూమి లోపల 50 నుండి 500 అడుగుల లోతు నుండి తోడే నీరు వందల, వేల సంవత్సరాల నాటిది కావచ్చు. అయినా సరే, అదే నీటిని మనం అత్యంత సురక్షితమైనదిగా, ఆరోగ్యకరమైనదిగా భావిస్తాం.ఎక్స్‌పైరీ డేట్ వందల, వేల సంవత్సరాలు.. బహుశా ఎప్పటికీ అవ్వదుఆలోచించాల్సిన విషయం: నిజానికి నీటికి ఎటువంటి ఎక్స్‌పైరీ డేట్ ఉండదు. దాని కాలపరిమితిని నిర్ణయించేది కేవలం మన ఆలోచన, అది మనకు దొరికే లభ్యత, మరియు దాని పరిశుభ్రత మాత్రమే. నీరు సులభంగా దొరికినప్పుడు దాన్ని 'పాసిపోయింది' అంటాం అదే కరవు వచ్చినప్పుడు ఆ నీరే అమృతంతో సమానమైపోతుంది.ఒదుకే, నీటిని ఎంతో బాధ్యతగా, పొదుపుగా వాడుకుందాం. లేకపోతే, ప్రకృతిలో నీరు అయిపోవడానికి ముందే, మన అజాగ్రత్త మనల్ని దాహంతో అలమటించేలా చేస్తుంది. మన భవిష్యత్తును కాపాడుకోవడానికి ఒక పిలుపు.. డాక్టర్. ఎండి డి.సి.తిరుపతిరావు సీనియర్ వైద్యులు చైతన్య హాస్పిటల్ కరీంనగర్ అన్నారు.

# ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలి: అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్**



వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి సెప్టెంబర్ 12

శనివారం అదనపు కలెక్టర్ గోపాల్‌పేట మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను(రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు నిర్వహించిన ఓటర్ల నమోదు ప్రత్యేక శిబిరాల్ని) ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రత్యేక నమోదు శిబిరాల నిర్వహణ, ఓటర్ల నమోదు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పోలింగ్ కేంద్రాల్లో బూత్ స్థాయి అధికారులు (బీూూ) నిర్వహిస్తున్న విధులను పరిశీలించారు. ప్రత్యేక ప్రచార దినోత్సవం సందర్భంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చే అర్హులైన పౌరులకు అవసరమైన సమాచారం అందిస్తూ, ఓటరు జాబితాలో పేర్ల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియలను నిబంధనల మేరకు నిర్వహించాలని అధికారులకు సూచించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ అర్హులుగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా బీూూలు ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా యువత ఓటరుగా నమోదు చేసుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. కొత్త ఓటర్ల నమోదుకు ఫారం-6, ఓటరు జాబితాలో వివరాల సవరణలకు ఫారం-8 ద్వారా దరఖాస్తులను స్వీకరించాలని తెలిపారు. మరణించిన వ్యక్తుల పేర్లు, శాశ్వతంగా చిరునామా మారిన ఓటర్ల వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి పారదర్శకంగా తొలగించే ప్రక్రియ చేపట్టాలని సూచించారు. తహసిల్దార్ తిలక్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మా కుటుంబం అంటే ఏమిటో ప్రజలందరికీ తెలుసు

**మా పై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్న మా సోదరీ, ఆమె భర్త మాటలు నమ్మకండి**

**రాబోయే రోజుల్లో ప్రజలే మంచి గుణ పాఠం చెప్పుతారు - ప్రముఖ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజా వైద్యులు వేము గంగరాజు**



ఖమ్మం సెప్టెంబర్ 12. (మీడియా టుడే)

కల్లూరు మండల పరిధి పెద్దకొరుకొండి గ్రామానికి చెందిన మాజీ గ్రామ మహిళా సర్పంచ్ వేము రత్తమ్మ ఇస్సాకు దంపతులకు జన్మించిన ప్రథమ కుమారుడు అయినటువంటి వేము గంగరాజు పై ఇటీవల సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న విషయం అందరికీ తెలిసిందే. అందులో భాగంగా గంగరాజు సోదరి కొండా కనకరాణి, ఆమె భర్త కొండ సుందర్ రావు అనేక విధాలుగా బ్లాక్ మెయిల్ చేస్తూ అనేక రకాలుగా సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న వీడియోలను గంగరాజు కొట్టి పారవేశారు. ఆయన సోదరి కనకరాణి ఆమె భర్త సుందర్ మాట్లాడే మాటల్లో అర్థం లేదు అని అటువంటి మాటలు ఈ ఉమ్మడి, ఖమ్మం జిల్లా ప్రజలు నమ్మవద్దు అని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. అంతే కాకుండా ఆమె ఆరోగ్యవంతంగా ఉండదని, వైద్యులే తెల్సారని ఆయన ఓపోయారు. దీని వెనుక పెద్ద కుట్ర కూడా దాగి ఉందని గంగరాజు స్పష్టం చేశారు.

**డాక్టర్ గంగరాజు కు మా అండ, సత్యం కోసం మా స్వరం**

డాక్టర్ గంగరాజు పై జరుగుతున్న తప్పుడు ప్రచారాలను అసత్య ఆరోపణలను ఎవ్వరూ నమ్మవద్దని ఆయన అభిమానులు శ్రేయో భిలాషులు కుటుంబ సభ్యులను మనస్ఫూర్తిగా కోరుతున్నామని ఒక మనిషి గురించి కొన్ని మాటలు విని తీర్పు చెప్పడం చాలా సులభం. కానీ ఆ మనిషి చేసిన సేవలను చూపించిన మంచి తనాన్ని కుటుంబం కోసం వేసిన త్యాగాలను ఎన్నో సంవత్సరాలుగా ఆయనతో ఉన్న అనుబంధాన్ని అర్థం చేసుకోవడం మాత్రం అంత సులభం కాదని ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు అంటున్నారు. డాక్టర్ గంగరాజు ని దగ్గరగా చూసిన వారికి ఆయన, ఆయన నిజాయితీ ఏమిటో ఆయన మంచితనము సేవా భావం ఆప్యాయత ఏమిటో అందరికీ అర్థమయ్యేలా తెలుసని ఆయన మంచి తనాన్ని ఎవరూ బలహీనతగా భావించకూడదని, కనక రాణి కుటుంబంలోని ఆప్యాయమైన చెల్లెలు చిన్నప్పటి నుంచి అల్లారు ముద్దుగా పెంచి చదివించి వివాహం చేశామని వారి కుటుంబం ఎప్పుడు కష్టాల్లో ఉన్న, అన్ని రకాలుగా మా వంతు వారికి సహాయ సహకారాలు అందించిన ఘనత డాక్టర్ గంగరాజుకు, ఆయన సోదరుడు రాధాకృష్ణ కే దక్కుతుందని ప్రజలు అంటున్నారు. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో సొంత సోదరి అన్నదమ్ముల మీద ఇలా అనటం ఎంత భావ్యం మీరే తేల్చండి అంటూ కొండ సుందరం వ్యక్తిగత అభి ప్రాయాలు అపార్థాలు ఇతరుల మాటలు ఒక కుటుంబం బంధాన్ని దెబ్బతీయకుండాఒక్కసారి ప్రశాంతంగా ఆలోచించండి నిజం ఏమిటో మీ అంతరాత్మకు తెలుసని డాక్టర్ గంగరాజు మీ కుటుంబం కోసం ఏమి చేశాడో ఎన్ని త్యాగాలు చేశాడో అంతే కాకుండా కలపాల్సిన కుటుంబాలను విడదీయడం కాదని విడిపోయే మనసులను కలవడం గొప్పని జిల్లాలో ఎంతో మంది పేదవారికి ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నారు ఆయనే మన గంగరాజు డబ్బు మనిషికి ఎప్పుడు శాశ్వతం కాదని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏ వ్యక్తిని అడిగినా కూడా ఆయనను మనము ఆరాధించే దేవుడులా పూజిస్తారని ప్రజలు నుండి ఎక్కడ విన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. కానీ ఇంత జరిగినా కూడా గంగరాజు అభిమానులుగా మేము ఎవరిని కించపరచమని ఎవరితోనూ వ్యక్తిగతంగా శత్రుత్వం పెట్టుకోమని అన్యాయం జరిగినప్పుడు మౌనంగా కూడా ఉంటా మని మా మాటల్లో అవే ఆవేశం కంటే ఆత్మీయత ఉంటుందని మా స్పందనలో ద్వేషం కంటే నిజం ఉంటుందని మా పోరాటంలో వ్యక్తిగత కక్ష కాదు సత్యం న్యాయం కుటుంబం బంధాలు పరిరక్షణ మాత్రమే ఉంటుందని గంగరాజు అభిమానులు అను కుంటున్నారు. అందులో భాగంగానే గంగరాజు మీరు ఒంటరిగా లేరు మీ మంచితనాన్ని సేవను వ్యక్తిత్వాన్ని నమ్మే ప్రతి ఒక్కరూ మీ వెంటే ఉన్నామంటూ కాలం అన్నిటికీ సమాధానం చెబుతుందని అసత్యం ఎంత కాలం నిలిచినా చివరికి సత్యమే గెలు స్తుందని సత్యం కోసం న్యాయం కోసం కుటుంబా ఐక్యత కోసం మీరు ఎంతో పోరాటం చేస్తున్నారని జిల్లా ప్రజలు అనుకుంటున్నారు. ఏది ఏమైనా మంచితనానికి ఆలస్యం ఉండొచ్చేమో కానీ ఓటమి ఉండదని వారు స్పష్టం చేశారు.

# జ్యోతి మరణం విషాదకరం

**సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ రాములుని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి.**

మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 12);

జ్యోతి మరణం విషాదకరమని శనివారం జిల్లా కేంద్రానికి విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్రెడ్డి సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు కుటుంబాన్ని పరామర్శించారు. తెలంగాణ అమరవీరుల స్మారక ట్రస్ట్ అధ్యక్షులు,సిపిఐ మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డికమ్యూనిస్టు పార్టీ ప్రజా ఉద్యమాలకి ఉతంగా నిలిచిన కామ్రేడ్ జ్యోతి ఆకస్మిక మరణం పెను విషాదకరమని తెలంగాణ అమరవీరుల స్మారక ట్రస్ట్ అధ్యక్షులు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. శనివారం అమరచింత మండల కేంద్రంలోని శ్రీకృష్ణ నగర్ గొల్లవీధిలో ఈనెల 6న తీవ్రమైన అనారోగ్యంతో మృతి చెందిన సిపిఐ జిల్లా కార్యదర్శి కే.విజయరాములు సతీమణి,పంచాయతీ కార్యదర్శి జ్యోతి చిత్రపటానికి చాడ వెంకటరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి విజయ రాములు కుటుంబాన్ని ఓదార్చారు. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ విజయ రాములు చిన్నతనము నుండి విప్లవ భావజాలంతో పెరిగారని, ప్రజా సమస్య పరిష్కారం సమసమాజ స్థాపనే లక్ష్యంగా సాగిన పోరాటాల్లో పాలకుల అనేక నిర్బంధాలను జైలు జీవితాలు సైతం అనుభవిస్తూ అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న జ్యోతి ఏనాడు బూర్జువ ఆలోచనల వైపు నడవలేదని అన్నారు. కుటుంబ పోషణ, బాధ్యత కోసం జ్యోతి అనేక ఇబ్బందులు అవమానాలు ఎదుర్కొన్నారని, ఉన్నత చదువులు చదువుకొని గ్రామ పంచాయతీ కార్యదర్శిగా ప్రభుత్వ ఉద్యోగం పొందిందని అన్నారు. జ్యోతిని క్యాన్సర్ మహమ్మారి కవలించడం బాధాకరమని శాస్త్ర సాంకేతిక రంగాల అత్యాధునిక వైద్య సేవల అందుబాటులో ఉన్నాయని ప్రగల్బాలు పలుకుతున్న క్యాన్సర్ లాంటి రోగాలకు నేటికీ పూర్తిస్థాయి వైద్యం లేదని అన్నారు. జ్యోతి కమ్యూనిస్టు కార్యకర్తల పట్ల నాయకుల పట్ల ఎంతో అభిమానం చూసేవారని అన్నారు. జ్యోతి మరణం కమ్యూనిస్టు పార్టీకి విజయ రాములు కుటుంబానికి ఎంతో తీరనిలోటని జ్యోతి ఆశయ సాధనకు పార్టీ శ్రేణులు సంసిద్ధులు కావాలని పిలుపునిచ్చారు. ఈ



కార్యక్రమంలో తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనారాయణ, సిపిఐ మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి బ్రుంగి బాలకిషన్, సిపిఐ నేత పరమేశ్ గౌడ్,సిపిఐ నేతలు అబ్రహం శ్రీహరి నరసింహ శెట్టి రాబర్ట్ అబ్రహం,మోషభరత్, లక్ష్మీనారాయణ శెట్టి సురేష్, రాంపూర్ సర్పంచ్ నాగరాజ్, శ్యాంసుందర్, రవీందర్, కథలప్ప, లక్ష్మీనారాయణ, కుమార్, బాలరాజ్, రవీందర్, బాలకృష్ణ, బాలస్వామి,నాగేంద్రం కురుమూర్తి, గీత, పద్మావతి, శ్యామల, శారద,భారతి, లయ తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గం ద్వారా కేసులకు సత్వర పరిష్కారం

**సత్వర న్యాయం అందించడమే లోక్ అదాలత్ లక్ష్యం: జిల్లా ప్రధాన న్యాయమూర్తి బాకరాజు శ్రీనివాసరావు**

**3వ జాతీయ లోక్ అదాలత్‌లో 6,617 కేసుల పరిష్కారం**




వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి ి రమేష్ రెడ్డి సెప్టెంబర్ 12

శనివారం వనపర్తి పట్టణంలోని జిల్లా ప్రధాన న్యాయస్థానం ఆవరణంలో జిల్లా న్యాయ సేవల విభాగం ఆధ్వర్యంలో 3వ జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించారు. వనపర్తి జిల్లా ప్రధాన న్యాయమూర్తి బాకరాజు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జాతీయ లోక్ అదాలత్‌లో వివిధ రకాల కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి బాకరాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ "రాజీ మార్గమే రాజమార్గం" అని పేర్కొన్నారు. లోక్ అదాలత్ ద్వారా అనేక కేసులను ఇరుపక్షాల అంగీకారంతో సత్వరమే పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. రాజీ పద్ధతిలో కేసులను పరిష్కరించుకోవడం ద్వారా సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు ఇరుపక్షాలకు త్వరితగతిన న్యాయం లభిస్తుందని అన్నారు. సత్వర న్యాయం అందించడమే లోక్ అదాలత్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించు కునేందుకు ప్రజలు ముందుకు రావాలని సూచించారు. లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవడం ద్వారా తమ విలువైన సమయాన్ని ఆదా చేసుకోవచ్చని పేర్కొన్నారు. వనపర్తి లో 3వ జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 6,617 కేసులు రాజీ అయ్యాయని తెలిపారు. ఇందులో 1,639 క్రిమినల్ కేసులు, 19 సివిల్ కేసులు, 4,959 ప్రీ-లిటిగేషన్ కేసులు పరిష్కారమయ్యాయి. లోక్ అదాలత్ ద్వారా ఇరుపక్షాల పరస్పర అంగీకారంతో కేసులను పరిష్కరించుకోవడం వల్ల న్యాయస్థానాల్లో పెండింగ్ కేసుల సంఖ్య తగ్గడంతో పాటు ప్రజలకు సత్వర న్యాయం అందుతుందని న్యాయమూర్తి తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోక్సో కోర్టు న్యాయమూర్తి, అదనపు జిల్లా జడ్జి కె. లావణ్య బాలరెడ్డి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి జి. కలర్చన, అదనపు సీనియర్ సివిల్ జడ్జి కె. కవిత, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి దీపా కాసరగడ్డ, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు సీఎం

# సహాయ నిధి ఆర్థిక భరోసా

**బండారుపల్లిలో బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

ములుగు జిల్లా బండారుపలి సెప్టెంబర్12(మీడియా టుడే)

ములుగు మున్సిపాలిటీ పరిధిలోని బండారుపల్లిలో రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలతో సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధితులకు పంపిణీ చేశారు. ములుగు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లావుడ్య రమేష్ ఆధ్వర్యంలో, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కేకర్ల అశోక్ సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అనారోగ్యంతో వైద్య ఖర్చులు భరించలేని పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని నాయకులు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు



అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు.

# గుడిబండలో రెండేళ్లుగా పనిచేయని బోర్‌కు మరమ్మతులు



కోదాడ, సెప్టెంబర్ 12 (మీడియా టుడే)–: కోదాడ మండల పరిధిలో గుడిబండ గ్రామంలోని పాత గుడిబండ బొడ్రాయి వద్ద గత రెండు సంవత్సరాలుగా పనిచేయని బోర్‌ను గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య, పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో మరమ్మతులు చేయించడం జరిగింది. బోర్‌ను రిపేర్ చేయించి, నీటిని పైపుల ద్వారా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. వారు మాట్లాడుతూ. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

# పట్టాభి రామచంద్ర స్వామి ఆలయనికి పట్టు వస్త్రాలు బహుకరణ

**భూపాలపల్లి/గణపురం మీడియా టుడే సెప్టెంబర్ 12:**



జిల్లాలోని గణపురం మండల కేంద్రనికి చెందిన కీ.శే. తిరుణహరి శ్రీనివాస చార్యులు ప్రమీల దంపతుల కుమారుడు తిరుణహరి శశిధర్ శ్రీలత దంపతుల కుమార్తె నేత్రషణ్ముకి మొదటి జన్మదినం సందర్భంగా గణపురం మండల కేంద్రంలోని పట్టాభి రామచంద్ర స్వామి ఆలయానికి పట్టువస్త్రాలు బహుకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు కృష్ణమాచార్యులు వారికి తీర్థ ప్రసాదాలు ఆశీర్వచనలు అందించారు.

# పాత రామంతాపూర్‌లో పేకాట గుట్టు రట్టు!

**ఇంట్లోనే జూదం.. ఉప్పల్ పోలీసుల మెరుపుదాడి**

**8 మంది అరెస్ట్.. రూ.15,100 నగదు, 7 సెల్‌ఫోన్లు స్వాధీనం**



**ఉప్పల్, సెప్టెంబర్ 12 (మీడియా టుడే):**

పాత రామంతాపూర్‌లో ఇంటినే పేకాట స్థావరంగా మార్చుకుని డబ్బులు పెట్టి జూదం ఆడుతున్నారన్న సమాచారంతో ఉప్పల్ పోలీసులు దాడి చేశారు. ఈ ఘటనలో ఎనిమిది మందిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.15,100 నగదు, ఏడు మొబైల్‌ఫోన్లు, 120 పేకముక్కలను స్వాధీనం చేసుకున్నారు.

సెప్టెంబర్ 11న రాత్రి 9.30 గంటల సమయంలో పాత రామంతాపూర్‌లోని ఓ ఇంట్లో పేకాట జరుగుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఉప్పల్ పోలీస్‌స్టేషన్ అధికారులు, రామంతాపూర్ పెట్రోలింగ్ సిబ్బంది, మొబైల్–1, బ్లూకోల్ట్స్ సిబ్బంది సంయుక్తంగా దాడి నిర్వహించారు.

దాడిలో ఇంటి యజమాని జెల్లారపు వెంకటప్పారావు, ఎస్. హనుమనాయుడు, పోల వెంకట రమణ, భూమి తిరుపతి, మునిపోని నాయుడు, గోర్లి హరినాథ్, తిరుపతి సతీష్, మనపాటి అంజనేయులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.10,100 నగదు, ఏడు మొబైల్‌ఫోన్లు స్వాధీనం చేసుకోగా.. పేకాట స్థావరం వద్ద ఉన్న రూ.5,000 టేబుల్ క్యాష్, 120 పేకముక్కలను సీజ్ చేశారు. ఘటనపై కేసు నమోదు చేసి నిందితులపై చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు ఉప్పల్ పోలీసులు తెలిపారు.

# భక్తితో పాటు ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి: వడ్డేపల్లి రాజేశ్వరరావు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 12 (మీడియా టుడే ప్రతినిధి):**

కూకట్‌పల్లి నియోజకవర్గం కెపిహెచ్‌బి 6వ ఫేజ్‌లోని సీనియర్ సిటిజన్స్ పార్క్‌లో ఆర్.జి.వి.వి. ఫౌండేషన్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించే ఉద్దేశంతో మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై భక్తులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ.. వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూనే పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. మట్టి వినాయకులను ప్రతిష్ఠించడం ద్వారా పర్యావరణానికి హాని కలగకుండా పండుగను నిర్వహించవచ్చని తెలిపారు. సహజసిద్ధమైన మట్టి వినాయకుల వినియోగాన్ని ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ఆర్.జి.వి.వి. ఫౌండేషన్ చైర్మన్ ఎన్. రత్న గురు ప్రసాద్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని రాజేశ్వరరావు అభినందించారు. సమాజ శ్రేయస్సు, పర్యావరణ పరిరక్షణ కోసం ఫౌండేషన్ ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్‌లో మరింత విస్తృతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు గురు ప్రసాద్, సీనియర్ సిటిజన్స్, స్థానిక ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి అరకిలోమీటరుకు వ్యర్థాల సేకరణ

**కేంద్రాలు ఏర్పాటు చేయాలి -వాణిజ్య భవనాల్లో మహిళా మరుగుదొడ్లు తప్పనిసరి చేయాలి**

**పట్టణ పరిశుభ్రత, మహిళల సౌకర్యాలపై 'జీరో టాలరెన్స్' విధానం అవసరం**

**కోర్ అర్బన్ రీజియన్ బిల్లుపై కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతీ రెడ్డి**



**హైదరాబాద్, సెప్టెంబర్ 12 (మీడియా టుడే)–:** పట్టణ ప్రాంతాల్లో ఘన వ్యర్థాల నిర్వహణకు పటిష్ఠ వ్యవస్థను ఏర్పాటు చేయడంతోపాటు ప్రతి అరకిలోమీటరుకు వ్యర్థాల సేకరణ కేంద్రాలు నెలకొల్పాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతీ రెడ్డి సూచించారు. కొత్తగా నిర్మించే షాపింగ్ కాంప్లెక్సులు, వాణిజ్య భవనాల్లో మహిళల కోసం ప్రత్యేక మరుగుదొడ్లను తప్పనిసరి చేయాలని కోరారు. శనివారం రాష్ట్ర శాసనసభలో 'కోర్ అర్బన్ రీజియన్ (ఇంటిగ్రేటెడ్ గవర్నెన్స్) బిల్లు--2026'పై జరిగిన చర్చలో ఆమె మాట్లాడారు. పర్యావరణ సుస్థిరత, వాతావరణ మార్పులపై కార్యాచరణ, లింగ సమానత్వం, సార్వత్రిక ప్రాప్యత, సమ్మిళిత పట్టణ రూపకల్పన, ట్రాఫిక్ నిర్వహణ వంటి అంశాలతో సమగ్ర కార్యాచరణ వ్యవస్థను ప్రతిపాదించడం అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. వీటితోపాటు ఘన వ్యర్థాల సేకరణ, తరలింపు, నిర్మూలనకు స్పష్టమైన ప్రణాళికను రూపొందించాలని సూచించారు. ఒక నగరంలోకి ప్రవేశించే వారికి మొదట కనిపించే పరిసరాలే ఆ నగరంపై తొలి అభిప్రాయాన్ని కలిగిస్తాయని పద్మావతీ రెడ్డి అన్నారు. పరిశుభ్రమైన రహదారులు, క్రమబద్ధమైన వ్యర్థాల నిర్వహణ, ప్రజలకు అందుబాటులో ఉండే పౌర సదుపాయాలు నగర అభివృద్ధికి ప్రధాన సూచికలని పేర్కొన్నారు. ప్రతి ఇంటి నుంచి ఘన, జీవ వ్యర్థాలు వెలువడుతున్నాయని, నిర్మాణ పనుల ద్వారా శిథిల వ్యర్థాలు, ఆసుపత్రుల నుంచి జీవవైద్య వ్యర్థాలు, హోటళ్లు, వీధి ఆహార కేంద్రాల నుంచి ఆహార వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయని వివరించారు. వాటి స్వభావానికి అనుగుణంగా సేకరించి, శాస్త్రీయ పద్ధతిలో తరలించి, సురక్షితంగా నిర్మూలించే వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. "మనిషి ఉన్న ప్రతి చోటా ప్రతిరోజూ వ్యర్థం ఉత్పత్తి అవుతుంది. అందువల్ల వ్యర్థాల నిర్వహణ అప్పుడప్పుడు చేపట్టే కార్యక్రమంగా కాకుండా ప్రతిరోజూ నిరంతరాయంగా కొనసాగే వ్యవస్థగా ఉండాలి" అని ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం అనేక ప్రాంతాల్లో రహదారుల పక్కన, పాదచారి మార్గాల మూలల్లో, ఖాళీ స్థలాల్లో చెత్తను పారవేస్తున్నారని చెప్పారు. కొద్దిరోజుల్లోనే అది భారీ చెత్త కుప్పగా మారి దుర్వాసన వెదజల్లడంతోపాటు వీధి కుక్కలు చేరడానికి కారణమవుతోందన్నారు. దీనివల్ల ప్రజారోగ్యంతోపాటు నగర పర్యావరణం, సౌందర్యం దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు నగర రూపకర్తలు, ఆర్కిటెక్టుల సహకారంతో ప్రతి అరకిలోమీటరుకు ఒక వ్యర్థాల సేకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కేంద్రాలు సాధారణ చెత్త కుండీల మాదిరిగా కాకుండా నగర సౌందర్యంలో భాగంగా కనిపించేలా ఆకర్షణీయంగా, శాస్త్రీయంగా రూపకల్పన చేయాలన్నారు. ప్రజలు నడిచి వెళ్లగలిగే దూరంలో వ్యర్థాల సేకరణ కేంద్రాలు ఉంటే ఎక్కడపడితే అక్కడ చెత్త పారవేసే పరిస్థితి తగ్గుతుందని చెప్పారు. పురపాలక సంస్థలకు వ్యర్థాల సేకరణ, తరలింపు, నిర్వహణ కూడా సులభతరం అవుతుందన్నారు. నగరం నివసించడానికి ఆరోగ్యకరంగా, చూడటానికి ఆహ్లాదకరంగా ఉండాలంటే పరిశుభ్రత విషయంలో 'జీరో టాలరెన్స్' విధానాన్ని అమలు చేయాలని కోరారు. పట్టణ ప్రణాళికలో మహిళల అవసరాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని పద్మావతీ రెడ్డి సూచించారు. మహిళలు బయటకు వచ్చినప్పుడు సురక్షితమైన మరుగుదొడ్లు అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఇంటికి చేరేవరకు కనీస సౌకర్యం అందుబాటులో లేకపోవడం మహిళల ఆరోగ్యం, గౌరవానికి సంబంధించిన అంశమని పేర్కొన్నారు. కొత్తగా నిర్మించే ప్రతి షాపింగ్ కాంప్లెక్స్, వాణిజ్య భవనం, ఇతర ప్రజా వినియోగ భవనాల్లో మహిళల కోసం ప్రత్యేక మరుగుదొడ్డిని తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. కనీసం ఆరు అడుగుల పొడవు, ఆరు అడుగుల వెడల్పుతో స్థలం కేటాయించడం భవన యాజమాన్యాలకు పెద్ద భారం కాదన్నారు. భవన నిర్మాణ అనుమతుల్లోనే దీనిని తప్పనిసరి నిబంధనగా చేర్చాలని, మరుగుదొడ్ల పరిశుభ్రత, నిర్వహణ బాధ్యతను సంబంధిత భవన యాజమాన్యానికే అప్పగించాలని సూచించారు. మహిళలకు మరుగుదొడ్ల ఏర్పాటు ఐచ్ఛిక సదుపాయంగా కాకుండా తప్పనిసరి పౌర అవసరంగా గుర్తించాలని కోరారు. మహిళల గౌరవం గురించి మాట్లాడటంతోపాటు అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించినప్పుడే నిజమైన సమ్మిళిత పట్టణాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే అభివృద్ధి చెందిన పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఆచరణాత్మక పరిష్కారాలు రూపొందించాలని సూచించారు. కొత్తగా ఈ వ్యవస్థ పరిధిలోకి వచ్చిన 24 గ్రామాల్లో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి పునాది వేయాలన్నారు. అభివృద్ధి చెందని ప్రాంతాలకు సమగ్ర మాస్టర్ ప్లాన్ రూపొందించడంతోపాటు ఇప్పటికే అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలకు ఆర్కిటెక్టులు, పట్టణ ప్రణాళికా నిపుణుల సహకారంతో పరిష్కారాలు కనుగొనాలని కోరారు. ఘన వ్యర్థాల నిర్వహణ, మహిళా మరుగుదొడ్లు, పర్యావరణ పరిరక్షణ, సార్వత్రిక ప్రాప్యత వంటి అంశాలను పట్టణ ప్రణాళికలో తప్పనిసరిగా పొందుపరిస్తే నగర జీవన ప్రమాణాల్లో స్పష్టమైన మార్పు వస్తుందని ఉత్తమ్ పద్మావతీ రెడ్డి పేర్కొన్నారు.

# విజయానికి సరైన మార్గదర్శకత్వం ఎంతో ముఖ్యం

**పక్కా ప్రణాళికతో చదివి విజయం సాధించండి.**

**పోటీ పరీక్షల సమయంలో ఒత్తిడిని జయించి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగండి.- జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**





**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , సెప్టెంబర్ 12**

: జిల్లాలో ఎస్ఐ, కానిస్టేబుల్‌తో పాటు వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు సరైన మార్గదర్శకత్వం అందించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈసదస్సులో పోటీ పరీక్షలకు అవసరమైన సబ్జెక్టుల వారీగా పరీక్షల విధానం, సమయపాలన, ప్రిపరేషన్ ప్రణాళిక, పరీక్షల్లో విజయానికి అనుసరించాల్సిన వ్యూహాలు, ఫిజికల్ టెస్ట్, గ్రౌండ్ ఈవెంట్స్‌కు సంబంధించిన అంశాలతో పాటుగా తదితర అంశాలపై నిపుణులచే ప్రత్యేక అభ్యర్థులకు అవగాహన కల్పించాడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అభ్యర్థులను ఉద్దేశించి మాట్లాడుతూ....పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు ముందుగా ఏయే సబ్జెక్టుల్లో బలహీనంగా ఉన్నారో గుర్తించి, ప్రణాళిక ప్రకారం ఆయా సబ్జెక్టులపై ఎక్కువ దృష్టి సారించి సబ్జెక్టులపై పట్టు సాధించాలన్నారు. చదువుతున్న సమయంలో ఏవైనా సందేహాలు ఉంటే వాటిని తమలోనే ఉంచుకోకుండా నిపుణులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. ప్రతి సబ్జెక్టుకు నిర్దిష్ట వెయిటేజీ ఉంటుందని, దానికి అనుగుణంగా ప్రిపరేషన్ కొనసాగిస్తే పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న సమయంలో అభ్యర్థులు ఒత్తిడికి లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు పరీక్షల సమయంలో ఆందోళన, భయాన్ని పక్కనపెట్టి ప్రశాంతంగా ప్రిపేరేషన్ కొనసాగిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. అభ్యర్థులు ప్రతిరోజూ ఒక ప్రణాళికను రూపొందించుకుని, దాని ప్రకారం చదువును కొనసాగించాలని, సమయపాలన, క్రమశిక్షణ, నిరంతర సాధనతో లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. చిన్న చిన్న వైఫల్యాలకు నిరుత్సాహపడకుండా, వాటిని పాఠాలుగా తీసుకుని మరింత పట్టుదలతో ముందుకు సాగాలని అన్నారు. అభ్యర్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుని , పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఈ సదస్సు ఎంతగానో ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ లక్ష్య సాధన దిశగా ముందుకు సాగి ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమలో డిఎస్పీలు నాగేంద్రచారి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, సి.ఐ లు, ఎస్.ఐ లు, స్కిల్‌గురు డా. విజయరఘు రామరాజువీదూా (ఎ=), గ్రాష్ట్రణఆల్ ఇండియా పోలీస్ ట్రైనర్, జఋ లైఫ్ కోచ్ ఎ పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ట్రైనర్ , మహేష్ కుమార్ హీూ (జుఅస్త్రశ్రీఅంష్ట్ర), నవీన్ సుందర్ వెర్బల్ ట్రైనర్ , అమరేష్ క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ ట్రైనర్, పోలీస్ సిబ్బంది, అభ్యర్థులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**శేరిలింగంపల్లిలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 12 (మీడియా టుడే ప్రతినిధి):**

పేద ప్రజలకు సంక్షేమ పథకాలను మరింత పారదర్శకంగా, సులభతరంగా అందించాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టిందని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. శనివారం శేరిలింగంపల్లి నియోజక వర్గం ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్‌లోని గోదాకృష్ణ ఫంక్షన్ హాల్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఎస్ఓ కళ్యాణ్, మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావులతో కలిసి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతిగా పనిచేస్తున్నారని అన్నారు. పేద ప్రజల ఆకలి తీర్చేందుకు సన్నబియ్యం పంపిణీ చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. గతంలో ఉన్నత కుటుంబాలకే పరిమితమైన సన్నబియ్యాన్ని పేదల కంచంలోకి తీసుకురావడం గొప్ప నిర్ణయమన్నారు. సన్న రకం ధాన్యం సాగును ప్రోత్సహించేందుకు రైతులకు నగదు ప్రోత్సాహకాలు అందించడం ముఖ్యమంత్రి దూరదృష్టికి నిదర్శనమని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి శేరిలింగంపల్లి నియోజకవర్గ పేద ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో మొత్తం 94,482 రేషన్ కార్డులను పంపిణీ చేసినట్లు గాంధీ వెల్లడించారు. రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అర్హత ఉన్న ప్రజలు మీ–సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకొని రేషన్ కార్డులు పొందాలని సూచించారు. ప్రజాపంపిణీ వ్యవస్థను సాంకేతికంగా మరింత బలోపేతం చేసి పారదర్శకంగా రేషన్ అందించాలనే ఉద్దేశంతో స్మార్ట్ రేషన్ కార్డులను రూపొందించినట్లు తెలిపారు. స్మార్ట్ కార్డులో క్యూ.ఆర్. కోడ్‌తో పాటు కుటుంబ సభ్యుల వివరాలను పొందుపరిచారని, కార్డును సులభంగా తీసుకెళ్లే విధంగా రూపొందించారని చెప్పారు. దీని ద్వారా రేషన్ పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని అన్నారు. పెరుగుతున్న జనాభా, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మరిన్ని రేషన్ షాపులను ఏర్పాటు చేయాలని గాంధీ కోరారు. ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండే విధంగా రేషన్ దుకాణాల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే కార్యక్రమాల్లో భాగంగా ఎల్లమ్మబండలో త్వరలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా మహిళా భవన్ నిర్మాణాన్ని కూడా త్వరలో చేపడతామని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమమే తన ధ్యేయమని, శేరిలింగంపల్లి నియోజకవర్గానికి అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తూ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని గాంధీ తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, రేషన్ డీలర్లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ మాక్ అసెంబ్లీ ప్రజా సమస్యలపై ప్లకార్డులతో నిరసన

**ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్న బండారి లక్ష్మారెడ్డి**

**సభలో ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్ఎస్ సభ్యుల ప్రశ్నలు**



**ఉప్పల్, సెప్టెంబర్ 12 (మీడియా టుడే):**
తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మాక్ అసెంబ్లీ నిర్వహించారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్యమంత్రి పాత్ర పోషించగా, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు స్పీకర్‌గా వ్యవహరించారు. మాక్ అసెంబ్లీలో ప్రజా సమస్యలను ప్రస్తావిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు. రాష్ట్రంలోని వివిధ సమస్యలు, ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఇతర ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్నారు. ప్రభుత్వ విధానాలు, ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ నాయకులు తమ నిరసనను వ్యక్తం చేశారు.

# అక్రమాలపై ప్రశ్నించే గొంతుకగా టీఆర్‌పీ

**ఉమామహేశ్వరుడి సాక్షిగా తీన్మార్ మల్లన్న పాదయాత్రకు మద్దతు.**

**దేవుడి సొమ్ముతో అక్రమాలకు పాల్పడితే సహించేది లేదు.- బీసం ఆంజనేయులు.**




**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 12):**
రాష్ట్రంలో జరుగుతున్న అక్రమాలు, అవినీతి, ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా తీన్మార్ మల్లన్న ముందుకు సాగుతున్నారని తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు బీసం ఆంజనేయులు అన్నారు. ఆయన ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట అంబేద్కర్ చౌరస్తా (లింగాల) నుంచి ఉమామహేశ్వరం దేవస్థానం వరకు సుమారు 12 కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించారు. ఉమామహేశ్వర క్షేత్రానికి చేరుకున్న అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, తీన్మార్ మల్లన్న చేపట్టనున్న 14 వేల కిలోమీటర్ల పాదయాత్ర విజయవంతం కావాలని స్వామివారిని కోరారు. హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న గోల్కొండ కోట నుంచి సెప్టెంబరు 17న ప్రారంభించనున్న ఈ పాదయాత్రకు తమ పార్టీ తరఫున సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసం ఆంజనేయులు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న మాదిరిగానే తెలంగాణ రాజ్యాధికార పార్టీ సైనికులుగా ప్రజా సమస్యలపై నిరంతరం ప్రశ్నిస్తామని అన్నారు. ఉమామహేశ్వర దేవస్థానంలో బస్సుల నిర్వహణ, దాతల విరాళాలు, అన్నదాన సత్రాలకు అందుతున్న విరాళాల విషయంలో అక్రమాలుజరుగుతున్నాయనే ఆరోపణలకు సంబంధించిన ఆధారాలను మీడియా ముందు ప్రదర్శించినట్లు తెలిపారు. ఈ అంశాలపై సమాచార హక్కు చట్టం కింద దేవస్థానం ఎండోమెంట్ అధికారికి దరఖాస్తు చేసి వివరాలు కోరినా ఇప్పటివరకు సమాచారం అందలేదని ఆరోపించారు. దేవుడి సొమ్ము భక్తుల ప్రయోజనాలకే వినియోగించాలని, అభివృద్ధి పేరుతో అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. దేవస్థానానికి సంబంధించిన వ్యవహారాల్లో పారదర్శకత తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు మదన్‌మోహన్‌చారి, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు జెపాల్, వనపర్తి జిల్లా అధ్యక్షుడు విజయ్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ యాదవ్, ఎస్సీ మోర్చా నాయకుడు బికులాల్, ప్రచార కార్యదర్శి పూలే నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, లక్ష్మణ్, అచ్చంపేట నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు శైలజ, రాష్ట్ర నాయకుడు కోరుట్ల సతీష్, సోషల్ మీడియా ప్రతినిధి గుండోజి స్వామితో పాటు జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, పార్టీ ముఖ్య నాయకులు

# మిత్రుడిని కలిసేందుకొచ్చి కాలువలో దిగి ఇద్దరు విద్యార్థుల మృతి

**మునగాల, సెప్టెంబర్ 12 (మీడియా టుడే)-:**
మూడు రోజులు సెలవు కావడంతో తన మిత్రుడి ఇంటికి వెళ్లిన ఇద్దరు విద్యార్థులు ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతి చెందిన సంఘటన సూర్యాపేట జిల్లా మునగాల మండలం ముకుందపురం ముక్త్యాల బ్రాంచ్ కెనాల్లో చోటు చేసుకుంది. కోదాడ పట్టణం లోని ఎస్ఆర్ఎం స్కూల్లో 9వ తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థులు ముకుందా పురం గ్రామానికి చెందిన అనుదీప్ని కలిసేందుకు కోదాడకి చెందిన హరీష్ నాయుడు, కోదాడ మండలం గుడిబండ గ్రామానికి చెందిన లేకస్వరూప్లు కు వచ్చారు. అనుదీప్ ఇంటి దగ్గరలో ఉన్న ముక్త్యాల బ్రాంచ్ కాలువలో ముగ్గురు ఈత కొట్టడానికి దిగారు. ఒక్కసారి ముగ్గురు కొట్టుకుపోతుందటంతో అటుగా వెళ్తున్న ఓ రైతు వారిని రక్షించే ప్రయత్నంలో అనుదీప్ ని రక్షించగా హరీష్ నాయుడు, లేకస్వరూప్ నీటిలో మునిగిపోయారు. విషయాన్ని గ్రామస్తులకు తెలియజేయడంతో అక్కడికి చేరుకున్న గ్రామస్తులు సుమారు 30 మంది కాలువలోకి మూడు గంటల పాటు గాలింపు చేపట్టారు. ఒక మృతదేహం వారు పడిన మూడు కిలోమీటర్ల దూరంలో దొరకగా మరో మృతదేహం ఏడు కిలోమీటర్ల దూరంలో లభ్యమైంది. పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కోదాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు

# సామాజిక బాధ్యత చాటుకున్న డాక్టర్ మిన్న శివరామకృష్ణ విజయలక్ష్మి దంపతులు

**- నిరుపేద ఎంబిబిఎస్ విద్యార్థులకు రూ 50 వేల ఆర్థిక సహాయం, పుస్తకాలు అందజేత.**

**నిరుపేద విద్యార్థులకు సమాజం కూడా తమ వంతు సహకారం అందించాలంటూ పిలుపు.**



**సూర్యాపేట, సెప్టెంబర్ 12 (మీడియా టుడే)**
సూర్యాపేట జిల్లా కేంద్రంలో గత 30 సంవత్సరాలుగా నిరుపేదలకు నాణ్యమైన వైద్యం అందిస్తూ ఎంతోమందికి ప్రాణదానం చేసిన విజయ కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ లు మిన్న శివరామకృష్ణ విజయలక్ష్మి దంపతులు తమ సామాజిక బాధ్యతను మరోసారి చాటుకున్నారు. ఇటీవల పెన్ పహాడ్ మండలం అనంతారం గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థులు భీపంగ యశ్వంత్ నీట్ లో 1301 ర్యాంకు సాధించి ఉస్మానియాలో,మామిడి ఇందు నీట్ లో 10150 ర్యాంకుతో గాంధీ హాస్పిటల్లో ఎంబిబిఎస్ సీట్లు సాధించడం పట్ల అభినందిస్తూ ఒక్కొక్కరికి రూ,25 వేల చొప్పున ఆర్థిక సహాయంతో పాటు మొదటి సంవత్సరానికి ఉపయోగపడే పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ మిన్న శివరామకృష్ణ విజయలక్ష్మి దంపతులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థులు ఉన్నత వైద్య విద్యలో సీటు సాధించడం ఆనందంగా ఉందన్నారు. వారు ఇరువురు పేదరికంలో ఉన్నారని చదువుకునేందుకు పేదరికం అడ్డుకాకూడదని ఆలోచనతో తాము ఈ ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. సమాజం కూడా స్పందించి వారి వైద్యవిద్యకు సహకరించాలని పిలుపునిచ్చారు. అలాగే ద్వితీయ, తృతీయ సంవత్సరాలలో కూడా ఇరువురి విద్యార్థులకు కావలసిన సహాయ సహకారాలను తమ ద్వారా అందజేస్తామన్నారు. డాక్టర్ దంపతుల దాతృత్వం పట్ల విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.దాతలు అందించిన సహకారాన్ని సద్వినియోగం చేసుకొని వైద్యవిద్యను విజయవంతంగా పూర్తి చేసి నిరుపేదలకు వైద్యాన్ని అందించేందుకు కృషి చేస్తామన్నారు.

# గీకురు రవీందర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ గీకురు రవీందర్ మృతి తీరని లోటు ఈటెల



**చిగురుమామిడి మండల రిపోర్టర్: మీడియా టుడే , సెప్టెంబర్ 12**
: తెలంగాణ ఉద్యమకారుడు,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కరీంనగర్ జిల్లా మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్,చిగురుమామిడి మండల మాజీ జెడ్పీటీసీ,మాజీ సర్పంచ్ గీకురు రవీందర్ ఇటీవల మృతిచెందగా శుక్రవారం వారి స్వగృహానికి మల్కాజిగిరి ఎంపీ, మాజీ మంత్రి ఈటల రాజేందర్,చొప్పదండి మాజీఎమ్మెల్యే బొడిగ శోభ,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డిలు రవీందర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, తమప్రగాఢసానుభూతిని తెలియజ ేశారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ రవీందర్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఈటల రాజేందర్ మాట్లాడుతూ తన సుదీర్ఘ ఉద్యమ సహచరుడు, ప్రజా సేవకుడు అయిన గీకురు రవీందర్ మృతి చెందడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తన ఆప్తుడైన రవీందర్ అకాల మరణం వారి కుటుంబానికే కాకుండా, చిగురుమామిడి మండల ప్రజలకు తీరని లోటని అన్నారు. వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో మచ్చ పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల రవీందర్, తెలంగాణ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కునచ్చుల మహేందర్,వెంకటేశ్వరపల్లె సర్పంచ్ రాయిశెట్టి చంద్రయ్య, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు పోలోజు సంతోష్ కుమార్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చెరుకు సంజీవ్, ముదిరాజ్ సంఘం పెద్దమనిషి చెరుకు చిన్నసమ్మయ్య,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి, సర్పంచ్ గునుకుల మధుసుదన్ రెడ్డి,అచ్చ రవీందర్,పిల్లి తిరుపతి, భీమర లక్ష్మణ్,తిప్పారపు శ్రీనివాస్,ఉపాధ్యక్షులు గందె చిరంజీవి,పెసరి హరీష్,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు పడాల శ్రీనివాస్,యువమోర్చా ప్రెసిడెంట్ సిద్ధంకి అనిల్, పార్టీ నాయకులు మామిడి రమేష్,గందె రమేష్,నక్క రాజేందర్ తో పాటు పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నోటీసులు అందుకున్న ఓటర్లు తప్పనిసరిగా గుర్తింపు కార్డు సమర్పించాలి

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**తంగళ్ళపల్లి మండలంలోని పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ మీడియా టుడే , సెప్టెంబర్ 12 :**
ప్రత్యేక ఓటర్ సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా నోటీసులు అందుకున్న ఓటర్లు ఎన్నికల సంఘం సూచించిన 12 గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి తప్పనిసరిగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రత్యేక ఓటర్ సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా తంగళ్ళపల్లి మండలం జిల్లా పరిషత్ పాఠశాలలో ఉన్న 185, 186, 187, 188, 189, 190, 191 పోలింగ్ బూత్ లలో బీఎల్ఏ సమక్షంలో బూత్ లెవెల్ అధికారులు చేపడుతున్న ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నోటీసులు అందుకున్న ఓటర్లు తమ ఓటు హక్కును నిర్ధారించుకునేందుకు ఎన్నికల సంఘం సూచించిన 12 గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి సంబంధిత బీఎల్ఓ లకు సమర్పించాలని అన్నారు. అక్టోబర్ 1, 2026 వ తేదీ వరకు 18 సంవత్సరాలు నిండే యువతీ, యువకులు ఎంత మంది ఓటు హక్కు కోసం చేసిన దరఖాస్తుల వివరాలతో పాటు, నో మ్యాపింగ్ ఓటర్లు, అనామలీస్ ఓటర్లు వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. మండలంలో ఉన్న అన్ని పోలింగ్ బూత్ ల పరిధిలో 9,712 అనామలీస్ ఓటర్లు ఉన్నారని అధికారులు తెలిపారు. క్షేత్రస్థాయిలో ఉన్న అధికారులతో పాటు సంబంధిత బీఎల్ఏ లు నోటీసులు అందిన ఓటర్లకు అవగాహన కల్పించి, తమ ధృవీకరణ పత్రాలు సమర్పించేలా చొరవ తీసుకోవాలని ఆదేశించారు. ప్రత్యేక ఓటర్ సమగ్ర సవరణ ప్రక్రియ పకడ్బందీగా పూర్తి చేయాలని, సంబంధిత తహసీల్దార్లు, బీఎల్ఓ సూపర్ వైజర్లు అందుబాటులో ఉండి బీఎల్ఓ లకు సూచనలు అందిస్తూ ఇబ్బందులు లేకుండా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ సూచించారు. పరిశీలనలో సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు తదితరులు ఉన్నారు.

# సీతారాం ఏచూరి మార్క్సిస్టు మహా మేధావి

**సీతారం ఏచూరి మరణం భారతదేశ కమ్యూనిస్టు**

**ఉద్యమానికి తీరని నష్టం -సిపిఎం మండల కార్యదర్శి : సిర్పంగి స్వామి**



**మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 12**
సిపిఎం మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ రాజ్యసభ సభ్యులు సీతారాం ఏచూరి గొప్ప మార్క్సిస్టు మహా మేధావని ఆయన మరణం భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని నష్టమని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. శనివారం రోజు సిపిఎం వలిగొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సీతారాం ఏచూరి ద్వితీయ వర్ధంతి సిపిఎం కార్యాలయం వద్ద జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ సీతారాం ఏచూరి గొప్ప మార్క్సిస్టు మహా మేధావని ఆయన మరణం సిపిఎం ఉద్యమానికే కాకుండా దేశ కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని నష్టమని అన్నారు దేశాన్ని పట్టి పీడిస్తున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుతూ కమ్యూనిస్టు పార్టీలను ఐక్యం చేసిన గొప్ప నాయకుడని అన్నారు యూపీఏ మొదటి ప్రభుత్వంలో అనేక చట్టాలను సాధించడంలో వాటిని రూపకల్పన చేయడంలో క్రియాశీలకంగా పనిచేసిన మేధావన్నారు ఉపాధి హామీ చట్టం,అటవీ హక్కుల చట్టం సమాచార హక్కు చట్టం లాంటి చట్టాలను ప్రజలకు అందించాలని దృఢ సంకల్పంతో పనిచేసిన నాయకుడన్నారు గత 40 సంవత్సరాల నుండి దేశ రాజకీయాల్లో విద్యార్థి ఉద్యమాల నుండి మొదలుకొని యువజన,కార్మిక ప్రజా పోరాటాల్లో కీలక పాత్ర పోషించారని దేశం ఒక సామాజిక వేత్తను కోల్పోయిందని అన్నారు రాజ్యసభ సభ్యులుగా దేశవ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాడి కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని మెడలు వంచడంలో కీలక పాత్ర పోషించిన గొప్ప నాయకున్ని కోల్పోవడం ప్రజలకు, ప్రజాస్వామిక వాదులకు, కమ్యూనిస్టు పార్టీలకు తీరని లోటని ఆయన ఆశయ మార్గంలో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని అప్పుడే ఆయన ఆశయాలను సాధించిన వారమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర శ్రీనివాస్, దుబ్బ లింగం, పట్టణ 7కార్యదర్శి గర్దాసు నరసింహ నాయకులు, వేముల లక్ష్మయ్య, కొండూరు సత్తయ్య, శీలం ఇందిర, ద్యానబోయిన యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

# పరస్పర రాజీ ద్వారా సమయం, ఖర్చు ఆదా అవుతుంది

**- పోక్సో కోర్టు న్యాయమూర్తి రాధిక జైస్వాల్,**



**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే , సెప్టెంబర్ 12**

కోర్టులలోని కేసులను పరస్పర రాజీ ద్వారా పరిష్కరించుకోవడం వల్ల ఇరుపక్షాలకు సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు, దీర్ఘకాలిక న్యాయ ప్రక్రియ నుండి ఉపశమనం లభిస్తుందని పోక్సో కోర్టు న్యాయమూర్తి రాధిక జైస్వాల్ అన్నారు. శనివారం జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జరుగుతున్న లోక్ అదాలత్ ను పరిశీలించారు. ప్రజలు తమ వివాదాలను సుదీర్ఘంగా కొనసాగించకుండా, అందుబాటు లో ఉన్న న్యాయ సేవలను వినియోగించుకొని రాజీ మార్గంలో పరిష్కరించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి, సిరిసిల్ల/ఇన్చార్జి కార్యదర్శి డీ ఎల్ ఏస్ పి.లక్ష్మణాచారి, జూనియర్ సివిల్ జడ్జి కుమారి మేఘన, న్యాయవాదులు మరియు కక్షిదారులు పాల్గొన్నారు.

# ఫెడ్‌బ్యాంక్ గోల్డ్ లోన్ శాఖ ప్రారంభం

**ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ సమత వెంకట్‌రెడ్డి**



**చేవెళ్ల, సెప్టెంబర్ 12 (మీడియా టుడే)**

చేవెళ్ల పట్టణంలో ఫెడ్‌బ్యాంక్ గోల్డ్ లోన్ శాఖను మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలకు అవసరమైన ఆర్థిక సేవలను మరింత చేరువ చేయాలని, అత్యవసర సమయంలో సులభంగా రుణ సదుపాయం పొందేలా బ్యాంకులు సేవలు అందించాలని సూచించారు. బంగారం తాకట్టు పెట్టి రుణం పొందే వారికి గోల్డ్ లోన్ సేవలు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. చేవెళ్లలో ఫెడ్‌బ్యాంక్ 43వ శాఖ, దేశవ్యాప్తంగా 767వ శాఖగా ఏర్పాటు చేసినట్లు బ్యాంకు అధికారులు తెలిపారు. త్వరలో పరిగి, తాండూర్, షాద్‌నగర్, వికారాబాద్‌లో శాఖలను విస్తరించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జోనల్ మేనేజర్ దేవేందర్ వ్యాస్, రీజినల్ మేనేజర్ డీఎన్‌ఎస్ స్వామి, ఏఆర్‌ఎం గంగా ప్రసాద్, బ్రాంచ్ మేనేజర్ బి.అరవింద్‌రెడ్డి, వైస్ చైర్మన్ కాసుల రాముగౌడ్, కౌన్సిలర్లు శైలజ ఆగి రెడ్డి, మద్దెల శ్రీనివాస్, టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, సిబ్బంది అరుణ్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ క్రికెటర్ల ప్రతిభ.. లీగ్‌కు 12 మంది ఎంపిక

**కోదాడ, సెప్టెంబర్ 12 (మీడియా టుడే)–:**



అండర్–14 ఇంట్రా డిస్ట్రిక్ట్ క్రికెట్ లీగ్‌కు కోదాడ క్రికెట్ అకాడమీకి చెందిన 12 మంది క్రీడాకారులు ఎంపికయ్యారు. ఈ నెల 12న నల్గొండలోని మేకల అభినవ్ అవుట్‌డోర్ స్టేడియంలో నిర్వహించిన ఎంపికల్లో వారు ప్రతిభ కనబరిచారు. మణి సుందర్, అనీష్, హరిగోపాల్, నవదీప్, మురారి, హిందూవర్ధన్, నూర్, మహాదేవ్, యోగేశ్వర్, లలిత్, అయాజ్, హితేష్ ఎంపికయ్యారు. వీరు ఉమ్మడి నల్లగొండ జిల్లా తరఫున లీగ్‌లో పాల్గొంటారని కోచ్ షేక్ సిద్ధిక్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను అభినందిస్తూ రాబోయే పోటీల్లో మరింత ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అకాడమీ నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వలిగొండ పట్టణ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు మలుగ బీరప్ప కుటుంబాన్ని పరామర్శించిన భవన నిర్మాణ కార్మికులు



**మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 12**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు మలుగ బీరప్ప తల్లిగారు శనివారం రోజు మరణించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మల్గ బీరప్ప తల్లిగారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు రాధారపు మల్లేశం ఎల్లం స్వామి, వలిగొండ మండల మాజీ అధ్యక్షులు సింగారపు వెంకటేశం ఇకుర్తి స్వామి దోంతరబోయిన సంజీవ పట్టణ మాజీ అధ్యక్షులు శ్యామల సత్తయ్య ఉపాధ్యక్షులు సింగారపు లక్ష్మణ్ మండల బాధ్యులు బూడిద నరసింహ వలిగొండ పట్టణ ప్రధాన కార్యదర్శి పోలేపాక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపి నాయకుడు ముందస్తు అరెస్టు

**తొర్రూర్,సెప్టెంబర్ 12(మీడియా టుడే)**




పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను చెల్లించకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తోన్న రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈరోజు ఏబీవీపి ఆద్వర్యంలో రాష్ట్ర అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో ఈరోజు తొర్రూరు పట్టణంలో పోలీసులు అర్ధరాత్రి ఏబీవీపి మండల కన్వీనర్ చిలుక మనోజ్ ను ముందస్తుగా అరెస్టు చేయడం జరిగింది.అనంతరం సొంత పూచికత్తుపై విడుదల చేశారు.ఈసందర్భంగా ఏబీవీపి తొర్రూరు మండల కన్వీనర్ చిలుక మనోజ్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను చెల్లించకుండా 40లక్షల మంది విద్యార్థుల జీవితాలతో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చెలగాటం ఆడుతున్నారు అని, స్కాలర్షిప్ లు భిక్ష కాదు ప్రభుత్వ బాధ్యత అని గుర్తెరిగి వెంటనే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.గత బీఆర్ఎస్ సర్కారు అవలంబించిన విధానాలనే నేడు రేవంత్ రెడ్డి సర్కారు అవలంబిస్తూ విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెడుతోందని ఆవేదన వ్యక్తంచేశారు.అర్ధ రాత్రి పూట విద్యార్థుల్ని అక్రమంగా అరెస్టు చేసి జైళ్ళలో నిర్బంధించడం రేవంత్ రెడ్డి నియంత్రృత్వ పరిపాలనకు నిదర్శనం అని, ఎన్నికల ముందు హామీలు గుప్పించిన రాహుల్ గాంధీకి నేడు తెలంగాణ లో విద్యార్థులు పడుతున్న ఇక్కట్లు కనబడడం లేదు అని, మౌనం వీడి రేవంత్ రెడ్డి సర్కారు పై ఒత్తిడి పెంచి విద్యార్థులకు స్కాలర్ షిప్పులు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేసి విద్యార్థులను ఆదుకోనే విధంగా చొరవ చూపి తన చిత్త శుద్ధి ని చాటుకోవాలని రాహుల్ గాంధీకి హితవు పలికారు.

# మూడు రోజులు మైదానంలో హోరాహోరీ..!

**వలిగొండలో ఘనంగా ముగిసిన 70వ మండల స్థాయి ఖో-ఖో, కబడ్డీ పోటీలు**

**క్రీడా స్ఫూర్తితో అదరగొట్టిన విద్యార్థులు.. విజేతలకు అభినందనలు**



**మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 12**

విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి, వారిని ప్రోత్సహించాలనే లక్ష్యంతో వలిగొండ మండలంలో నిర్వహించిన 70వ మండల స్థాయి పాఠశాలల ఖో–ఖో, కబడ్డీ పోటీలు ఘనంగా ముగిశాయి. ఈ నెల 9 నుంచి 11వ తేదీ వరకు మూడు రోజుల పాటు జరిగిన పోటీల్లో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని హోరాహోరీగా తలపడ్డారు. ముగింపు కార్యక్రమానికి వలిగొండ సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి, మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్, ఏఈడీఈ మచ్చేందర్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు పాలకూర వెంకటేష్, ఎఫ్ఎస్‌సీప వలిగొండ అధ్యక్షులు బత్తిని శెట్టయ్య, ప్రధాన కార్యదర్శి పిట్టల రాజు తదితరులు హాజరయ్యారు. విజేతలను అభినందించి, విద్యార్థులను ప్రోత్సహించారు.

**క్రీడలతో దృఢత్వం.. ఆత్మవిశ్వాసం**

మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో శారీరక, మానసిక దృఢత్వంతో పాటు ధైర్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలని ఆకాంక్షించారు విద్యార్థులు, పాఠశాలల పట్ల ఆత్మీయతతో ప్రారంభ, ముగింపు కార్యక్రమాలకు హాజరైన వలిగొండ సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యారంగానికి సహకరిస్తున్న ఉపాధ్యాయులు, పాఠశాలల ప్రతినిధులు, క్రీడా నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు.టోర్నమెంట్ నిర్వహణలో మూడు రోజుల పాటు నిర్వాహకులకు ప్రోత్సాహం అందించిన ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాయత్రీ స్కూల్ కరస్పాండెంట్ పాలమూరు వెంకటేశ్వర్ మల్లిక్కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**గెలుపోటములు సహజమే..పాల్గొనడమే ముఖ్యం**

సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి మాట్లాడుతూ.. క్రీడలతో శారీరక, మానసిక దృఢత్వంతో పాటు ధైర్యం పెరుగుతుందని అన్నారు. “గెలిస్తే గెలుస్తాం ఓడితే ఓడుతాం అంతే కదా” అంటూ విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని నింపారు.గెలుపోటముల కంటే పోటీలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించడం ముఖ్యమన్నారు. వలిగొండలో వరుసగా క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని, రానున్న రోజుల్లోనూ మరిన్ని టోర్నమెంట్లు నిర్వహించేందుకు కృషి చేయాలని కోరారు.మూడు రోజుల పాటు టోర్నమెంట్‌కు పూర్తిస్థాయిలో హాజరు కాలేకపోయినప్పటికీ, ముగింపు కార్యక్రమానికి వచ్చి విద్యార్థుల ఆటను వీక్షించడం ఆనందంగా ఉందన్నారు.

**కబడ్డీ చూస్తే.. చిన్ననాటి జ్ఞాపకాలు**

కబడ్డీ పోటీలను చూస్తుంటే తన చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయని సర్పంచ్ తెలిపారు. తాము చిన్నతనంలోనూ కబడ్డీ, ఖో–ఖో, వాలీబాల్ ఆడేవారమని గుర్తుచేసుకున్నారు. కబడ్డీ పోటీల్లో పోటీపడి ఆడే సమయంలో విద్యార్థులకు కాళ్లు, చేతులకు గాయాలు కావడం బాధగా అనిపిస్తుందని అన్నారు. ఉత్సాహంగా ఆడటంతో పాటు భద్రతా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు మండల స్థాయిని దాటి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో సత్తా చాటాలని ఆకాంక్షించారు. మూడు రోజుల పాటు పోటీలను విజయవంతంగా నిర్వహించిన పీఈటీలు, ఉపాధ్యాయులు, నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాలల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జమలాపురం శ్రీవారిని దర్శించుకున్న భక్తులు

**మీడియా టుడే ఎర్రుపాలెం:**



కలియుగ ప్రత్యేక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వెలసిన ఎర్రుపాలెం మండలం జమలాపురం ఆలయానికి శనివారం కావటం తో భక్తులు అధిక సంఖ్య లో వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం సుప్రభాతం సేవ, సర్వాంగాభిషేకం అర్చకులు నిర్వహించి భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు .ఎన్టీఆర్ జిల్లా, మైలవరం మండలం, కొత్త మంగాపురం గ్రామానికి చెందిన వేమిరెడ్డి రామకోట రెడ్డి, లావణ్య, దంపతులు శ్రీవారి అన్నదానం కి ఆలయ అధికారులకు రూ. 1,00,011 విరాళముగా సమర్పించిన్నారు. దాతలకు దేవస్థానం తరపున శేష వస్త్రములు, ప్రసాదములు అందజేశారు. దైవ దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నపూర్ణ సత్రములో అన్నదానం గావించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి కొత్తూరు జగన్ మోహన్ రావు, ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ, ముఖ్య అర్చకులు మురళీ మోహన శర్మ ,మరియు రాజీవ్ శర్మ పాల్గొన్నారు.

# గొప్ప శిప్పి ఎల్కపెల్లి బుచ్చిరాజు మరణం సమాజానికి అత్యంత తీరనిలోటు

**నిరుపేద కళాకారుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి**

**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్**

**చిగురుమామిడి మండల రిపోర్టర్: మీడియా టుడే, సెప్టెంబర్ 12**



హుస్నాబాద్ పట్టణం 9వార్డులో నిరుపేద మాదిగ కులంలో పుట్టి చిన్నతనం నుండి తన తండ్రి ఎల్కపెల్లి మైసయ్య చేసిన కుల వృత్తిని జీవనాధారంగా ఎంచుకున్న బుచ్చి రాజు కళారంగంపై మక్కువతో అద్భుతమైన చిత్రాలు గీస్తు అంబేద్కర్, స్వామి వివేకానంద,మహాత్మాగాంధీ తో పాటు అమరులైన అనేక మంది జాతీయ నాయకులు మాజీ ప్రజా విగ్రహాలను తయారు చేస్తు వచ్చిన కొద్ది పాటి ఆదాయంతో కుటుంబాన్ని పోషించుకునే ఎల్కపెల్లి బుచ్చిరాజు గత కొద్ది రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతు వరంగల్ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతూ శుక్రవారం తుదిశ్వాస విడిచారు.శనివారం రోజు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ ఎల్కపెల్లి బుచ్చిరాజు భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం గడిపె మల్లేశ్ మాట్లాడుతూ నిరుపేద శిల్ప కళాకారుడైన ఎల్కపెల్లి బుచ్చిరాజు కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి ఆదుకోవాలని కోరుతూ కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.

## వినాయక చవితి సాంప్రదాయ పద్ధతిలో జరుపుకోవాలని పురోహితులు నందగిరి శ్యాంప్రసాద్ శర్మ

**గజ్వేల్ సెప్టెంబర్ 12మీడియా టూ డే**



వినాయక చవితి వేడుకలను మన పూర్వీకులు అందించిన సాంప్రదాయ పద్ధతిలోనే నిర్వహించుకోవాలని ప్రముఖ గజ్వేల్ పురోహితులు నందగిరి శ్యాంప్రసాద్ శర్మ సూచించారు. శనివారం గజ్వేల్‌లో ఆయన మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాల వేళ భక్తులందరూ ఆధ్యాత్మిక భావనతో పూర్తి భక్తిశ్రద్ధలతో గడపాలని కోరారు. నవరాత్రులలో ఎలాంటి ఆడంబరాలకు పోకుండా, కేవలం భజన కీర్తనలు, భక్తి పాటలతో మాత్రమే పూజా కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలన్నారు. నవరాత్రుల ముగింపులో నిర్వహించే వినాయక నిమజ్జన వేడుకలను సైతం ఎంతో పవిత్రమైన వాతావరణంలో, సాంప్రదాయ పద్ధతులకు లోబడి మాత్రమే జరపాలన్నారు. ఈ పావన పర్వదినాల్లో భక్తులంతా ఐక్యతతో, ఆధ్యాత్మిక చింతనతో గణనాథుని సేవలో తరించాలని ఆకాంక్షించారు.

# కోలూర్‌లో మహాదేవ్ శక్తి సంస్థాన్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య సేవా శిబిరం




**తానూర్, సెప్టెంబర్ 12():** మండలంలోని కోలూర్ గ్రామ కళ్యాణ మండపంలో శనివారం మహాదేవ్ శక్తి సంస్థాన్, శివరాజయోగి ఆయుర్వేదిక్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య సేవా శిబిరం నిర్వహించారు,ఈ శిబిరంలో రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి, ఆయుర్వేద మందులను పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో గ్రామస్తులు డి. నాగేష్, కె. ముత్యం, సాయినాథ్ తో పాటు స్థానిక నాయకులు భూమారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మురళి, సుధాకర్, శంకర్, గంగాధర్, ధర్మేందర్, యోగేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోలూర్ లో 80 శాతం ముగిసిన ఎస్.ఆర్ ఫారాల సేకరణ

**తానూర్, సెప్టెంబర్ 12:**



తానూర్ మండలంలోని కోలూర్ గ్రామంలో ఓటర్ల జాబితా స్పెషల్ రివిజన్ (ఎస్.ఆర్) ఫారాల సేకరణ ప్రక్రియ 80 శాతం పూర్తయినట్లు బిఎల్ఓలు ఎం. ముత్తన్న, పి. పోతన్న తెలిపారు.?శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో బిఎల్ఓలు ఓటర్ల నుంచి తిరిగి వచ్చిన ఎస్.ఆర్ ఫారాలను సేకరించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామస్థులు భర్తీ చేసిన ఫారాలను తమ ఇళ్ల వద్దే ఉంచుకోకుండా, వెంటనే బిఎల్ఓలకు అందించి ఓటర్ల జాబితా సవరణకు సహకరించాలని కోరారు,?ఈ కార్యక్రమంలో పంచాయతీ కారోబారి నర్సారెడ్డి, స్థానిక నాయకుడు ధర్మేందర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో నూతన ఉత్సాహాన్ని నింపుతూ లక్ష్యసాధనకు

# సరికొత్త స్ఫూర్తినిస్తూ శ్రీ చైతన్య జూనియర్ కళాశాల స్వాగత వేడుకలు

**విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే లక్ష్యంగా శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యా ప్రస్థానం**

**వై.యస్.ఆర్. గార్డెన్‌లో ఘనంగా స్వాగత వేడుకలు విద్యార్థులకు అతిథుల దిశానిర్దేశం**




**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు12:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో శనివారం రోజు విద్యార్థులలో నూతన ఉత్సాహాన్ని నింపుతూ.. లక్ష్యసాధనకు సరికొత్త స్ఫూర్తినిస్తూ శ్రీ చైతన్య జూనియర్ కళాశాల స్వాగత వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక వై.యస్.ఆర్. గార్డెన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో ఉత్సాహభరితంగా సాగింది. నూతన విద్యార్థులకు ఆత్మీయ స్వాగతం పలుకుతూ, ఉన్నత విద్యా లక్ష్యాల వైపు అడుగులు వేయాలని పలువురు ప్రముఖులు పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి, తంగళ్లపల్లి రవికుమార్, కౌన్సిలర్ చెన్న స్వాతి మహేష్, రెడ్‌క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల చైర్మన్ గడ్డం శ్రీనివాస్, కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు. ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి స్వాగత వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు.

కష్టపడితే విజయానికి కొదవ లేదు- గడ్డం శ్రీనివాస్:కళాశాల చైర్మన్ గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ విద్య అత్యంత కీలకమైన మలుపు అని అన్నారు. ఈ దశలో ఏర్పరుచుకున్న లక్ష్యాలు, అలవర్చుకున్న క్రమశిక్షణ భవిష్యత్తు జీవితాన్ని తీర్చిదిద్దుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు చదువును భారంగా భావించకుండా ఒక లక్ష్యంగా స్వీకరించాలని, నిరంతర సాధనతో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి, వారిని ఉన్నత శిఖరాలకు చేర్చేందుకు కళాశాల యాజమాన్యం ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతోందని తెలిపారు.లక్ష్యాన్ని ఎంచుకుని విజయమే ధ్యేయంగా ముందుకు సాగాలి- దరిపల్లి ప్రవీణ్ కుమార్: కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు తమ లక్ష్యాన్ని చిన్న వయసులోనే నిర్దేశించుకోవాలని సూచించారు. లక్ష్యాన్ని చేరుకునే వరకు పట్టుదలతో శ్రమిస్తే విజయం తప్పక సొంతమవుతుందని అన్నారు. మార్కులతో పాటు వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణ, సమయపాలన,కమ్యూనికేషన్ నైపుణ్యాలను కూడా విద్యార్థులు పెంపొందించుకోవాలని తెలిపారు. తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టేలా విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

**క్రమశిక్షణతో చదివితే విజయపథం సులభం- ప్రిన్సిపల్ అంబోజు మల్లేశ్:**

ప్రిన్సిపల్ అంబోజు మల్లేశ్ మాట్లాడుతూ విద్యార్థులు మొదటి రోజు నుంచే చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ప్రతిరోజూ కొంత సమయాన్ని క్రమబద్ధంగా చదువుకు కేటాయించడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. విద్యార్థుల సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ, వారిని పరీక్షలకు మాత్రమే కాకుండా భవిష్యత్తులో ఎదురయ్యే పోటీ పరీక్షలకు కూడా సిద్ధం చేసేలా అధ్యాపక బృందం కృషి చేస్తోందని పేర్కొన్నారు. విద్యార్థులు కళాశాలలో లభిస్తున్న ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

విద్యతోనే బంగారు భవిష్యత్తు- తంగళ్లపల్లి శ్రీ వాణి:మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీ వాణి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో విద్యాసంస్థల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. తల్లిదండ్రుల ఆశలు, ఆశయాలను నెరవేర్చేలా విద్యార్థులు పట్టుదలతో చదవాలని సూచించారు. విద్యార్థి దశలో క్రమశిక్షణను అలవర్చుకుంటే జీవితంలో ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనే సామర్థ్యం ఏర్పడుతుందని తెలిపారు. శ్రీ చైతన్య విద్యార్థులు ఉన్నత స్థానాలను అధిరోహించి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొనేలా సిద్ధం కావాలి- తంగళ్లపల్లి రవికుమార్: తంగళ్లపల్లి రవికుమార్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో కేవలం పాఠ్యాంశాల పరిజ్ఞానం మాత్రమే సరిపోదని అన్నారు. సాధారణ జ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానం, కమ్యూనికేషన్ నైపుణ్యాలను కూడా విద్యార్థులు అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. అవకాశాలు అందరికీ వస్తాయని, వాటిని అందిపుచ్చుకునే వారే జీవితంలో విజేతలుగా నిలుస్తారని పేర్కొన్నారు. విద్యార్థులు ఇప్పటి నుంచే కష్టపడి తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని పిలుపునిచ్చారు. విద్యతో పాటు సంస్కారం అవసరం- చెన్న స్వాతి మహేష్: కౌన్సిలర్ చెన్న స్వాతి మహేష్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకుని వాటి సాధన కోసం నిరంతరం కృషి చేయాలని అన్నారు. విద్యతో పాటు మంచి సంస్కారం, నైతిక విలువలు, సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు చేస్తున్న కృషిని అభినందించారు .సేవాభావాన్ని ఎంపొందించుకోవాలి- దిడ్డి బాలాజీ:రెడ్‌క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సేవాభావాన్ని కూడా అలవర్చుకోవాలని సూచించారు. సమాజం పట్ల బాధ్యత కలిగిన పౌరులుగా ఎదగాలని అన్నారు. ఆరోగ్యం, క్రమశిక్షణ, మానవతా విలువలకు ప్రాధాన్య తనిస్తూ ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు: స్వాగత వేడుకల్లో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నృత్యాలు, వివిధ సాంస్కృతిక ప్రదర్శనలతో విద్యార్థులు సందడి చేశారు. నూతన విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కొండలు రెడ్డి, సంతోష్ , మురళి, స్టీఫెన్, శ్రీకాంత్, శైలేష్, ప్రవీణ్, దీపిక, భవిత, అనూష, శ్రీలత, మమత, పర్వీన్ తదితరులతో పాటు విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హైదరాబాద్ మహానగరంలో గణేశ్ ఉత్సవాలు ముగిసే వరకు మున్సిపల్, పోలీస్ శాఖలు సమన్వయంతో నిరంతరం పర్యవేక్షణ చేయాలి

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 12:** హైదరాబాద్ మహానగరంలో గణేశ్ ఉత్సవాలు ముగిసే వరకు మున్సిపల్, పోలీస్ శాఖలు సమన్వయంతో నిరంతరం పర్యవేక్షణ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గణేశ్ ఉత్సవాలు పర్యవేక్షణ, సమన్వయానికి ప్రత్యేక అధికారులను నియమించాలని చెప్పారు.శాసనసభ ఆవరణలోని మండలి సమావేశ మందిరంలో చుుచుునవతీుుఝుు మహానగరంలో గణేశ్ ఉత్సవ ఏర్పాట్లపై ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు.ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, ఎంపీ వెం నరేందర్ రెడ్డి, నగర ప్రజాప్రతినిధులు,కమీషనర్ స్రష్ట్రఎవ , సైబరాబాద్ మున్సిపల్ కమీషనర్ , మల్కాజ్గిరి మున్సిపల్ కమీషనర్, హైదరాబాద్ సిటీ పోలీస్ కమీషనర్ ,హైడ్రా కమీషనర్ తో పాటు ఇతర పోలీసు ఉన్నతాధికారులు, గణేశ్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.గణేశ్ ఉత్సవాల పర్యవేక్షణకు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ప్రత్యేకంగా ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలని ముఖ్యమంత్రి చెప్పారు. హైదరాబాద్ నగరం ప్రశాంతంగా ఉన్నప్పుడే పెట్టుబడులు వస్తాయని, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు.గణేశ్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలు సాఫీగా సాగేందుకు నిర్వాహకుల నుంచి సహకారం ఉండాలని కోరారు. ఈ ఉత్సవాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని నిర్వాహకులకు తెలిపారు.ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గణేశ్ ఉత్సవాలకు సంబంధించి గత సంప్రదాయాన్ని పునరుద్ధరించామని చెప్పారు. నిర్వాహకుల సమస్యలను స్వయంగా తెలుసుకోవడానికి తానే సమీక్ష నిర్వహిస్తున్నట్టు ముఖ్యమంత్రి తెలిపారు.గణేశ్ మండపాలకు అతిథులను ఆహ్వానించిన సందర్భాల్లో ఆ వివరాలను నిర్వాహకులు స్థానిక కమిషనరేట్‌కు అందించాలని విజ్ఞప్తి చేశారు. అవసరమైన ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవడంతో పాటు అనుకోని పరిణామాలు జరిగినప్పుడు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకునేందుకు నిర్వాహకులు అందించే సమాచారం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో గణేశ్ మండపాలకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నామని, అయితే, మండప నిర్వాహకులు



సంబంధిత అధికారుల వద్ద దరఖాస్తు చేసుకుని ఉచిత విద్యుత్ పొందాలని చెప్పారు.ఎక్కడెక్కడ మండపాలు ఏర్పాటు చేస్తున్నారో ముందుగానే సమాచారం అందిస్తే పోలీసులకు ట్రాఫిక్, బందోబస్తు నిర్వహణకు సులభంగా ఉంటుందని అన్నారు. అభివృద్ధి చేస్తున్న చెరువుల వద్ద బతుకమ్మలకు ఏర్పాటు చేసినట్లే గణేశ్ నిమజ్జనాలకు అనుగుణంగా నిర్మాణ సమయంలోనే అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.నిమజ్జన ప్రక్రియ సాఫీగా సాగడానికి చెరువుల వద్ద చుట్టూ క్రేన్లను ఏర్పాటు చేయడానికి అనుగుణంగా ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# స్మార్ట్ కార్డులతో సంక్షేమానికి కొత్త ఊపు

**- అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు**

**- చైర్‌పర్సన్ సమత వెంకట్‌రెడ్డి- 15వ వార్డు, దామరగిద్దలో రేషన్ కార్డుల పంపిణీ**



**చేవెళ్ల, సెప్టెంబర్ 12 (మీడియా టుడే)** అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ సమత వెంకట్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు, దామరగిద్ద వార్డుల్లో శనివారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలు నిర్వహిం చారు. చైర్‌పర్సన్ సమత వెంకట్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదా రులకు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డులతో అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత సులభంగా అందుతాయని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని చెప్పారు. 15వ వార్డులో మాజీ సర్పంచ్, ప్రస్తుత కౌన్సిలర్ బండారి శైలజ ఆగిరెడ్డి ఆధ్వర్యంలో కార్డుల పంపిణీ జరిగింది. వార్డు ప్రజల సంక్షేమం, అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆమె తెలిపారు. దామరగిద్దలో స్థానిక కౌన్సిలర్ తాళ్లపల్లి నర్సింలు, మాజీ సర్పంచ్ మధుసూదన్‌గుప్తాతో కలిసి చైర్‌పర్సన్ కార్డులు అందజేశారు. కార్యక్రమాల్లో వైస్ చైర్మన్ కాసుల రాముగౌడ్, కౌన్సిలర్లు మంగలి కళ్యాణి యాదగిరి, మద్దెల శ్రీనివాస్, కృష్ణనాయక్, గోపాల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్యగౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్లు బండారి సువర్ణ, వెంకట్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, బండారి శ్రీకాంత్‌రెడ్డి, ఆగిరెడ్డి, పడాల ప్రభాకర్, పడాల రాములు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు, లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాల నిర్వహణపై సమన్వయ సమావేశం

**భద్రతా చర్యలు, నిమజ్జన ఏర్పాట్లపై పోలీసుల సూచనలు**




**ఉప్పల్, సెప్టెంబర్ 12 (మీడియా టుడే):** గణేష్ ఉత్సవాల నిర్వహణకు సంబంధించి నాచారం సీకే గార్డెన్స్‌లో సమన్వయ సమావేశం నిర్వహించారు. కన్వీనర్ బాలకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి సీఐ ధనుంజయ, డీఐ మాన్సింగ్, ఎస్ఐ మైబెల్లి, ఎస్ఐ ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా సీఐ ధనుంజయ గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పాటించాల్సిన భద్రతా చర్యలను వివరించారు. మండపాల వద్ద విద్యుత్ భద్రత, అగ్నిప్రమాదాల నివారణ, భక్తుల రద్దీ నియంత్రణ వంటి అంశాల్లో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.గణేష్ నిమజ్జన ఊరేగింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని తెలిపారు. ఊరేగింపు మార్గాల్లో భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, రద్దీ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై కూడా సమావేశంలో వివరించారు

# మట్టి గణపతులు శ్రేష్టం కౌన్సిలర్ గోలి మమతా సంతోష్

**2 వ వార్డు కౌన్సిలర్ గోలి మమత సంతోష్ ఆధ్వర్యంలో ఉచిత మట్టి గణపతి విగ్రహాల పంపిణీ**

గజ్వేల్ సెప్టెంబర్ 12
మీడియా టూ డే



పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రకృతిని కాపాడుకుంటూ పండుగలను జరుపుకోవడమే నిజమైన భక్తి అని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 2 వ వార్డ్ కౌన్సిలర్ గోలి మమత సంతోష్ పిలుపునిచ్చారు.శనివారం వార్డు పరిధిలో కౌన్సిలర్ గోలి మమత సంతోష్ స్వచ్ఛందంగా ఏర్పాటు చేసిన ఉచిత మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రసాయన రంగులు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ ( పి ఓ పి) తో తయారు చేసిన విగ్రహాల వల్ల జలవనరులు కలుషితమై పర్యావరణానికి తీవ్ర విఘాతం కలుగుతుందన్నారు.మన పూర్వీకుల సంప్రదాయం ప్రకారం మట్టితో చేసిన వినాయకుడిని పూజించడం వల్ల సకల శుభాలు కలుగుతాయని నిమజ్జనం కూడా సులువుగా పర్యావరణానికి హాని కలగకుండా జరుగుతుందని వివరించారు.వార్డును పర్యావరణ హిత వార్డుగా తీర్చిదిద్దే లక్ష్యంతో వార్డు ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఈ ఉచిత విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.భక్తులంతా మట్టి గణపతులనే ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు ప్రముఖులు మహిళలు యువకులు పెద్ద సంఖ్యలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్ ప్రేమలత.**

**జాతీయ లోక్ అదాలత్ లో .....కేసుల పరిస్కారం.**

**కక్షిదారులకు అవార్డును అందజేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి.**




**మహబూబ్ నగర్. మీడియా ప్రతినిధి,( సెప్టెంబర్ 12):-** రాజీమార్గమే రాజమార్గమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్.ప్రేమలత గారు అన్నారు. శనివారం రాష్ట్ర న్యాయ సేవా సంస్థ ఆదేశాల మేరకు జిల్లా కోర్టు ఆవరణంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ ను ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలో జాతీయ లోక్ అదాలత్ ను జడ్చర్ల ,దేవరకద్ర ,మహబూబ్నగర్ లో ఏడు బెంచ్ లను ఏర్పాటు చేసి కక్షిదారుల మధ్య ఇలాంటి వివాదాలు లేకుండా స్నేహపూర్వక ససంబంధాల మధ్య కేసుల పరిష్కారానికి కృషి చేస్తున్నామని అన్నారు. ఈ ఏడాది నిర్వహించే మూడవ జాతీయ లోక్ అదాలత్ లో కొత్తగా ఏర్పాటైన దేవరకద్ర కోర్టులో కూడా లోక్ అదాలత్ ను నిర్వహించేందుకు అక్కడే బెంచ్ ని ఏర్పాటు చేశామని అన్నారు .జాతీయ లోక్ ఆధాలత్ ను కక్షి దారులు, బాధితులు వినియోగించుకునేల, ఈ జాతీయ లోక్ అదాలత్ తోకక్షిదారులు, బాధితులకు వచ్చే లాభాలను గురించి వివరించారు . ఈ లోక్ అదాలత్ లో 4000 కేసులను గుర్తించామని ఇందులో ఇప్పటికే 3000పైగా కేసులు జాతీయ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించబడ్డాయని అన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీ పడేందుకు వీలయ్యే అన్ని రకాల సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు చెక్ బండ్ కేసులు యాక్సిడెంట్ కేసులు ఇన్సూరెన్స్ కేసులు బ్యాంకులకు సంబంధించిన కేసులను పరిష్కరించుకొన్నారని తెలిపారు. ఈ లోక ఆధాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకుంటే ఎలాంటి అప్పీల్ వెళ్లడానికి అవకాశం ఉండదనిఅన్నారు. ఇన్సూరెన్స్ కేసులో బాధితులకు రూ.21,50000/- చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మూడవ అదనపు జిల్లా న్యాయమూర్తి ఆంజనేయులు, నాల్గవ అదనపు జిల్లా న్యాయమూర్తి అఫ్రోజ్ అక్తర్, జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ ఇందిరా, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఈశ్వరయ్య ,డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ కిరణ్ కుమార్ రెడ్డి, డిస్టిక్ క్రైమ్ రికార్డ్ బ్యూరో డి.ఎస్.పి రమణారెడ్డి,జి. పి శ్రీనివాస్ గౌడ్, సీనియర్ సివిల్ జడ్జిలు జూనియర్ సివిల్ జడ్జిలు న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# పోషణ మాస ఉత్సవాలు



**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ న12:**
రాయికల్ మండలం జగన్నాథపూర్ అంగన్వాడీ కేంద్రంలో శనివారం పోషణ మాషోత్సవాలను సర్పంచ్ పరాచ శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సెప్టెంబర్ 9నుండి అక్టోబర్ 8వరకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు తీసుకోవాల్సిన పోషకాహారం గురించి...పిల్లలు తీసుకోవాల్సిన సమతుల్య ఆహారం గురించి వివరించారు. అనంతరం పోషక మాస ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కుర్ర మల్లయ్య, అంగన్వాడీ టీచర్ ప్రభావతి, ఆయా జయసుధ, రేణుక, జంగుభాయి, పద్మ, గర్భిణీలు, బాలింతలు, కిషోర బాలికలు, తల్లులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

**పట్టణంలో....**
రాయికల్ పట్టణంలోని మూడవ అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమాల్లో భాగంగా గర్భిణీలు, బాలింతలు, పిల్లలు తీసుకోవాల్సిన ఆహారం గూర్చి వివరించారు. పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా తీసుకోవలసిన పోషకాలు కలిగిన ఆహార పదార్థాలు ప్రదర్శించారు. ఆకుకూరలు, పాలు, పండ్లు, చిరుధాన్యాలు, మిల్లెట్స్ తదితర పదార్థాలు తీసుకోవాలని గర్భిణీలకు, బాలింతలకు, తల్లులకు సూచించారు. పోషకాహారం గూర్చి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తోపారపు ప్రశాంతి, అంగన్వాడీ టీచర్లు సింధూరి, సుమలత, పుష్పలత, ఆయా రాజమణి తదితరులు పాల్గొన్నారు.



# పరామర్శ



**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 12:**
రాయికల్ మండలం కిష్టంపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన...అనారోగ్యంతో బాదపడుతున్న పలు బాధిత కుటుంబాలను శనివారం మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులున్నారు.

# తాగునీరు వృధా



**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 12:**
రాయికల్ పట్టణంలో కొన్ని చోట్ల నల్లాలకు బిరడాలు లేకపోవడంతో తాగునీరు వృథాగా పోతోంది. తాగు నీరు వదిలిన ప్రతిసారి నీరు వృధాగా రహదారిపైకి ప్రవహిస్తుండటంతో పరిసర ప్రాంతం బురదమయంగా మారుతోంది. తాగునీటిని పొదుపుగా వినియోగించాల్సిన సమయంలో ఇలా వృథా అవుతుండటంపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి నల్లాలకు బిరడాలు ఏర్పాటు చేసి నీటి వృథాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## రూ.50 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

**.పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య**



**చేవెళ్ల, సెప్టెంబర్ 12 (మీడియా టుడే):**
మున్సిపల్ వార్డుల పరిధిలోని కాలనీల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు.ఇందులో భాగంగా చేవెళ్ల పట్టణంలోని 13వ వార్డు పరిధిలోని చంద్రారెడ్డినగర్, టీచర్స్ కాలనీల్లో రూ.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కాలే యాదయ్య శంకుస్థాపన చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సమత వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ రాముగౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే పనులను ప్రారంభించారు.సీసీ రోడ్డు నిర్మాణంతో ఆయా కాలనీల్లో రాకపోకల సౌకర్యం మరింత మెరుగుపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పట్టణంలోని వివిధ వార్డుల పరిధిలో అవసరమైన చోట మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీసీసీ నాయకులు జనార్దన్‌రెడ్డి, మండల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్యగౌడ్, పీఏసీఎస్ చైర్మన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, కౌన్సిలర్లు శైలజ ఆగిరెడ్డి, మద్దెల శ్రీనివాస్, తాళ్లపల్లి నర్సింలు, ధవల్గారి గోపాల్‌రెడ్డి, మాజీ సర్పంచులు పడాల ప్రభాకర్, మధుసూదన్‌గుప్తా, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు గిరిధర్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మల్లేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కార్తీక్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు బక్కారెడ్డి రవీందర్‌రెడ్డి, పరిన్ ఖదీర్‌పాషా, చాన్‌పాషా, లావణ్య శంకర్, మైనార్టీ నాయకుడు అబ్దుల్‌గని, మాజీ ఎంపీటీసీ ఎల్లన్న, పలుగుట్ట అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, మద్దెల చింటూ, రామ్‌రెడ్డి, బుర్ల మహేష్, రాఘవ్‌గౌడ్, యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో ప్రమోదం

**న్యాయ సహాయం- మాట సహాయం**

**- వెరసి లోక్ అదాలత్ తో నిలిచిన దాంపత్య బంధం**



మనస్పర్థలు పెరిగి పెరిగి వివాదాలతో ఓ యువ జంట దూరమయ్యారు. కేసు కోర్ట్ దాకా చేరింది. ఈలోగా విధివక్రించి భర్తకు యాక్సిడెంట్ అయి ఆసుపత్రి పాలయ్యాడు. భార్యా భర్తల వివాదాని కి న్యాయసహాయం అందిస్తున్న న్యాయ సేవాధికార సంస్థ న్యాయవాది ఆ భార్యకు సలహా ఇచ్చారు ఈ కష్ట కాలంలోనే కదా నీ భర్తకుఅండగా ఉండాలి అని. న్యాయ సేవాధికార సంస్థ సలహా అంగీకరించి ఆ భార్య ఆపద కాలంలో తన భర్తకు సేవ చేయటానికి పంతం వీడి ప్రేమగా అడుగు ముందుకు వేసింది. ఆ యువతి తన భర్త కోలుకునే దాకా ఉపచారాలు చేసింది. కష్టం లో తనకు తోడు నీడగా నిలిచిన తన భార్య విలువ తెలుసుకున్న భర్త కళ్ళు తెరిచుకు న్నాయి... భర్త పట్ల భార్య చూపించిన అభిమానం తో భర్త గుండె కరిగిపోయింది.. ఇద్దరూ పంతాలు పక్కన పెట్టారు.. మనస్పర్థలు వీడిపో యాయి. న్యాయ సేవాధికార సంస్థ సహకారంతో వారికున్న ఏకైక చిన్నారి కొడుకు కళ్లల్లో ఆనందాన్ని పూయించటం కోసం లోక్ అదాలత్ సాక్షిగా ఒక్కటి అవ్వాలని అనుకున్నారు. ఆ యువ దంపతులు మళ్లీ కలిసినడవడానికి మహబూబాబాద్ కోర్టులో శనివారం జరిగిన జాతీయ లోకదాలత్ వేదికైంది. న్యాయమూర్తుల సాక్షిగా లోకాదలత్ కు విచ్చేసిన కక్షిదారులు , ఆహూతుల సాక్షిగా , ఏడు సంవత్సరాల వారి గారాల తనయుని ఆనందపా రవశ్యల మధ్య విడిపోయిన ఆ జంట మళ్లీ ఒకటయ్యారు..

**కేసు వివరాలు**
వివాహ బంధంలో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న మహిళలు న్యాయవాదిని నియమించుకునే స్తోమత లేనప్పుడు వారికి న్యాయ సేవా సంస్థ ఉచిత న్యాయ సహాయం అందిస్తోంది . అయితే ఒక కుటుంబ వివాదంలో న్యాయసహాయంతో పాటు మహబూ బాబాద్ న్యాయసేవాధికార సంస్థ చేసిన ఒక మంచి మాట సహాయం ఆ యువజంట దాంపత్య జీవితాన్ని నిలబెట్టింది. శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో జరిగిన ఆ ఆసక్తికరమైన కేసు వివరాలు ఇలా ఉన్నాయి. మహబూబాబాద్ జిల్లా జంగం వారి గూడెంకు చెందిన నోముల రమణ వివాహము శ్రవణ్ తో 2014 లో జరిగింది. వారిరువురికి ఒక మగ పిల్లవాడు జన్మించిన తరువాత వివాహ బంధంలో కలహాల కారణంగా విడిపోయారు. దీంతో ఆమె భర్త నుంచి భరణం ఇప్పించడానికి గాను కేసు దాఖలు చేయడానికి ఉచిత న్యాయవాదిని నియమించవల సిందిగా మహబూ బాబాద్ న్యాయ సేవాధికార సంస్థను ఆశ్రయించింది. స్పందించిన సంస్థ, ప్యానెల్ న్యాయవాది రాజమణి ని న్యాయ సహాయ న్యాయవాదిగా నియమించారు. న్యాయవాది భరణం కోసం కోర్టులో కేసు దాఖలు చేశారు. కేసు విచారణ దశలో ఉండగా శ్రవణ్ ఒక ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న న్యాయ సేవాధికార సంస్థ సహాయ న్యాయవాది రమణ ను ఆ కష్ట సమయంలో భర్త వద్దకు వెళ్లి అతనికి సహాయపడవలసిందిగా కౌన్సిలింగ్ నిర్వహించారు. దీంతో రమణ పిల్లవాడి తో సహా భర్త వద్దకు చేరుకొని అతనికి శుశ్రూష చేసింది. ఫలితంగా శ్రవణ్ అనారోగ్యాన్నించి త్వరగా కోలుకున్నాడు. తాను భార్యని దూరం చేసుకున్నా, ఆమె కష్ట సమయంలో తనను ఆదుకుందని భావించిన శ్రవణ్ బేషరతుగా రమణ ను తన వివాహ బంధంలోకి ఆహ్వానించాడు , దీంతో వారి సంసార జీవితానికే మళ్లీ ద్వారాలు తెరుచుకున్నాయి. సామరస్య పూర్వకంగా తమ సంసారాన్ని చక్కదిద్దుకున్న జంటను శనివారం జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె మురళీమోహన్ అభినందించి ఆ యువ నవ జంటకు పూల మొక్కను బహుకరించారు. ఆహుతులు ఆ జంటను అభినందనలతో ముంచెత్తారు. కార్యక్రమం లో సంస్థ కార్యదర్శి స్వాతి మురారి, సీనియర్ సివిల్ జడ్జి శాలిని జూనియర్ సివిల్ జడ్జి కృష్ణ తేజ ఇబ్రా తిరుపతి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. సత్యనారాయణ పాల్గొన్నారు.

# సౌదీ అరేబియా దమ్మంలో ఘనంగా జి డబ్ల్యు ఏసి దశాబ్ది వేడుకలు

**ఎన్నారై పాలసీ, గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు భరోసా కోసం ఉద్యమం కొనసాగిస్తాం: -తెలంగాణ గల్ఫ్ కార్మికులు**



**(దమ్మం) సౌదీ అరేబియా:**
**మీడియా టుడే: సెప్టెంబర్ 12:**
గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక జి డబ్ల్యు ఏసి వ్యవస్థాపకులు దొనికేని కృష్ణ ఆదేశాల మేరకు సౌదీ అరేబియాలోని దమ్మం ప్రాంతంలో తెలంగాణ గల్ఫ్ కార్మికులు ఏకమై జి డబ్ల్యు ఏసి పదవ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.గత పది సంవత్సరాలుగా సౌదీ అరేబియాలోని వివిధ ప్రాంతాల్లో గల్ఫ్ కార్మికుల అవగాహన వేదికను విస్తరించి, కోఆర్డినేటర్లను నియమిస్తూ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని నాయకులు తెలిపారు. ముఖ్యంగా అనారోగ్యం, ప్రమాదాలు, ఇతర ఇబ్బందుల్లో ఉన్న కార్మికులకు అండగా నిలవడంతో పాటు, మరణించిన తెలంగాణ గల్ఫ్ కార్మికుల మృతదేహాలను స్వదేశానికి పంపించడంలో జి డబ్ల్యు ఏసి కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు.

**కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నారై పాలసీ అమలు చేయాలి**
అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గల్ఫ్ కార్మికుల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపించి ఎన్నారై పాలసీని అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. గల్ఫ్‌లో మరణించిన కార్మికుల కుటుంబాలకు తక్షణమే రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కోరారు.గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వ భరోసా కల్పించాలని, వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని రూపొందించాలని వారు అన్నారు.

**ఎన్నారై పాలసీ సాధించే వరకు ఉద్యమం ఆగదు:**
గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక ఎన్నారై పాలసీ తీసుకురావాలని, గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వ భరోసా కల్పించాలని డిమాండ్ చేస్తూ గత పదేళ్లుగా కొనసాగుతున్న ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలంగాణ గల్ఫ్ కార్మికులు స్పష్టం చేశారు.గల్ఫ్ కార్మికులకు ప్రత్యేక గుర్తింపు, కుటుంబాలకు భద్రత, మరణించిన కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వ అండ వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. గల్ఫ్ కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం ఎన్నారై పాలసీ సాధించే వరకు ఉద్యమాన్ని ఆపేది లేదని స్పష్టం చేశారు.

**ప్రతి కార్మికుడికి అండగా జి డబ్ల్యు ఏసి**
ఈ కార్యక్రమాన్ని జి డబ్ల్యు ఏసి ప్రెసిడెంట్ షేక్ అబ్దుల్ కలీం ముందుండి నిర్వహించారు. పదేళ్లుగాజి డబ్ల్యు ఏసి అందిస్తున్న సేవలను గుర్తు చేస్తూ, భవిష్యత్తులో కూడా గల్ఫ్ కార్మికులకు మరింత అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు.కార్మికులు తమ సమస్యలను దాచుకోకుండా సరైన సమయంలో సహాయం కోరాలని, ప్రతి కార్మికుడి సంక్షేమమే సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ సందర్భంగా జి డబ్ల్యు ఏసి గల్ఫ్ దేశాల వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఫరూక్ మాట్లాడుతూ గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న ప్రతి కార్మికుడు తన హక్కులు, బాధ్యతలు, భద్రత, భవిష్యత్తుపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఏ సమస్య ఎదురైనా భయపడకుండా సరైన మార్గంలో పరిష్కారం కోసం ప్రయత్నించాలని తెలిపారు.అనంతరం లక్ష్మీనారాయణ కార్మికులకు పలు ముఖ్యమైన సూచనలు చేశారు. మద్యం వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, మద్యం సేవించి ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టుకోవద్దని, తమపై ఆధారపడిన కుటుంబ సభ్యులను ఇబ్బందుల్లోకి నెట్టవద్దని కార్మికులకు హితవు పలికారు. ప్రతి కార్మికుడు తన ప్రాణం విలువను గుర్తించి ఆరోగ్యంగా ఉండి, కష్టపడి పనిచేస్తూ కుటుంబానికి అండగా నిలవాలని సూచించారు.పదేళ్లుగా గల్ఫ్ కార్మికుల కోసం సేవా కార్యక్రమాలతో పాటు హక్కుల సాధన కోసం ఉద్యమిస్తున్న జి డబ్ల్యు ఏసి భవిష్యత్తులో మరింత బలంగా ముందుకు సాగాలని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్మికులు ఆకాంక్షించారు.నలుగురితో ప్రారంభమైన ఈ సేవా ప్రస్థానం పదేళ్లు పూర్తి చేసుకోవడం గర్వకారణమని, భవిష్యత్తులో గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారం, కుటుంబాల భద్రత, హక్కుల సాధన కోసం మరింత సమష్టిగా పనిచేస్తామని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సౌదీ అరేబియాలోని దమ్మం ప్రాంతంలో ఉన్న తెలంగాణ గల్ఫ్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గీకురు రవీందర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

**గీకురు రవీందర్ మృతి తీరని లోటు ఈటెల**



**చిగురుమామిడి మండల రిపోర్టర్:**
**మీడియా టుడే , సెప్టెంబర్ 12**
తెలంగాణ ఉద్యమకారుడు,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కరీంనగర్ జిల్లా మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్,చిగురుమామిడి మండల మాజీ జెడ్పీటీసీ,మాజీ సర్పంచ్ గీకురు రవీందర్ ఇటీవల మృతిచెందగా శుక్రవారం వారి స్వగృహానికి మల్కాజిగిరి ఎంపీ, మాజీ మంత్రి ఈటల రాజేందర్,చొప్పదండి మాజీఎమ్మెల్యే బొడిగ శోభ,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డిలు రవీందర్ కుటుంబ సభ్యులను పరామర్శించి,తమప్రగాఢసానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ రవీందర్ చిత్రపటానికిపూలమాలలువేసిశ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఈటల రాజేందర్ మాట్లాడుతూ తన సుదీర్ఘ ఉద్యమ సహచరుడు, ప్రజా సేవకుడు అయిన గీకురు రవీందర్ మృతి చెందడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.తన ఆప్తుడైన రవీందర్ అకాల మరణం వారి కుటుంబానికే కాకుండా, చిగురుమామిడి మండల ప్రజలకు తీరని లోటని అన్నారు.వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ పరామర్శ కార్యక్రమంలో మచ్చ పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల రవీందర్, తెలంగాణ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కునచ్చుల మహేందర్, వెంకటేశ్వరపల్లె సర్పంచ్ రాయిశెట్టి చంద్రయ్య, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు పోలోజు సంతోష్ కుమార్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చెరుకు సంజీవ్, ముదిరాజ్‌సంఘం పెద్దమనిషి చెరుకు చిన్నసమ్మయ్య, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి, సర్పంచ్ గునుకుల మధుసుదన్ రెడ్డి,అచ్చ రవీందర్,పిల్లి తిరుపతి, భీమర లక్ష్మణ్,తిప్పారపు శ్రీనివాస్,ఉపాధ్యక్షులు గందె చిరంజీవి,పెసరి హరీష్,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు పడాల శ్రీనివాస్,యువమోర్చా ప్రెసిడెంట్ సిద్దంకి అనిల్, పార్టీ నాయకులు మామిడి రమేష్,గందె రమేష్,నక్క రాజేందర్ తో పాటు పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.